WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
గురువారం 24 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 206
పేజీలు: 08 | వెల: రూ.2:00



## విచారణ పేరుతో వేధిస్తున్నారు

తెలంగాణ సిట్‌పై సుప్రీంలో ప్రభాకర్ రావు పిటిషన్

హైదరాబాద్,జూలై23(సాక్ష్యం): ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు

మిగతా 2 లో..



## నక్షా లేని గ్రామాలకు తుదిరూపు

ఐదు గ్రామాల్లో ప్రయోగాత్మక సర్వే
413 గ్రామాలకు నక్షాలు లేకన్న పట్టించుకోని బీఆర్ఎస్
సర్వేపై అధికారులతో మంత్రి పొంగులేటి సమీక్ష

హైదరాబాద్,జూలై23(సాక్ష్యం): దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను

మిగతా 2 లో..



# ఒత్తిడి తెస్తాం

## బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా తాత్సారం

- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేనేలేవు
- వెనకబాటుతనం ప్రాతిపదికన గుర్తింపు
- పార్లమెంటులో ఒత్తిడి తెచ్చేలా కాంగ్రెస్ పెద్దలకు నివేదిస్తా
- ఢిల్లీలో మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,జూలై23(సాక్ష్యం): తెలంగాణ ప్రభుత్వం పంపిన బిసి రిజర్వేషన్ల బిల్ ఆమోదించకుండా కేంద్రం ఆలస్యం చేస్తున్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్య ఉ పాధి అంశాలతో పాటు, స్థానిక సంస్థల రిజర్వేషన్ల రెండు బిల్లులను ఆమోదించడం లేదన్నారు. బుధవారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం బిల్లును ఆమోదించకపోతే, ఒత్తిడి తెచ్చేందుకు మా వ్యూహం మాకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవని.. మతాలు ప్రాతిపదిక కాదన్నారు. వెనుకబాటు తనమే తమ ప్రాతిపదిక అని స్పష్టం చేశారు. గురువారం ఉదయం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను

మిగతా 2 లో..

## దత్తాత్రేయను ఉప రాష్ట్రపతిని చేయాలి

- తెలంగాణ నేతలకు బీజేపీ అన్యాయం చేస్తోంది
- ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా విచారకరం
- ఢిల్లీ మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి డిమాండ్

న్యూఢిల్లీ,జూలై23(సాక్ష్యం): బిజెపికి చిత్తశుద్ధి ఉంటే బండారు దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సిఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీఅయిన స్థానంలో బిసి అయిన దత్తాత్రేయకు ఛాన్స్ ఇవ్వాలని అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓబీసీలకు న్యాయం చేయాలని భాజపాని కోరుతున్నానని అన్నారు. కేంద్ర పదవుల్లో

మిగతా 2 లో..



## మహాలక్ష్మితో ఆర్టీసీకి లాభాల పంట

ఉచిత ప్రయాణంతో ఆర్టీసికి రూ.6680 కోట్ల ఆదాయం
200కోట్ల ఉచిత ప్రయాణాలపై డిప్యూటీ సీఎం వెల్లడి
మహిళలకు శుభాకాంక్షలు చెప్పిన భట్టి
పదేళ్లలో ఆర్టీసిని నిర్వీర్యం చేశారు
ఓ దశలో ఆర్టీసీ మనుగడపైనా ఆందోళన
ఇప్పుడిప్పుడే సంస్థను లాభాల్లోకి తెస్తున్నాం
200 కోట్ల ప్రయాణాల పూర్తి వేడుకల్లో మంత్రి పొన్నం

హైదరాబాద్,జూలై23(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ.6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ బస్టాండ్‌లో మహాలక్ష్మి సంబరాలు చేపట్టింది. ఉచిత బస్సు ప్రయాణాల వేడుకలకు డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ హాజరయ్యారు. ఆర్టీసీ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని పేర్కొన్నారు.

మిగతా 3 లో..

## కంచగచ్చిబౌలి భూములపై విచారణ

తదుపరి విచారణ 13కు వాయిదా

న్యూఢిల్లీ,జూలై23(సాక్ష్యం): కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. వాదనలు విన్న అనంతరం ఈ విచారణని ఆగస్టు 13వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల్లో చేపట్టిన పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన చర్యలపై తెలంగాణ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై రి÷-లపై దాఖలుకు ప్రతివాదులు సమయం కోరారు. ప్రతివాదుల విజ్ఞప్తి మేరకు తదుపరి విచారణను

మిగతా 3 లో..

## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

పరిష్కారం వెతకాలని ప్రభుత్వానికి ఆదేశం

న్యూఢిల్లీ,జూలై23(సాక్ష్యం): తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలని.. విద్యార్థులను ఇబ్బందులకు గురిచే యొద్దని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

మిగతా 3 లో..



## వివరణ ఎక్కడ?

- భారత్- పాక్ కాల్పులపై ట్రంప్ వ్యాఖ్యలు
- వివరణ ఇవ్వడంలో ప్రధాని మోడీ విఫలం
- మండిపడ్డ విపక్షనేత రాహుల్ గాంధీ
- పార్లమెంట్‌లో ఆగని విపక్షాల రగడ
- మూడోరోజూ ఉభయసభలు వాయిదా
- ఆపరేషన్ సిందూర్‌పై 29న చర్చ
- బీఏసీలో అంగీకరించిన ప్రభుత్వం



న్యూఢిల్లీ,జూలై23(సాక్ష్యం): భారత్ -పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25 సార్లు చెప్పారని, దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా ? కానీ అలా చెప్పలేరు. అయినా అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి. కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు ? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడం లేదు. అది వాస్తవం అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్టు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ

మిగతా 2 లో..

## పార్టీ అన్నాక విభేదాలు సర్వసాధారణం

అన్ని పార్టీల్లోనూ విభేదాలు ఉన్నాయి

ఈటల, బండి వ్యవహారంపై ధర్మపురి వ్యాఖ్య

న్యూఢిల్లీ,జూలై23(సాక్ష్యం): పార్టీ అన్నాక వ్యక్తులు, వారి మధ్య విభేదాలు సహజమని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. ఇది అన్ని పార్టీల్లోనూ ఉందన్నారు. కుటుంబ పార్టీల్లో కూడా అన్నా చెల్లెళ్లకు, కూడా విభేదాలు ఉ న్నాయని

మిగతా 3 లో..



## పరిశ్రమలు రావాలి.. ఉపాధి దక్కాలి

- సీఎం రేవంత్ సంకల్పం ఇదే
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు
- ఫిక్కీ, సిఐఐ తదితర సంస్థలతో భేటీ



హైదరాబాద్,జూలై23(సాక్ష్యం): తెలంగాణకు కొత్త పరిశ్రమలు రావాలి... ఇక్కడి యువతకు ఉపాధి దక్కాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఐఐ, ఫిక్కీ, ఎఫ్ టీసీసీఐ, ఎలీప్, టిఫ్, టాప్మా, టీ-ఎస్ టీ-ఎంఏ తదితర పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. 'తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమవుతున్న

మిగతా 2 లో..



## ములుగు జిల్లాలో భారీ వర్షాలు

బొగత జలపాతం పరవళ్లు

భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం
వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు
అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం
కూకట్‌పల్లిలో భారీగా ట్రాఫిక్ జామ్

ములుగు,జూలై23(సాక్ష్యం): ములుగు జిల్లాలో భారీగా వర్షాలుకురుస్తున్నాయి. వాగులు వంకలు పొంగుతున్నాయి. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. వాజేడులో కుండపోత వర్షాలతో బొగత జలపాతం పరవళ్లు తొక్కుతోంది. ఈ నేపథ్యంలో పర్యటకుల భద్రత దృష్ట్యా ఈ జలపాతాన్ని

మిగతా 3 లో..

# ఒత్తిడి తెస్తాం

మొదటిపేజీ తరువాయి..

కలుస్తామని తెలిపారు.. సర్వే వివరాలు వివరిస్తామని స్పష్టం చేశారు. తమ తరపున పార్లమెంట్ లో ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరతమన్నారు. అలాగే సర్వే కోసం జరిగిన పక్రియ పై కాంగ్రెస్ ఎంపీలకు వివరిస్తామని వెల్లడించారు. జనగణనలో కులగణన చేర్చాలని.. జనగణనలో కులగణన ఎలా చేయెచ్చు.. దేశానికి తెలంగాణ మోడల్ గా నిలిచిందో వివరిస్తామన్నారు. తాము చేసిన సర్వే దేశానికి రోల్ మోడల్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి తమ కార్యాచరణ సిద్ధం చేశామని వెల్లడించారు. కేంద్రం రిజర్వేషన్లను ఆమోదించాలని.. అందుకే కేంద్రం పై ఒత్తిడి తేవాలన్నారు.

అవసరం అయితే కూటమి నేతలను కూడా కలుస్తామని చెప్పారు. సోషల్ జస్టిస్‌కు అందరూ సహకరించా లని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. గుజరాత్, యూపీ, మహారాష్ట్రలో ముస్లింలకు రిజర్వేషన్లు ఉన్నాయి. అక్కడ ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి. బీజేపీ నేతలు వితండ వాదం చేస్తున్నారు. ఒక ఇంటర్వ్యూలో ముస్లిం రిజర్వేషన్లు అమలు చేస్తాం అని అమిత్ షా అన్నారు. ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా..? కేంద్రం తక్షణమే బిల్లును ఆమోదించాలి. సర్వేను శాసన సభలో ప్రవేశ పెట్టి పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం ఇచ్చాం. వ్యక్తుల వ్యక్తిగత వివరాలను బహిరంగ పరచలేదు. 3.9 శాతం ప్రజలు తమకు ఏ కులం లేదని డిక్లేర్ చేశారు. ఎక్స్పర్ట్స్ కమిటీ- ఇచ్చిన రిపోర్ట్ ను రోడ్ పై పెట్టలేం. ఫస్ట్ క్యాబినెట్ ముందు పెట్టాలి. శాసన సభలో ప్రశ్నిస్తే.. సమాధానం చెప్తాం. అడిగిన వివరాలు ఇస్తాం. పబ్లిక్ డొమైన్ లో పెట్టేటప్పుడు.. అన్ని న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తాం. క్యాబినెట్‌లో చర్చించి, శాసన సభలో ప్రవేశ పెడతాం. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు లేవు. మతాలు ప్రాతిపదిక కాదు. వెనుకబాటు తనమే మా ప్రాతిపదిక. బీజేపీ తొండి వాదన చేస్తోంది. తమ దగ్గర రీసెర్చ్ అండ్ అనాలసిస్ వివరాలు ఉన్నాయని సిఎం వివరించారు.

## సంపాదకీయం

### నేతల ఆర్థిక అవినీతికి చెక్ పెట్టేదెలా?

తెలుగు రాష్ట్రాల్లో అప్పులు చేసిన నేతలను తిడుతూ పోతున్న ప్రస్తుత సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు లు కూడా అప్పులనే ఆశ్రయిస్తున్నారు. అప్పులతోనే పాలన సాగిస్తున్నారు. ఆర్థిక నియంత్రణ లేకుండా పోతోంది. దుబారా ఖార్చులు విపరీతంగా ఉన్నాయి. వారి రక్షణకు విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. దీనికి తోడు జీత భత్యాలు కూడా విపరీతమే. ఎమ్మెల్యేలు, మంత్రులు ఇతరలు జీతభత్యాలు కూడా లెక్కకు మిక్కిలి ఖర్చు చేస్తున్నారు. వీటిని తగ్గించే ప్రయత్నాలు లేవు. ఇక ఓట్ల కోసం ఉచిత పథకాలను కొనసాగిస్తున్నారు. ఇవన్నీ ఆలోచిన చేసి, ఖర్చులు తగ్గించుకోవాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఇద్దరు సిఎంల ధోరణి ఇలాగే ఉంది. గతంలో పనిచేసిన కెసిఆర్, జగన్‌లు కూడా ఇంతకు మించి అన్నట్లు ప్రజాధనాన్ని దుబరా చేశారు. వేలకోట్లు వెనకేసుకున్నారు. నష్టపోతే పోయేది ప్రజలే అన్న ధోరణిలో పాలన సాగించారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు విపక్షంలో ఉన్న బిఆర్‌ఎస్, వైకాపాల తీరు ఒక్కటిగానే ఉంది. ప్రభుత్వంలో ఉండగా అలానే ఉండేది. ఇద్దరి మనస్థత్వాలు ఒక్కటే అన్నది మెల్లగా ఇప్పుడు జనాలకు అర్థం అవుతోంది. అధికారంలో ఉండగా అడ్డూ అదుపు లేకుండా వ్యవహరించారు. నియంతృత్వ పోకడలతో ప్రజాధనాన్ని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు పెట్టారు. నియంతల్లా పాలించారు. చరిత్రలో నియంతలను చూడకున్నా.. ఎలా ఉంటారో ఈ ఇద్దరినీ చూసిన వారికి అర్థం అయివుంటుంది. తెలంగాణ సెంటిమెంట్‌ను అడ్డం పెట్టుకుని నయా నియంతలా వ్యవహరించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి, వ్యవస్థలను భ్రష్టు పట్టించి.. ఇప్పుడు ఎదురుదాడి విమర్శలతో తప్పులను కప్పి పుచ్చుకునేందు తంటాలు పడుతున్నారు. అందుకే అధికార రుచి మరిగిన ఈ ఇద్దరూ ..మరోమారు అధికారంలో ఉండేలా పథకాల రచన చేసి రాష్ట్రాలను దోచేశారు. ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. పథకాల పేరుతో నగదును దోచి పెట్టారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాల రూపకల్పనతో నగదు బదిలీలు చేశారు. అభివృద్ధి పేరుతో అప్పులు చేసి సంపద సృష్టించామని గొప్పలు చెప్పారు. ప్యాలెస్‌లు కట్టుకున్నారు. సిఎం క్యాంప్ కార్యాలయం, సచివాలయం పేరుతో కెసిఆర్ దుబారాకు తెరలేపారు. కాళేశ్వరంతో రాష్ట్రాన్ని దివాళా తీయించారు. ఇక జగన్ విశాఖలో రాజప్రాసాదాలు నిర్మించు కున్నారు. ఎల్లప్పుడూ తమదే అధికారం అని విర్రవీగారు. పేదవాడికి ఓ చిన్న ఇల్లుకు నానా తంటాలు పడ్డా, తమకు మాత్రం రాజప్రసాదాలు కావాలని భావించారు. ఇంతగా డబ్బును వినియోగించి, ప్రజల చెమటను విలాసాలకు ఉపయోగించేశారు. కరిమింగిన వెలగపండులా ఇప్పుడు పరిస్థితి అంతా డొల్లగా మారింది. ఇద్దరూ అధికారం కోల్పోయాక కానీ అసలు విషయం ప్రజలకు కూడా తెలియలేదు. ఎంతగా అంటే రాష్ట్రం కోలుకోలని విధంగా అప్పులు చేశారు. ఈ అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టిన రేవంత్, చంద్రబాబులు ఉచిత పథకాలను కొనసాగిస్తూనే ఉన్నారు. వ్యక్తిగత దుబారాను తగ్గించు కోవడం లేదు. హెలికప్టర్లు, ప్రత్యేక విమానాల్లో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇక అప్పులు చేసి రాష్ట్రాలను దివాళా తీసిన బిఆర్‌ఎస్, వైకాపా నేతలు..మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిందన్న సామెతలా..చేసిన తప్పులన్నీ చేసి, ఇప్పుడేమో నానాయాగీ చేస్తున్నారు. ఎపిలో అక్రమాలు, అహింస రాజ్యమేలు తున్నాయని జగన్ గగ్గోలు పెడుతున్నారు. పోలీస్ అధికారులపై జులుం ప్రదర్శించడం కూడా జరిగి పోయాయి. పరామర్శల పేరుతో నానా హంగామా సృష్టించారు.తనకు విపక్ష హోదా ఇవ్వడానికి భయపడుతున్నారని కూడా విమర్వలు చేస్తున్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా హుందాతనం ప్రదర్శించడంలో కెసిఆర్ ఆయన పరివారం, ఇటు జగన్ ఆయన పరివారం విఫలం అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అధికార మార్పిడి జరిగిన తర్వాత అప్పట్లో పరిస్థితులు ఎలా ఉండేవో ఇప్పుడు ఎలా ఉన్నాయో ప్రజలకు అర్థం అవుతోంది. ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు ఇంతగా ఎందుకు దిగజారిపోయారా అని అనుమానం కలుగుతోంది. ఎపిలో జగన్ అధికారంలో ఉండగా ఒక రకమైన భయానక వాతావరణం ఉండింది. బయటకు విమర్శలు చేస్తే....యూ ట్యూబర్లపైనా కేసులు పెట్టి వేధించిన ఘటనలు చూశాం. ప్రజలంతా భయం గుప్పిట్లో బతికారు. జగన్‌తో పాటు ఆయన కోటరీలో ఉన్న వారి వల్ల అధికార యంత్రాంగం చేష్టలుడిగి చూసింది. తెలంగాణలో కూడా అధికార వ్యవస్థ భ్రష్టుపట్టి పోయింది. ఫోన్ ట్యాపింగ్‌తో ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేశారు. అధికార దుర్వినియోగం విపరీతంగా సాగింది. ప్రగతి భవన్ పేరిట ప్యాలెస్‌ను పోలిన భవనాన్ని నిర్మింపజేసి అందులో నుంచి కాలు బయటపెట్టకుండా కనుసైగలతో రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. అయినా ఆయనతో పాటు కొడుకు, అల్లుడి తీరులో మార్పు కనిపించడం లేదు. పాశ్చాత్తాపం కానరావడం లేదు. బటన్లను నొక్కడం వల్ల మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ నమ్మి అడ్డగోలు పనులు చేశారు. అందుకే జగన్‌ను జనం కసిగా ఓడించినా.. కారణాలు తెలుసుకోలేక పోతున్నారు. ఆత్మవిమర్శల చేసుకోవడం లేదు. రోడ్డెక్కి నానా హంగామా చేయాలని చూస్తున్నారు. అందుకే ప్రజలతో పాటు, అణచివేతకు గురైన నేతలు తమకు ఎదురైన అనుభవాలను గుర్తుచేసుకుంటూ పగ తీర్చుకోవాలని రగిలిపోతున్నారు. సొంత చెల్లెళ్లు వైఎస్ షర్మిల, డాక్టర్ సునీతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పడం లేదు. చేసిన తప్పులను పక్కన పెట్టిన బిఆర్‌ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావు, కవితలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తూర్పార పట్టే పనిలో పడ్డారు. గత ఐదేళ్ల పాలనా అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కెసిఆర్, జగన్‌లు తమ విధానాలు మార్చుకోవాలి. పాశ్చాత్తాపం ప్రకటించాలి. పాలకుల అవినీతిపై ఖచ్చితంగా విచారణ జరగాలి. శిక్షలు పడాలి. అందుకు ఇప్పుడున్న వ్యవస్థలో సాధ్యం కాదు. లోక్‌పాల్ వంటి వ్యవస్థను ఏర్పాటు చేస్తేనే పాలకుల అవినీతిని అరికట్టగలం. అక్కడే సమగ్ర విచారణ జరగగలదు. ఈ విషయంలో ప్రజలంతా లోక్‌పాల్ కోసం ఉద్యమించాలి. రాజకీయ అవినీతిపై ప్రజలే యుద్ధం చేయాలి.

## దత్తాత్రేయను ఉప రాష్ట్రపతిని చేయాలి

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణకు, బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. గతంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేతను తొలగించారు. ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారు. బీసీ అయిన దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఎంతో పార్లమెంటరీ అనుభవం ఉన్న నేతగా దత్తాత్రేయకు పేరుందన్నారు. ఆయన సమర్థుడైన నేత అని, తెలంగాణకు చెందిన బిసి నేతగా ఆయనకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఇకపోతే కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత వివరాలను వెల్లడించలేదు. 3.99 శాతం మంది తమకు ఏ కులం లేదని చెప్పారు. స్వతంత్ర నిపుణుల కమిటీ- ఇచ్చిన నివేదిక ప్రకారమే మేం ముందుకెళ్తున్నాం. బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నవారే సందేహాలు లేవనెత్తుతున్నారు. కులగణన సర్వే డేటా కావాలంటే ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో ప్రవేశపెడతాం అని సిఎం అన్నారు. మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు. ముస్లింల పేరుతో మరోసారి భావోద్వేగ రాజకీయాలు చేయాలని భాజపా చూస్తోంది. మూడు రైతు వ్యతిరేక చట్టాల విషయంలో ఏం జరిగిందో అందరూ చూశారు. రైతు చట్టాల రద్దు స్ఫూర్తిగా బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం కోసం పోరాడుతాం అన్నారు. 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50శాతం నిబంధన దాటిపోయింది. దాని విషయంలో అడ్డురాని నిబంధన బీసీల విషయంలో ఎందుకు వస్తోందని సిఎం ప్రశ్నించారు. జగదీప్ ధన్కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ అంశంపై తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు.జగదీప్ ధన్కడ్ రాజీనామా బాధాకరమన్నారు. ఉపరాష్ట్రపతి పదవి తెలంగాణకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న వెంకయ్య నాయుడును వెనక్కి పంపించారన్నారు. ఎన్డీయే తెలంగాణలో ఉన్న బీసీలకు అన్యాయం చేసిందని.. ఎన్డీఏ దత్తాత్రేయ, బండి సంజయ్‌ల గొంతు కోసిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉపరాష్ట్రపతి పదవి దత్తాత్రేయకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవం నిలబెట్టాలన్నారు. 2029 లో పార్లమెంట్ ఎన్నికలకు ఓబీసీ ఇరిర్వేషన్లు లిట్మస్ టెస్ట్ అవుతాయి. ఓబీసీలకు న్యాయం చెయ్యడానికి బీజేపీ సర్కార్ సిద్ధంగా లేదు. ఏ బిల్లు పంపినా క్లారిఫికేషన్ అడుగుతారు.. రిజర్వేషన్ల బిల్ పై క్లారిటీ- అడిగారు. వాళ్ళు అడిగిన దానికి క్లారిటీ ఇచ్చామని సీఎం తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ వ్యవహరిస్తోన్న తీరుపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో బీజేపీ ద్వంద వైఖరి అవలబిస్తోందని.. అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపి.. పార్లమెంట్‌లో అడ్డుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై బిల్లులపై బీజేపీ తెలంగాణ చీఫ్ రామచందర్ రావు వితండవాదం చేస్తున్నారని విమర్శిస్తున్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మీరు ఇచ్చిన హామీని మీరే అమలు చేసుకోవాలని ఆయన అంటు-న్నారు.. కానీ కాంగ్రెస్ కు ఓ రాజ్యాంగం, బీజేపీకి ఓ రాజ్యాంగం ఉండదని చురకలంటించారు. బీజేపీ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లిం కోటా తొలగిస్తే బీసీ బిల్లులకు మద్దతిస్తామని కేంద్రమంత్రలు అంటున్నారు. మరీ మహారాష్ట్ర, ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఎప్పటి నుంచో బీసీ రిజర్వేషన్లలోనే ముస్లింలకు కోటా ఉందన్నారు. దమ్ముంటే అక్కడ తొలగించి.. తర్వాత తెలంగాణ గురించి మాట్లాడాలని సవాల్ విసిరారు. బీజేపీ వైఖరి ముస్లిం కోటాను అడ్డుకునే కుట్రగానే మేం భావిస్తున్నామన్నారు. బీసీ బిల్లులకు ఆమోదం తెలపకుండా సాకులు వెతుకుతున్నారని.. ముస్లిం కోటాను అడ్డంపెట్టి బీజేపీ నేతలను బీసీ బిల్లులను అడ్డుకుంటున్నారని విమర్శించారు. కేంద్రం బీసీ బిల్లులు ఆమోదించేలా విపక్షాన్నింటినీ ఏకం చేస్తామన్నారు.

## పరిశ్రమలు రావాలి.. ఉపాధి దక్కాలి

మొదటిపేజీ తరువాయి..

పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటాం అన్నారు. చట్టాలు, నిబంధనల పేరిట వారిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం మాకు లేదు. రాష్ట్రంలోని ప్రతి పరిశ్రమను కాపాడుకుంటాం. ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎంఎస్ఎంఈ రంగానికి అండగా ఉంటాం. అలాగే... కార్మికుల ప్రయోజనాలను కాపాడుతాం అని వివరించారు. 'గత ప్రభుత్వం మాదిరిగా ఏకపక్షంగా వ్యహరించం. మాది అందర్నీ కలుపుకుని పోయే ప్రభుత్వం. రాష్ట్రాభివృద్ధి కోసం అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం. వాటిని ఆచరణలో పెడతాం. పారిశ్రామికాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ ప్రయాణంలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించాం. అందుకే... పలు పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మేధో మథనం చేశాం' అని పేర్కొన్నారు. 'పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణ ఇతర



రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మారింది. ఏడాదిన్నర వ్యవధిలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రానికి కొత్తగా రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టు-బడులను తీసుకొచ్చాం. ప్రైవేట్ రంగంలో లక్ష మందికి పైగా ఉపాధి కల్పించాం. అయినా... రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలి వెళ్లిపోతున్నాయంటూ బీఆర్ఎస్, బీజేపీ మాపై దుష్ప్రచారం చేస్తుంది' అని కొత్తగా రాష్ట్రానికొచ్చిన పెట్టుబడుల గురించి సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులకు వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి తీసుకుంటు-న్న చర్యలపై అవగాహన కల్పించారు. సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. పరిశ్రమలు ఎదుర్కొంటు-న్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో తెలంగాణ మినమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్, ఐటీ-, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, కార్మిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, పారిశ్రామిక సంఘాల ప్రతినిధులు సమీవుద్దీన్, రాజీవ్ వెంకటరమణ, రాంచంద్రారావు, శేఖర్ రెడ్డి, జయదేవ్, రాజీవ్, సుజాత, రమాదేవి, సుధీర్ రెడ్డి, సునీల్, గౌతమ్, అరుణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వివరణ ఎక్కడ?

మొదటిపేజీ తరువాయి..

అణుయుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధ విమానాలు కూలిపోయినట్టు- పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్‌డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు- కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను కుదిపేస్తున్న పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అంశాలపై జులై 29న ఉభయ సభల్లో సుదీర్ఘంగా చర్చ జరగనున్నట్టు తెలుస్తోంది. లోక్‌సభలో 16 గంటలు, రాజ్యసభలో 9 గంటల పాటు- దీనిపై ఎంపీలు మాట్లాడనున్నట్టు- ఆంగ్లమీడియా కథనాలు వెల్లడించాయి. బుధవారం జరిగిన పార్లమెంట్ బిజినెస్ అడ్వైజరీ కమిటీ- (బీఏసీ ) సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉగ్రదాడి జరగ్గా, ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్, పీవోకే లోని ఉగ్రశిబిరాలే లక్షంగా మెరుపు దాడులు చేసింది. అత్యంత కచ్చితత్వంలో కీలక ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది.దీనికి ప్రతిగా పాకిస్థాన్ కూడా భారత్ పైకి డ్రోన్లు, క్షిపణలు పంపించింది. దీంతో ఇరుదేశాల మధ్య కొన్ని రోజుల పాటు- భీకర ఘర్షణ వాతావరణం నెలకొంది. అనంతరం పాక్ అభ్యర్థన మేరకు భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది.అయితే ఈ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని తానే ముగించానంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే ప్రకటించుకుంటు-న్నారు. దీంతో అగ్రరాజ్య ఆరోపణలపై పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరపాలని కాంగ్రెస్‌సహా విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలు, పహల్గాం దాడి వెనుక నిఘా వైఫల్యం వంటి ఆరోపణలప భారత ప్రధాని నరేంద్రమోడీ సమాధానం చెప్పాలని పట్టు-బడుతున్నాయి. విపక్షాల నిరసనలతో పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. ఈ నేపథ్యంలో దీనిపై చర్చకు తాజాగా తేదీని నిర్ణయించారు. ప్రస్తుతం ప్రధాని మోడీ విదేశీ పర్యటనకు వెళ్లారు. మాల్దీవులు, యూకే పర్యటన ముగించుకొని జులై 26న స్వదేశానికి తిరిగొస్తున్నారు. దీంతో జులై 29న లోక్‌సభలో జరిగే చర్చలో ప్రధాని పాల్గొనే అవకాశాలు ఉన్నట్టు- తెలుస్తోంది. ప్రభుత్వ మొండి వైఖరితో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా మూడవ రోజు ఎలాంటి చర్చ లేకుండా తుడిచిపెట్టుకుపోయాయి. బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తూ బుధవారం ఉభయ సభల్లోనూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు ప్రదర్శిస్తూ చర్చ జరపాల్సిందేనని పట్టుబట్టాయి. బుధవారం ఉదయం ప్రారంభమైన వెంటనే ఉభయ సభలు మధ్యాహ్నానికి వాయిదా పడ్డాయి. తిరిగి సమావేశమైన వెంటనే మరో రెండుసార్లు వాయిదా పడ్డాయి. మంగళవారం కూడా పార్లమెంటు ఎలాంటి కార్యకలపాలను నిర్వహించలేదు. రాజ్యసభ ప్రారంభం కాగానే బీహార్ ఎస్ఐఆర్ సహా పలు అంశాలపై చర్చ జరపాలంటూ రూల్ 267 కింద ప్రతిపక్షాలు 25 నోటీసులిచ్చాయి. బెంగాలీ వలసకార్మికులపై వివక్ష మరియు దేశంలో పెరుగుతున్న విమాన ప్రమాద ఘటనలు సహా మరికొన్ని అంశాలను లేవనెత్తారు. అయితే ఈ నోటీ-సులను డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్ రాయ్ తిరస్కరించారు. వెంటనే ప్రతిపక్షాలు నిరసనలు చేపట్టాయి. శ్రీలంక నావికాదళం భారతీయ జాలర్లను అరెస్ట్ చేసిన అంశాన్ని లేవనెత్తేందుకు డిఎంకె ఎంపి వైకో యత్నించారు. అయినప్పటికీ ప్రభుత్వం మొండిపట్టు-దలతో చర్చకు తిరస్కరించింది. నిరసనల మధ్య ఎగువ సభ గురువారానికి వాయిదా పడింది. లోక్‌సభలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. వెల్‌లోకి దూసుకువెళ్లారు. మొదట ఛైర్మన్ సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన కొంతసేపటికే సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు- ఛైర్మన్ ప్రకటించారు. ఎలాంటి చర్చ, కార్యకలాపాలు లేకుండా ఉభయ సభలు గురువారానికి వాయిదా పడ్డాయి.

## విచారణ పేరుతో వేధిస్తున్నారు

మొదటిపేజీ తరువాయి..

మరోసారి సుప్రీంకోర్టు తలుపు తట్టారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరుతో సిట్ అధికారులు వేధిస్తున్నారని పిటిషన్ దాఖలు చేశారు. విచారణ పేరుతో తరుచూ పోలీస్ స్టేషన్‌కు పిలుస్తున్నారని వాపోయారు. ఆగస్టు 4వ తేదీన ప్రభాకర్ రావు పిటిషన్ విచారణకు రానున్నట్లు- సమాచారం. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ చేయకుండా ప్రభాకర్ రావుకు కల్పించిన వెసులుబాటును కొట్టేయాలని ఇప్పటికే సిట్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్.. ఈ కేసు నమోదు కాగానే విదేశాలకు పారిపోయాడు. పోలీసులు ఒత్తిడి, అరెస్ట్ చేయకుండా సుప్రీంకోర్టు రక్షణ కల్పించడంతో తిరిగి హైదరాబాద్ వచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు అవుతున్నారు. ఇప్పటికే సిట్ అధికారులు ప్రభాకర్ రావును పలుమార్లు విచారించారు.

## నక్షా లేని గ్రామాలకు తుదిరూపు

మొదటిపేజీ తరువాయి..

ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన ఆ ఐదు గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్ నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో రీసర్వేపై ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి. లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్‌సెటిల్ మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి , ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్ /ఏరియల్ మరియు ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్ధతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ ఐదు గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలోపెట్టు-కొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు- చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల మనోభావాలు, ఆలోచనలకు అనుగుణంగా వారు సంతృప్తి చెందేవిధంగా నక్షా మ్యాప్ ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు. భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని అలాగే దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందని ఈ ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ ఐదు గ్రామాలలో ఐదు గుంటలకు పైగా ఉన్నభూములకు కొత్తగా సర్వేనెంబర్లు ఇవ్వాలని, అలాగే రెవెన్యూ, ఫారెస్ట్, దేవాదాయ, వక్ఫ్ భూములు ఉంటే వాటి వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మి, ఐదు గ్రామాలకు చెందిన ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్లు, సర్వే నిర్వహించిన ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

మొదటిపేజీ తరువాయి..

జారీ చేసింది. తదుపరి విచారణని ఆగస్టు 5వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్ష రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివితేనే స్థానికత వర్తిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఈ నిబంధనలు చెల్లవంటూ తెలంగాణ హైకోర్టు గతేడాది తీర్పు వెల్లడించింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాలు చేసింది. గతేడాది మాత్రం పిటీషనర్లకు ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. ఈ ఏడాది తమకు కూడా స్థానికత నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో విద్యార్థులు పిటిషన్లు దాఖలు చేశారు. తెలంగాణలో పుట్టి పదో తరగతి వరకు చదివినా స్థానిక కోటా దక్కడం లేదని పిటీ–షన్‌లో పేర్కొన్నారు విద్యార్థులు. 11, 12వ తరగతులు చదవని కారణంగా నీట్‌లో స్థానిక కోటా దక్కక నష్టపోతున్నామని తెలంగాణ విద్యార్థులు సుప్రీంకోర్టుకి వివరించారు. ఈ మేరకు సమస్యకు పరిష్కారం చూపాలని, విద్యార్థులను ఇబ్బందులు పెట్టొద్దంటూ తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నత న్యాయస్థానం సూచిస్తూ విచారణ వాయిదా వేసింది.

## కంచగచ్చిబౌలి భూములపై విచారణ

మొదటిపేజీ తరువాయి..

ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అన్ని చర్యలు తీసుకున్నట్లు– తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొంది ప్రభుత్వం. కంచ గచ్చిబౌలి భూముల్లో అనుమతులు లేకుండా చెట్లు– కొట్టేసిన వ్యవహారంపై సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది సుప్రీంకోర్టు. గత విచారణ సందర్భంగా... స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో తీసుకున్న చర్యలను అఫిడవిట్ రూపంలో తెలంగాణ ప్రభుత్వం స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసింది.



# మహాలక్ష్మితో ఆర్టీసీకి లాభాల పంట



మొదటిపేజీ తరువాయి..

200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ కార్యక్రమాలు ఏర్పాటు–చేసింది. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు 6680 కోట్లు– ఆదా చేసుకున్నారు వారికి శుభాకాంక్షలు. మునిగిపోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని ఆరోజు అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చింది. మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ. 200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలను 6680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించింది. భవిష్యత్తులో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఆర్టీసీ ఎదిగింది. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని డిప్యూటీ– సీఎం భట్టి చెప్పారు. ఆర్టీసీపై రవాణా శాఖ మంత్రి కొత్త విధానాలు ప్రవేశపెట్టారు. ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 62 శాతం ఉంటే.. ఇప్పుడు 97 శాతంకి పెరిగింది. మహాలక్ష్మికి ముందు 45 లక్షల మంది ప్రయాణం చేస్తే.. ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు. హైదరాబాద్ నగరంలో కాలుష్యం పెరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన చేశారు. కాలుష్య రహిత నగరంగా మార్చడానికి నగరంలో ఉన్న 2800 బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ కసరత్తు చేస్తోంది. ఇప్పుడు ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. ఇప్పటికే 3000 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ ఇచ్చారు. ఇప్పటికే 11 శాతం ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయి, దానిని పెంచుకుంటూ పోతున్నారు. మహాలక్ష్మి పథకం విరివిగా ఉపయోగించి 200 కోట్ల ప్రయాణాలు పూర్తి చేసుకొని మీరు అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకున్నారు, నగరాల్లో పనికి ఉపయోగించుకున్నారు, అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళారు. మీరు 6680 కోట్ల రూపాయలు మీ కుటు–ంబాలకు ఆదా చేసుకున్నారు. కోటి మంది మహిళలను కోటీ–శ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది. ఆర్టీసీలో కేవలం ప్రయాణమే కాదు.. ఆర్టీసీ బస్సులకు యాజమానులను చేశాం. వడ్డీలేని రుణాలు ద్వారా బస్సులు కొనుగోలు చేయించారు. 150 మహిళా సంఘాల ఆర్టీసీ బస్సు యజమానులకు కోటి రూపాయల చెక్కులు ఇటీ–వలే అందించాం. ఇప్పటికే 25 వేల కోట్ల వడ్డీలేని రుణాలు మహిళలకు అందించాం. ఈ 5 ఏళ్లలో లక్ష కోట్లు– మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తాము. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్ల రూపాయలతో రోడ్ల మరమత్తులు ,అభివృద్ధి చేయడానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నారు. దీని ద్వారా రవాణా మరింత అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ– సీఎం తెలిపారు. గత 10 సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను నిర్వీర్యం చేశారని, ఓ సమయంలో ఆర్టీసీ ఉంటుందా అన్న ఆందోళనకర పరిస్థితి ఉండేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## బిసి బిల్లుకు బిజెపి మోకాలడ్డు

హైదరాబాద్,జూలై23(సాక్ష్యం): బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బీసీలకు వ్యతిరేకమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకొచ్చేందుకు చేస్తోన్న ప్రయత్నాలకు బిఆర్ఎస్ మోకాలడ్డుతోందని విమర్శించారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడారు. తాము పంపిన బీసీ రిజర్వేషన్ల బిల్లును రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు భాజపా ససేమిరా అంటోందని.. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ఆ పార్టీకి ఇష్టం లేనట్లుగా ఉందన్నారు.


### బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ **శ్రీ. జి. కొండల్ రెడ్డి,** హైదరాబాద్ (తూర్పు) లోని SRO వద్ద, శ్రీ. అంకంగారి రామచంద్రయ్య S/o. రాజయ్య & ఇతరులు క్రింద పేర్కొన్న ఆస్తి షెడ్యూల్‌కు సంబంధించి, శ్రీ. సిష్టాల శ్రీ రామచంద్ర ప్రసాద్ S/o. లేట్ సాయి సుబ్రమణ్య శాస్త్రి తరపున అమలు చేసిన ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ (లింక్) డాక్యుమెంట్ నం. **10345/1989,** తేదీ: 17.07.1989 ను పోగొట్టుకోవడం జరిగింది.. పైన పేర్కొన్న పత్రాలను ఎవరైనా కనుగొంటే, వాటిని క్రింద పేర్కొన్న కార్యాలయానికి తెలియజేయవచ్చు / అప్పగించవచ్చు.
నా క్లయింట్ ఇంకా షెడ్యూల్ పేర్కొన్న ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందాలనుకుంటున్నారు. ఈ లావాదేవీపై ఎవరికైనా ఏదైనా క్లెయిమ్ / ఆసక్తి / వివాదం ఉంటే, ఈ ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు దిగువ సంతకం చేసిన వారికి తెలియజేయవచ్చు, అలా చేయకపోతే, తదుపరి క్లెయిమ్‌లు / అభ్యంతరాలు స్వీకరించబడవు మరియు నా క్లయింట్ ముందకు సాగుతారు.

**ఆస్తి షెడ్యూల్**

నాదర్‌గుల్ గ్రామం మరియు గ్రామపంచాయతీ, సరూర్‌నగర్ మండలం, ఆర్.ఆర్. జిల్లా వద్ద సర్వే నెం. 577, ప్లాట్ నంబర్ 22లో, 200.0 చదరపు గజాలు లేదా 167.23 చదరపు మీటర్లు యావత్తు మరియు వీటి సరిహద్దులు: **ఉత్తరం:** 30' వైడ్ రోడ్, **దక్షిణం:** ప్లాట్ నంబర్ 23, **తూర్పు:** ప్లాట్ నం. 15, **పశ్చిమం:** 25' వైడ్ రోడ్.

**సం/- పి. సంతోష్ కుమార్,**
అడ్వకేట్
#1-8-506/2/A/1, అద్నాన్ చాంబర్స్,
ప్రకాష్‌నగర్, బేగంపేట్,
సికింద్రాబాద్-500016.
ఫోన్: 09440067560



### ఆదిత్య ఎంప్రెస్ టవర్స్ ఫ్లాట్ ఓనర్స్ కోఆపరేటివ్ మెయింటెనెన్స్ సొసైటీ లిమిటెడ్ (AETFOCMSL) REGD నం. TAB-344 (ఫ్లాట్ ఓనర్స్).

ఆదిత్య ఎంప్రెస్ టవర్స్ ఫ్లాట్ ఓనర్స్ మెయింటెనెన్స్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, TAB-344 లోని అన్ని నమోదిత సభ్యులు ఆగస్టు 10, 2025 న జరిగే జనరల్ బాడీ సమావేశానికి హాజరు కావాలని అభ్యర్థించారు.వేణు: క్లబ్హౌస్, ఆదిత్య ఎంప్రెస్ టవర్స్, షేక్పేటసమయం: ఉదయం 10:30 - మధ్యాహ్నం 12:30

**ఎజెండా**

1. అధికారిక PIC ద్వారా స్వాగతం మరియు ప్రారంభ ప్రసంగం.
2. సహకార సంఘం సిబ్బందిచే సహకార చట్ట శిక్షణ.
3. అత్యవసర నిధి సేకరణ, ఖర్చు అంశాలు మరియు నిర్వహణ సర్దుబాట్ల ధృవీకరణ.
4. 2025 ఏప్రిల్ నుండి జూలై వరకు ఆదాయం & ఖర్చుల సమీక్ష మరియు ఆమోదం.
5. ఆగస్టు నుండి నవంబర్ 2025 వరకు బడ్జెట్ ప్రతిపాదనలు.
6. ఆడిటర్ బృందం ద్వారా 2024-2025 ఆర్థిక సంవత్సరానికి ఆడిట్ నివేదికను సమీక్షించండి.
7.పరిపాలనా నిర్ణయాలను సమీక్షించండి మరియు ఆమోదించండి.
A.నోబ్రోకర్హుడ్ గేట్ మేనేజ్మెంట్ సిస్టమ్.
B.జూలై 2024 - జనవరి 2025 మధ్య ఆడిట్ ఫలితాలు.
C.డిఫాల్టర్ల జాబితా మరియు కార్యాచరణ ప్రణాళికను సమీక్షించండి.
D.సభ్యత్వంపై స్పష్టత
E.ఓపెన్ GYM సౌకర్యాలు
F. EV ప్రతిపాదనలు
8. ఏవైనా ఇతర ఎజెండా అంశాలు

పి. ఈశ్వరయ్య
అధికారిక పర్సన్-ఇన్-చార్జ్
AETFOCMSL ట్యాబ్-344
DR/AO, O/o DCO, హైదరాబాద్ జిల్లా


# ములుగు జిల్లాలో భారీ వర్షాలు



మొదటిపేజీ తరువాయి..

తాత్కాలికంగా మూసివేయాలని అటవీశాఖ అధికారులు నిర్ణయించారు. ఈ నెల 26 వరకు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. తదుపరి ఆదేశాలు జారీ చేసేవరకు ఈ జలపాతం మూసిఉంటుందని ములుగు జిల్లా ఫారెస్ట్ అధికారి ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ జలపాతం ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో ఇప్పటికే అప్రమత్తమైన అధికారులు.. హెచ్చరిక బోర్డులను ఏర్పాటు–చేశారు. సందర్శకులను అనుమతించడంలేదు. మరోవైపు, ముత్యందార, కొంగల, మామిడిలొద్ది, కృష్ణాపురం జలపాతాలను సైతం శాశ్వతంగా మూసివేస్తున్నట్లు–ప్రకటించారు. పర్యటకులను ఆయా జలపాతాల వద్దకు అనుమతించబోమని తెలిపారు. ఎవరైనా తమ సూచలను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని, పోలీసు కేసు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. రాష్ట్రంలో.. ముఖ్యంగా హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 3 రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేయడంతో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ దాసరి హరిచందన, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, మెట్రో వాటర్ వార్క్స్, ట్రాఫిక్ అధికారులతో మంత్రి సమీక్షించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్‌లోని 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు– చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత వారం కురిసిన వర్షాలకు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని, మరోసారి అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులతో హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఈ క్రమంలో అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మూడు రోజుల పాటు– భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ అప్రమత్తం అయ్యారు. నగరంలో ఎక్కడ ఇబ్బంది లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశర చేశారు. హైదరాబాద్‌లో ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

## పార్టీ అన్నాక విభేదాలు సర్వసాధారణం

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ , మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ వివాదంపై ధర్మపురి అరవింద్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల్లో నేతల మధ్య ఉన్న వైరంపై కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. బుధవారం అరవింద్ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తున్నాడు.. ఆ పార్టీ హై కమాండ్ ఏం చేస్తోంది. అలాగే కొండా మురళి, కొండా సురేఖలు ఏం చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో కవిత, కేటీ–ఆర్ ఏం చేస్తున్నారు. పార్టీ అన్నాక కొన్ని వివాదాలు నడుస్తూ ఉంటాయి. బీజేపీ పాత అధ్యక్షుడు, కొత్త అధ్యక్షుడు కలిసి ఈటెల రాజేందర్, బండి సంజయ్‌ల విషయంలో కూర్చోని మాట్లాడాలని సూచించారు. అవసరమైతే బీజేపీ అధిష్టానం పెద్దలు మాట్లాడాలని చెప్పుకొచ్చారు. ఈటెల, బండి సంజయ్‌ల విషయంలో బీజేపీ కేంద్ర హై కమాండ్ నోడల్ ఎంక్వయివరీ కమిషన్ వేసుకోవాలని సూచించారు. రాజాసింగ్ ఎక్కడున్నా తాము గౌరవిస్తామని.. ఆయన ఐడియాలాజికల్ మ్యాప్ అని అభివర్ణించారు. ఆయన సస్పెండ్ కాలేదని.. రిజైన్ చేశారని గుర్తుచేశారు. రాజాసింగ్ రేపు పార్టీ సభ్యత్వం కోసం మిస్డ్ కాల్ ఇస్తే మెంబర్‌షిప్ తీసుకోవచ్చని సూచించారు.


### ప్రుడెన్షియల్ షుగర్ కార్పోరేషన్ లిమిటెడ్

CIN: L15432TG1990PLC032731
నమోదిత కార్యాలయం చిరునామా: "ఆకాష్ గంగ", ప్లాట్ నెం.144, 4వ అంతస్తు శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్ - 500 073, తెలంగాణ రాష్ట్రం, ఇండియా

**వాటాదారులకు నోటీసు - భౌతిక వాటాల బదిలీ అభ్యర్థనల రీ-లాడ్జిమెంట్ కోసం ప్రత్యేక విండో**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా SEBI సర్క్యులర్ నెం. SEBI/HO/ MIRSD/MIRSD-PoD/P/CIR/2025/97 తేది జూలై 2, 2025 నాటి ప్రకారం, షేర్ల బదిలీ కోసం బదిలీ డీడ్‌లను తిరిగి ఉంచడానికి భౌతిక వాటాదారులకు వన్-టైమ్ ప్రత్యేక విండోను కంపెనీ ఏర్పాటు చేస్తుంది. ప్రత్యేక విండో జూలై 7, 2025 నుండి జనవరి 6, 2026 వరకు ఉంటుంది మరియు అసలు వాటా బదిలీ అభ్యర్థనలు ఏవైనా ఉంటే, ఏప్రిల్ 1, 2019కి ముందు దాఖలు చేయబడి, పత్రాలు/ప్రక్రియ/లేదా ఇతరత్రా లోపాల కారణంగా తిరిగి ఇవ్వబడిన/తిరస్కరించబడిన/ హాజరు కాని సందర్భాలలో మాత్రమే వర్తిస్తుంది. బదిలీ కోసం తిరిగి ఉంచబడిన సెక్యూరిటీలు ఈ విండోలో డీమ్యాట్ మోడ్‌లో మాత్రమే ప్రాసెస్ చేయబడతాయి. అటువంటి బదిలీ కమ్-డీమ్యాట్ అభ్యర్థనలకు తగిన ప్రక్రియను అనుసరించాలి. అర్హత కలిగిన వాటాదారులు తమ బదిలీ అభ్యర్థనలను అవసరమైన పత్రాలతో పాటు కంపెనీ రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (RTA) M/s R & D ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఈమెయిల్ ఐడి: rdinfotec@yahoo.com లేదా వారి కార్యాలయం 15C, నరేష్ మిత్రా సరాని, కోల్‌కతా-700 026, టెలిఫోన్: +91 33 2419 2641/42 లేదా కంపెనీకి pscl.secretarial@gmail.com ద్వారా నిర్ణీత వ్యవధిలోపు సమర్పించవచ్చు.

స్థలం: హైదరాబాద్
తేది: 16/07/2025

ప్రుడెన్షియల్ షుగర్ కార్పోరేషన్ లిమిటెడ్ కోసం
సం/- సందీప్ దగా
కంపెనీ సెక్రెటరీ



### GENNEX జెనెక్స్ లాబొరేటరీస్ లిమిటెడ్

CIN: L24230TG1990PLC011168
నమోదిత కార్యాలయం చిరునామా: సర్వే నెం.133, IDA బొల్లారం, జిన్నారం మండలం, మెదక్ - 502 325, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ఇండియా

**వాటాదారులకు నోటీసు - భౌతిక వాటాల బదిలీ అభ్యర్థనల రీ-లాడ్జిమెంట్ కోసం ప్రత్యేక విండో**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా SEBI సర్క్యులర్ నెం. SEBI/HO/ MIRSD/MIRSD-PoD/P/CIR/2025/97 తేది జూలై 2, 2025 నాటి ప్రకారం, షేర్ల బదిలీ కోసం బదిలీ డీడ్‌లను తిరిగి ఉంచడానికి భౌతిక వాటాదారులకు వన్-టైమ్ ప్రత్యేక విండోను కంపెనీ ఏర్పాటు చేస్తుంది. ప్రత్యేక విండో జూలై 7, 2025 నుండి జనవరి 6, 2026 వరకు ఉంటుంది మరియు అసలు వాటా బదిలీ అభ్యర్థనలు ఏవైనా ఉంటే, ఏప్రిల్ 1, 2019కి ముందు దాఖలు చేయబడి, పత్రాలు/ప్రక్రియ/లేదా ఇతరత్రా లోపాల కారణంగా తిరిగి ఇవ్వబడిన/తిరస్కరించబడిన/ హాజరు కాని సందర్భాలలో మాత్రమే వర్తిస్తుంది. బదిలీ కోసం తిరిగి ఉంచబడిన సెక్యూరిటీలు ఈ విండోలో డీమ్యాట్ మోడ్‌లో మాత్రమే ప్రాసెస్ చేయబడతాయి. అటువంటి బదిలీ కమ్-డీమ్యాట్ అభ్యర్థనలకు తగిన ప్రక్రియను అనుసరించాలి. అర్హత కలిగిన వాటాదారులు తమ బదిలీ అభ్యర్థనలను అవసరమైన పత్రాలతో పాటు కంపెనీ రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (RTA) M/s R & D ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఈమెయిల్ ఐడి: rdinfotec@yahoo.com లేదా వారి కార్యాలయం 15C, నరేష్ మిత్రా సరాని, కోల్‌కతా-700 026, టెలిఫోన్: +91 33 2419 2641/42 లేదా కంపెనీకి cs@gennexlab.com ద్వారా నిర్ణీత వ్యవధిలోపు సమర్పించవచ్చు.

స్థలం: హైదరాబాద్
తేది: 16/07/2024

జెనెక్స్ లాబొరేటరీస్ లిమిటెడ్ కోసం
సం/- దినేష్ కుమార్ కేజ్రీవాల్,
కంపెనీ సెక్రెటరీ



### కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

సంగారెడ్డి బ్రాంచ్, ఇం.నం. 58 ఎంఐజి, మొదటి అంస్తు, ఫేజ్-2, సైట్-1, పోతిరెడ్డిపల్లె, బైపాస్ రోడ్, సంగారెడ్డి-502295. ఫోన్: 08455 -277550 , 7625079234
email: Sangareddy@canfinhomes.com CIN:L85110KA1987PLC008699

అనుబంధం-IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి]
**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

[Fine print of sale notice: ... రూ.23,38,527/- ... 23-07-2025 ... 28-08-2025 ... రూ.21,00,000/- ... రూ.2,10,000/- ... https://www.canfinhomes.com/SearchAuction.aspx ... www.bankeauctionwizard.com]

తేది: 23/07/2025 ప్రదేశం: సంగారెడ్డి
సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.



### కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

సంగారెడ్డి బ్రాంచ్, ఇం.నం. 58 ఎంఐజి, మొదటి అంస్తు, ఫేజ్-2, సైట్-1, పోతిరెడ్డిపల్లె, బైపాస్ రోడ్, సంగారెడ్డి-502295. ఫోన్: 08455 -277550 , 7625079234
email: Sangareddy@canfinhomes.com CIN:L85110KA1987PLC008699

అనుబంధం-IV-A [నియమం 8 (6) నిబంధన చూడండి]
**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

[Fine print of sale notice: ... రూ.37,40,993/- ... 23-07-2025 ... 28-08-2025 ... రూ.41,00,000/- ... రూ.4,10,000/- ... https://www.canfinhomes.com/SearchAuction.aspx ... www.bankeauctionwizard.com]

తేది: 23/07/2025 ప్రదేశం: సంగారెడ్డి
సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లి.



### Canara Bank — ఏఆర్ఎం బ్రాంచ్, గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్ రైల్ నిలయం పక్కన, సికింద్రాబాద్-500 026
A Government of India Undertaking — सिंडिकेट Syndicate
E MAIL : cb2752@canarabank.com, PH : 040- 27725260, 27725259

**అమ్మకపు నోటీసు**

Ref: 2752/ARMB/SN/S9SERIES/23072025 CERSAI ID: 400060057681 DT: 23.07.2025

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.

[Fine print: ... రూ.1,47,60,623.05/- ... 13-08-2025 ...]

**వేలం తేదీ & సమయం : 13.08.2025, ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు.**

రిజర్వు ధర రూ. 42,71,200/- EMD రూ. 4,27,120/-

[Fine print: ... 12.08.2025 ... BAANKNET ... 8291220220 ... support.BAANKNET@psballiance.com ... www.baanknet.com ...]

తేది: 23-07-2025, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



### MANAPPURAM HOME FINANCE LTD. — మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN : U65923KL2010PLC039179

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

[Fine print table of borrowers and secured properties; dates 19-04-2025, 21-07-2025; account numbers MHOL01100008384, MHOL01100029487, MHOL01090028355, MHOL01100127933 ...]

తేది: 24 జూలై 2025 | ప్రదేశం: తెలంగాణ సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



### Bank of India — ఖైరతాబాద్ బ్రాంచ్, రికవరీ శాఖ హైదరాబాద్, తెలంగాణ జోన్.

Ref. No.: KHB:2025-26:AB:72 తేది: 05.07.2025

[Fine print of notice under SARFAESI Act ... 30 జూలై, 2024 ... 26.05.2025 ... రూ. 25.80 లక్షలు ... 11.10.2024 ... 30.07.2024 ...]

| క్ర.సం. | రుణ సదుపాయము | మంజూరైన పరిమితి | |
|---|---|---|---|
| 1. | | 25.26 | 25.80 |
| 2. | | 0.00 | 0.00 |
| | మొత్తం | 25.26 | 25.80 |

(జోనల్ మేనేజర్) అధీకృత సంతకందారు, బ్యాంక్ ఆఫ్ ఇండియా

# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

నిందితులనుండి 20 తులాల బంగారం,1.80గ్రా.ల వెండి, బైక్, 2 లాప్ టాప్ లు,4 సెల్ ఫోన్ లు స్వాధీనం

నల్లగొండ, జూలై 23(సాక్ష్యం): గత సంవత్సర కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా దొంగతనాలకు




పాల్పడుతున్న నలుగురు అంతర్ జిల్లా దొంగల ముఠాను నల్లగొండ జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధిన వివరాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడిస్తూ గత సంవత్సర కాలం నుండి తెలంగాణ రాష్ట్రం లోని రాచకొండ, వరంగల్, సైబరాబాద్ కమీషనరేట్ పరిదిలలో నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల్లో రాత్రి పూట తాళము వేసి వున్న ఇండ్లనే లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న (04) గురు సభ్యులు గల అంతర్ జిల్లా దొంగల ముఠాను నల్లగొండ టూ టౌన్ పోలీసులు అరెస్టు చేయడం జరిగింది.మంగళవారం సాయంత్రం5 గం.లకు నల్లగొండ టూ టౌన్ పోలీసు స్టేషన్ ఎస్ఐ వై.సైదులు కు వచ్చిన సమాచారము మేరకు నేరస్థులు నల్లగొండ ఆర్టిసి బస్ స్టాండ్ ఎదురుగా వున్న సవేరా లాడ్జ లో రూము తీసుకుని అనుమానాస్పదంగా ఉన్న నల్లగొండ జిల్లాకు చెందిన ఉబ్బని యోగేశ్వర్, వల్లూరి యువరాజ్, హైదరాబాద్ కి చెందిన బాలెం రాజేష్, దస్తర్ బండి షఫీ లని పట్టు బడి చేసి విచారించగా నేరాలు అంగీకరించడం తో పలు సెక్షన్ ల కింద కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చడం జరిగిందని తెలిపారు.నిందితుల నుండి 20 తులాల బంగారం,1.80గ్రా.ల వెండి,బైక్,2 లాప్ టాప్ లు,4 సెల్ ఫోన్ లు స్వాధీనపర్చుకుని రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. మరొక నిందితుడు తలారి మనోజ్ గంజాయి కేసులో నల్లగొండ జిల్లా జైల్లో ఖైదీగా ఉన్నాడని, సాయికుమార్, శ్రీకాంత్ లు ఇద్దరు




పరారీ లో ఉన్నారని వారిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.ఇట్టి కేసును నల్గొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో, నల్గొండ టూ టౌన్ సర్కిల్ సిఐ ఎస్.రాఘవ రావు ఆద్వర్యంలో పట్టిబడి చేసిన నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై.సైదులు, నల్లగొండ రూరల్ ఎస్సైఐ డి.సైదాబాబు, హెడ్ కానిస్టేబుల్ పాయిలి రాజు, కానిస్టేబుల్ లు లావూరి బాలకోటి, శంకర్, జానకిరామ్ యం.ఏ ఫరూక్ లను జిల్లా ఎస్పీ అభినందించి రివార్డ్ లు అందజేయడం జరిగింది.

## మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించాలి

### అడిషనల్ కలెక్టర్ రాంబాబు

కోదాడ జులై 23 (సాక్ష్యం)

మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలి అని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. బుధవారం 100 డేస్ ప్రోగ్రామ్ లో భాగంగా 8వ వార్డు బాలాజీ నగర్‌లో






మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలను తీసుకోవడం మాత్రమే కాకుండా, వాటిని బాధ్యతగా పరిరక్షించాలి. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. పర్యావరణాన్ని మెరుగుపర్చడంలో ప్రతి ఇంటి భాగస్వామ్యం కీలకమని ఆయన పేర్కొన్నారు.మొక్కల పంపిణీ అనంతరం అదే ప్రాంతంలో గిరిజన సోదరులు జరుపుకునే ప్రత్యేక పండుగ అయిన తీజ్ ఉత్సవాల్లో అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, అధికారులు భవాని, రాజయ్య, వార్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, ఆర్పి దుర్గ, భూక్యా పాపా నాయక్, భూక్యా కోటి నాయక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా గోడౌన్ లను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి: శ్రవణ్

### ఎరువులను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

చిట్యాల జులై 23(సాక్ష్యం):

రైతులకు సరిపడినంత యూరియాను సరఫరా చేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి పి శ్రవణ్ కుమార్ అన్నారు.చిట్యాల మండలంలోని



ఆగ్రో రైతు సేవా కేంద్రం, పిఎసిఎస్ షాపులలో యూరియా నిల్వలను తనిఖీ చేసి గోడౌన్లలో ఉన్న ఎరువుల నిల్వలను, ఈపాస్ మెషిన్ లో అమ్మకాల వివరాలను, రికార్డులను బిల్ బుక్ లను పరిశీలించి మాట్లాడారు.ఇప్పటికే చిట్యాల మండలంలో 897 మెట్రిక్ టన్నుల యూరియాని పిఎసిఎస్, ఆగ్రో రైతు సేవ కేంద్రం, ప్రైవేట్ డీలర్ల ద్వారా రైతులకు సరఫరా చేయడం జరిగిందని ఇంకా రైతుల అవసరాలకు సరిపడినంత యూరియా సరఫరా చేస్తామని ఎవరైనా డీలర్లు ఎరువులను ఎం.ఆర్.పి ధరల కంటే ఎక్కువ ధరకు అమ్మినచో కఠిన చర్యలు తీసుకుంటామని ఎరువుల సరఫరా లో రైతులకు ఇబ్బంది కలిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 కి కాల్ చేసి సమస్యను తెలపవచ్చని అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంట మండల వ్యవసాయ అధికారి పగిడి మరి గిరి బాబు, పిఎసిఎస్ అధికారులు తదితరులున్నారు.

## దేవాలయ భూములను కాపాడాలి

చిట్యాల జూలై 23(సాక్ష్యం):

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తిరుమలనాథ స్వామి దేవస్థానం భూముల నుండి కొమ్మాయిగూడెం యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఏర్పాటు చేస్తున్న కెమికల్ కంపెనీ, వెంచర్ నిర్మాణానికి కావలసిన రోడ్డును జాతీయ రహదారికి అనుకొని ఉన్న దేవాలయ భూముల నుండి 100 ఫీట్ల రోడ్డుతో పనులను ఈరోజు జెసిపితో చదును చేస్తుంటే గ్రామస్తులు అడ్డుకోవడం జరిగింది అనేకమార్లు కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన దేవాలయ,రెవెన్యూ అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని ఇప్పటికైనా చర్యలు తీసుకొని గుట్ట చుట్టూ దేవాలయ భూములకు ఫినిషింగ్ చేసి హెచ్చరిక బోర్డులను నాటించాలని విన్నవించడం జరిగింది,ఈ కార్యక్రమంలో పొట్లపల్లి చిన్న లింగయ్య,పొట్లపల్లి చిన్నస్వామి,ల్ గౌడ్,పొట్లపల్లి వేణు,ఏర్పుల దామోదర్,ఏర్పుల రాకేష్,మాచర్ల యాదగిరి,పొట్లపల్లి స్వామి, నందిపాటి శ్రీకాంత్,ఏర్పుల అశోక్, గుండబోయిన నరసింహా తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారాన్ని సద్వినియోగం చేసుకోవాలి :బిబిఎలక్ట్రికల్. డి ఈ ఈ శ్రీనివాస చారి

మిర్యాలగూడ డివిజన్ జులై 23 (సాక్ష్యం న్యూస్)

విద్యుత్ వినియోగదారుల ఫోరం వేదికను శుక్రవారం తేదీ జులై 25 - 2025 తారీకున ఉదయం 10 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం ఒకటిన్నర వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యలపై విద్యుత్ శాఖ ప్రత్యేక కోర్టు మిర్యాలగూడ డివిజన్ ఆఫీస్ ఆవరణ నందు సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నామని ఎలక్ట్రికల్ డివిజనల్ డిఈ ఎం శ్రీనివాస చారి పత్రికా ద్వారా తెలియజేస్తూ సాగర్, పెద్దవూర, హాలియా, నిడమనూర్, త్రిపురారం, తిరుమలగిరి, అడవిదేవులపల్లి, దామచర్ల, వేములపల్లి, మాడుగుల పల్లి, మిర్యాలగూడ టౌన్ వన్, మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ టౌన్ టు మండలాలకు సంబంధించిన విద్యుత్ వినియోగదారులకు హైదరాబాద్ నుండి చైర్ పర్సన్, మెంబర్ టెక్నికల్, మెంబర్ ఫైనాన్స్, మెంబర్ కన్స్యూమర్ ఆఫీసర్. నలుగురు సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడును,. కావున విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారం కొరకు తెల్ల కాగితంపై వ్రాసి వ్యక్తిగతంగా సమర్పించవచ్చును ఫిర్యాదు చేయుటకు ఎటువంటి నమూనా లేదు ఎటువంటి రుసుము చెల్లించనవసరము లేదు జిరాక్స్ కాపీలు కూడా అవసరం లేదు విద్యుత్ వినియోగదారులు ఈ



అవకాశంను సద్వినియోగం చేసుకోగలరని మనవి.......... విద్యుత్ వినియోగదారులు ఫోరంకు ఫిర్యాదు చేయవలసిన సమస్యలు:- 1, విద్యుత్తు సరఫరాలో తరచు వచ్చు అంతరాయములు,2, విద్యుత్తు ఎక్కువ తక్కువ వచ్చు సమస్యలు 3, విద్యుత్ మీటరు సమస్యలు 4, విద్యుత్ బిల్లులలో సమస్యలు 5, కొత్త సర్వీసులు ఇచ్చుటకు నిరాకరణ లేక జాప్యం 6, యజమాన్య పేరు బదిలీ మరియు సర్వీస్ లో మార్పు 7, విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ 8, ట్రాన్స్ఫార్మర్ల మార్పిడి,.. బకాయిల చెల్లింపు, విద్యుత్తు సరఫరాకు సంబంధించిన ఏ ఇతర సమస్యలు మరియు విద్యుత్ చట్టము మరియు విద్యుత్ రెగ్యులేటరీ కమిషనుదారు ఆదేశములకు లోబడి తగు విచారణ జరిగిన పిమ్మట పరిష్కరించబడును. విద్యుత్ చౌర్యము, విద్యుత్ ప్రమాదములు, పరిహారముల వంటి సమస్యలు ఫోరం పరిధిలోకి రావు, ఫిర్యాదు చేయవలసిన చిరునామా కన్స్యూమర్ గ్రీవెన్సస్ రిడ్రెసల్ ఫోరం-1 టీజీ ఎస్పీడీసీఎల్,. ఇంటి నెంబర్ 8-3-167/14. టీజీఎస్పీడీసీఎల్. సిటీ స్టోర్స్ ఎదురుగా. జి.టి.ఎస్. కాలనీ ఎర్రగడ్డ, హైదరాబాద్-45. ఫోన్ నెంబర్- 040.23431431, 23431438.. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ టౌన్ 2 రవీందర్ రెడ్డి, కమర్షియల్ సబ్ ఇంజనీర్ నవీన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ కి స్థానిక ఎన్నికల్లో ఓటమి భయం చుట్టుకుంది

నారాయణఖేడ్ జూలై 23( సాక్ష్యం న్యూస్ )

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20నెలలు గడుస్తున్న ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరుణ్ రాజ్,మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ అన్నారు.బీజేపీ నారాయణఖేడ్ మండల స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల వర్క్ షాప్



మండల అధ్యక్షులు దశరథ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, అరుణ్ రాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయం చుట్టుకుందని ఎటువంటి అభివృద్ధి చేయకుండా కాలన్ని వృధా చేస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించడం ఖాయం అని,గ్రామ పంచాయతీలకు నిధులు కూడా మొత్తం బీజేపీ ప్రభుత్వమే ఇస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్,పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ అశోక్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు కృష్ణ,ప్రధాన కార్యదర్శి సచిన్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గౌడ దశరథ్, యువ మోర్చా భూంరాజ్, అశోక్, విష్ణు రెడ్డి,నాందేవ్, తదితరులు పాల్గొన్నారు.

## కురుస్తున్న వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

### ఖానాపురం ఎస్ఐ సిహెచ్ రఘుపతి

ఖానాపురం జులై 23 (సాక్ష్యం న్యూస్ ) :

మరో రెండు మూడు రోజుల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా




ఖానాపురం ఎస్ఐ సిహెచ్ రఘుపతి ప్రజలకు సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటికి రావద్దని తెలిపారు. అలాగే కాలువలు దగ్గరికి అధికంగా నీళ్లు పారే డ్రైనేజీల దగ్గరికి చిన్న పిల్లలను వెళ్లకుండా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అధిక వర్షాలతో అశోక్ నగర్ , పాకాల మధ్యలో లో లెవెల్ బ్రిడ్జి దాటేటప్పుడు, వాగులు, వంకలు వద్ద జాగ్రత్తలు పాటించాలని ప్రజలుకు సూచించారు. నాళాలు వాగులు ఉప్పొంగినప్పుడు వాటిని దాటే ప్రయత్నం చేయకూడదన్నారు. ముఖ్యంగా రైతులు పొలాల దగ్గరికి వెళ్ళేటప్పుడు వర్షం కారణంగా వాగులు పొంగి ప్రవహించే ప్రమాదం ఎక్కువగా ఉండటం వలన వాటిని దాటి ప్రయత్నాలు చేయొద్దన్నారు. రోడ్లపై వరద నీరు ఎక్కువగా ప్రవహిస్తే ఆ మార్గంలో రాకపోకలు నివారించాలని పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. వీధుల్లో రహదారుల వద్ద ఐరన్ కరెంటు స్తంభాలు తీగలు ఐరన్ వైర్లు తడిగా ఉండే అవకాశం ఉండటంతో వాటిని ముట్టుకోకూడదని హెచ్చరించారు. అలాగే తీవ్ర వర్షాలు కారణంగా పాత ఇల్లులు కూలే ప్రమాదం ఉన్నందున అటువంటి ఇళ్లను ముందుగానే ఖాళీ చేయాలని సూచించారు.మండల ప్రజలు ప్రమాదకర పరిస్థితుల్లో 100 కు గాని ఖానాపురం పోలీస్ స్టేషన్ కు 8712685025 సమాచారం ఇవ్వవలసిందిగా ఖానాపురం ఎస్ఐ సిహెచ్ రఘుపతి కోరారు.

## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ సక్సెస్

మిర్యాలగూడ డివిజన్ జులై 23 (సాక్ష్యం న్యూస్)

ఎస్ ఎఫ్ ఐ ఏ ఐ ఎఫ్ డి ఎస్




ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో ఉన్న విద్యాసంస్థలను బంద్ నిర్వహించడం జరిగింది.అనంతరం విద్యార్థి సంఘ నాయకులు సైదా నాయక్ ,కాశి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్య రంగానికి మంత్రిని కేటాయించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ ప్రభుత్వం లో విద్యారంగాన్ని నాశనం చేస్తుందని విమర్శలు చేస్తూ ఇది దద్దమ్మ ప్రభుత్వమని చెప్పిన ప్రస్తుత ముఖ్యమంత్రి అధికారంలో వచ్చిన తర్వాత విద్యారంగాన్ని తుంగలో తొక్కినట్టు సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తున్న ఈ ప్రభుత్వాన్ని దద్దమ్మ ప్రభుత్వం అనాలా అని అన్నారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 8600 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ల సుమారు 70 కోట్ల గిరిజన హాస్టల్ ల ష్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని అన్నారు రాష్ట్రంలో అద్దె భవనాలలో నడుపుతున్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గురుకులాలు సంక్షేమ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు విద్యాధికారులు పర్యవేక్షణ లోపం వలన గ్రామీణ ప్రాంతాలలో విద్యావ్యవస్థ చిన్న భిన్నం అవుతుందన్నారు కావున తక్షణమే ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు ప్రభుత్వ జూనియర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన అమలు చేస్తామని వాగ్దానాలు ఇస్తున్నారు తప్ప ఆచరణలో పెట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు ప్రభుత్వ పెద్దలకు కమిషన్ల మీద ఉన్న సోయి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంపై లేదన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి బలోపేతం చేయకుంటే బకాయిలో ఉన్న స్కాలర్షిప్ మెస్ చార్జీలను విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలను మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ జిల్లా కార్యదర్శి కిరణ్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు విష్ణు ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు వదుడ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు న్యూమాన్ ప్రసన్న ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు మనీ అనిల్ రఘు అఖిల్ బన్నీ సమీర్ కిరణ్ కళ్యాణ్ సంపత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేయాలి:శ్రవణ్ కుమార్

చిట్యాల, జూలై 23(సాక్ష్యం):

చిట్యాల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి ఆధ్వర్యంలో అధికారులతో మండల ప్రత్యేక అధికారి శ్రవణ్ కుమార్ సమావేశం పలు అంశాలపై సమావేశం నిర్వహించడం జరిగింది ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,రాబోయే స్థానిక ఎన్నికల నిర్వహణ,ఈజీఎస్ పనులు, శానిటేషన్ పనులు ఇతర అంశాలపై అధికారులతో రివ్యూ చేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూమండలంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను ఆలస్యం చేయకుండా వెంటనే గ్రౌండింగ్ చేయవలసిందిగా పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు ఈ సమావేశంలో జి మనోహర్,ఏపీఓ శ్రీలత, పంచాయతీ కార్యదర్శులు ఇజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

చిట్యాల జూలై 23(సాక్ష్యం):
భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చిట్యాల పట్టణంలో, వెలిమినేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ భువనగిరి





నియోజకవర్గం సమస్యల కోసం పార్లమెంట్లో పోరాడుతూ అహర్నిశలు నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ పేద ప్రజల అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి చామలా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, మాజీ ఎంపీ చైర్మన్ కాటం వెంకన్న మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, జడల చిన్న మల్లయ్య,బొంతల అంజిరెడ్డి,బెల్లి సత్తయ్య,కోనేటి కృష్ణ,ఎస్.కె ఇబ్రహీం,అంతటి నరసింహ,బొబ్బలి రాంరెడ్డి,ఏర్పుల పరమేష్,ఏళ్ల చంద్రశేఖర్,అదెల లింగారెడ్డి, దేశ బోయిన మల్లమ్మ, సైదులు,పాల శివ, సుర్కంటి సత్తిరెడ్డి, కొంపెల్లి వెంకటరెడ్డి చీమల వీరేశం,గోలి గణేష్,మారగోనీ యాదయ్యా,కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో వివిధ హెూదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర్ల శ్రావణ మాసం తొలి బోనాల జాతరను విజయవంతం చేయాలి

చిట్యాల జూలై 23(సాక్ష్యం):
తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్గొండ జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 27వ తారీఖున కనగల్ మండలం ధర్వేశిపురం శ్రీ ఎల్లమ్మ దేవాలయం లో నిర్వహించే "కుమ్మర్ల శ్రావణమాసం తొలి బోనాల



జాతర" కార్యక్రమం విజయవంతం చేయాలని బుధవారం చిట్యాల మండలం గుండ్రంపల్లి గ్రామంలో శ్రీ రాచకొండ శాలివాహన పారిశ్రామిక సహకార సంఘం దగ్గర తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర రాజకీయ విభాగం అధ్యక్షుడు రాచకొండ కృష్ణయ్య, తెలంగాణ కుమ్మరి సంఘం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మపాటి సతీష్ అన్నారు. అనంతరం శ్రావణమాసం తొలి బోనాల ఉత్సవ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్వేశిపురం లో జరిగే శ్రావణమాసం తొలి బోనాల జాతరను ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా వచ్చి బోనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు రాచకొండ ఐలయ్య, కార్యదర్శి రాచకొండ ముత్యాలు, మాజీ ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, ఆరూరి నరసింహ, రాచకొండ వెంకటేశం, సత్తయ్య, శివయ్య, లక్ష్మయ్య, రాములు, లింగస్వామి, మల్లేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండి :ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజ్గిరి జూలై 23 (సాక్ష్యం న్యూస్)
హైదరాబాద్ లైన్స్ క్లబ్ మల్కాజ్గిరి 44వ స్థాపన కార్యక్రమాన్ని మల్కాజ్గిరి బండ చెరువు సమీపంలోని లాల్ వాణి నగర్ లో గల



లైన్స్ క్లబ్ భవనంలో ఘనంగా నిర్వహించారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పాల్గొన్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, వ్యవస్థాపక అధికారి జగన్మోహన్ రెడ్డి, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు ఏ లింగారెడ్డి, రవీంద్రనాథ్ గుప్తాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రార్థించే పెదాల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్నారు. లయన్స్ క్లబ్ భవనానికి తన సొంత నిధులతో ఒక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేస్తానని లైన్స్ క్లబ్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పేద మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ లను పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మల్కాజిగిరి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దంతూరి సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా మాశెట్టి శ్రీనివాస్ గుప్త, ట్రెజరర్ గా సురేందర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కమలాకర్, ముత్యాల, మనోహర్ రెడ్డి, ఎస్పీవై రెడ్డి, పాండురంగారావు, దొంతి శ్రీనివాస్, వడ్డే సుబ్బారావు, బాలచందర్, బద్దం పరుశురాం రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు జేఏసీ వెంకన్న, రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్రాపర్టీ మెట్పల్లి క్లబ్ ను ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలి

మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్) స్థానిక మెట్పల్లి పట్టణంలోని క్లబ్ ప్రాపర్టీని అందులోని కొందరు సభ్యులు దొంగ చాటుగా అమ్మి పెద్ద మొత్తంలో లబ్ధి పొందుతున్నట్టు అందిన సమాచారం మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక పట్టణ వార్డు కౌన్సిలర్ యామ రాజయ్య ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి స్థానిక మెట్పల్లి క్లబ్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. మెట్పల్లి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అనేక గ్రామాలకు చెందిన వారు సుదీర్ఘకాలంగా మెట్పల్లి క్లబ్ లో సభ్యత్వం కలిగి ఉన్నారని అన్నారు. స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు హాయంలో ఆటవిడుపు కోసం ఏర్పాటుచేసిన మెట్పల్లి క్లబ్ ను అమ్మడానికి, కొనడానికి, ఎవరికీ ఎలాంటి అధికారం లేదని, ఇది ఏ ఒక్కడి సొత్తు కాదని, ఇది పబ్లిక్ ప్రాపర్టీ అని హెచ్చరించారు. ఇందులో సభ్యులమని చెప్పుకునే కొందరు తమ స్వార్థ బుద్ధితో క్లబ్ ప్రాపర్టీ ని అమ్ముకొని పెద్ద మొత్తంలో లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని, కానీ ఎంత మాత్రం వారి ఆటలు సాగనివ్వబోమని, దొంగ చాటుగా ఎవరు అమ్మి నా, కొన్నా, అందుకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మెట్పల్లి క్లబ్ లో సభ్యత్వం పొందిన అధిక సంఖ్యకులైన ఎంతోమంది సభ్యులు జూదం ఆడడం ద్వారా కుటుంబాలు చిన్న భిన్నం అయి బాధితులుగా దీనమైన బతుకులు వెళ్ళదీస్తున్నారని అన్నారు.



దీనిని ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకొని మాజీ ఎమ్మెల్యేలు స్వర్గీయ కొమిరెడ్డి రాములు జ్యోతక్కల స్మారకార్థం సామాజిక సేవలో భాగంగా ఈ ప్రాపర్టీని ప్రజా అవసరార్థం వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్, నాయకులు ఎండి రైసుద్దీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి పల్లికొండ ప్రవీణ్ ,పట్టణ మాజీ టౌన్ ప్రెసిడెంట్ బర్ల వంశీ, లతీఫ్, గణేష్, ఎల్లేష్, షరిపోద్దిన్, కాసిఫ్, రాము తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పై అసత్య ప్రచారాలు మానుకోవాలి :బిజెపి నాయకు లు

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ జూలై 23 :
ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పై అసత్య ప్రచారం చేసినటువంటి పిఎసిఎస్ వైస్ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ



నాయకుడు నర్మే నవీన్ అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ బీసీ కుల సంఘాలను ఉసిగొలుపుతూ వారిని తప్పుదోవ పట్టిస్తున్నటువంటి నరిమే నవీన్ త్వరలోనే మీ ఇంటిని ముట్టడించే రోజులు దగ్గర ఉన్నాయని హెచ్చరించడం జరిగింది. ఈ రాష్ట్రంలో 80 శాతం హిందువుల కోసం స్థలం కేటాయించాలని పదేపదే కోరిన ఏకైక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గత బిఆర్ఎస్ ఎమ్మెల్యే రాజకీయ లబ్ధి కోసం డమ్మీ ప్రొసీడింగ్ కాపీలు ఇచ్చుకుంటూ కుల సంఘాలను మోసం చేసిన తీరు గమనించాలని కోరడం జరిగింది. టిఆర్ఎస్ చేసినటువంటి అవినీతికి అక్రమాలకు కబ్జాలను గమనించి ప్రజలే తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఇకనుండి 10 శాతం భూములను కాపాడాలని అధికారులను ఆదేశించడం జరిగింది. అంతేకానీ గతంలో కేటాయించినటువంటి స్థలాలను ఎలాంటి చర్యలు తీసుకోవద్దని అన్నారు. బీసీ కుల సంఘాలను వారికి తాత్కాలిక భవనాలు కాకుండా పర్మనెంట్ స్థలాలు కేటాయించి భవనాలకు నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. అసత్య ప్రచారం చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ కావాలని బీసీ కుల సంఘ నాయకులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించడం జరిగింది. ఆర్మూర్ నియోజకవర్గంలో 10 శాతం భూములను కబ్జాకు గురి కాకుండా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కృషి చేస్తుంటే, దీనిని వక్రీకరించి అసత్యపు ప్రచారం చేస్తున్న వారిని ఖబర్దార్ అని బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి నాయక్ హెచ్చరించారు. గతంలో కేటాయించిన పది శాతం భూములు కాకుండా, ఇకనుండి పది శాతం భూములు కబ్జాలకు గురికాకుండా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. నిజనిజాలు తెలుసుకోకుండా ఎమ్మెల్యే పై ఎవరైనా ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సెక్రటరీ ప్రసన్న గౌడ్, బీజేవైఎం ఉపాధ్యక్షులు ఉదయ గౌడ్, కార్యవర్గ సభ్యుడు కృష్ణ తదితరులు ఉన్నారు.

## సదాశివపేట ఎం ఆర్ ఎఫ్. మెదక్ ప్లాంట్లోని బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఎంఆర్ఎఫ్ మెదక్ ప్లాంట్ లో బి ఎం ఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా యూనియన్ ఏడు దశాబ్దాల నిబద్ధత అకుంఠిత దీక్ష భారత శ్రమిక లోకానికి బిఎంఎస్ భారత్ ముజూర్





సంఘం బిఎంఎస్ భారతదేశంలో ఒక ప్రముఖ కార్మిక సంఘంఅ ఇదే నెల జూలై 23-07- 1955 ప్రఖ్యత జాతీయ మరియు కార్మిక నాయకులు మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ నగరంలో స్థాపించబడింది బి ఎం ఎస్ యొక్క ముఖ్య లక్ష్యం కార్మికుల హక్కుల పరిరక్షించడం మరియు వారికి సంక్షేమాన్ని టెంపుల్ దించడం 1991 గణాంకాల ప్రకారం ఇదే భారత దేశంలోని అతిపెద్ద కార్మిక సంఘం గుర్తింపు పొందింది బి ఎం ఎస్ 70 సంవత్సరాల ప్రస్థానం భారత కార్మికుల ఉద్యమంలో ప్రాణి స్థిరమైన మరియు ప్రత్యేకమైన ప్రభావాన్ని స్పష్టం చేస్తుంది దాపరికం లేని ప్రవర్తన ఏదో ఆలోచిస్తామే చేపట్టడం ఏమీ చేస్తామే వాదిడ్వైసర్ శ్రీ రాజ్ రెడ్డి జండా ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో ఎంఆర్ఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రవణ్ మరియు యూనియన్ నాయకులు హన్మంత్, సురేష్, జగన్ రెడ్డి, అంజి రెడ్డి, యాదగిరి గౌడ్, శ్రీకాంత్ గౌడ్.ఆంజనేయులు, స్వామిలక్ష్మన్.అక్బర్ కాశినాథ్ రెడ్డి, రఘు రెడ్డి మరియు కార్మికులు పాల్గొన్నారు.

### ప్రాణాలు హరిస్తున్న గడ్డి మందుపై నిషేధం విధించాలి

హైదరాబాద్ (సాక్ష్యం న్యూస్ ) :
తెలంగాణ రాష్ట్రంలో పంటల సాగులో కలుపు నివారణకు వినియోగించే అత్యంత విషపూరితమైన పారాక్వాట్ అనే గడ్డి మందును క్షణికావేశంలో తాగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, కేంద్ర ప్రభుత్వం దీనిని నిషేధించాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. బుధవారం 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావించారు. వైద్య చికిత్సలో విరుగుడు లేక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రాణాలు కోల్పోతున్న రైతులు, వ్యవసాయ కూలీలు, యువకుల సంఖ్య ఆందోళన కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.



పారాక్వాట్ పై 60 కి పైగా దేశాలు నిషేధం విధించాయని తెలిపారు. దీని వినియోగంతో పర్యావరణానికి కూడా ముప్పు పొంచి ఉందని, గోధుమలు, పప్పు ధాన్యాలు వంటి ప్రధాన పంటల్లో ఈ గడ్డి మందు అవశేషాలు గుర్తించారని, ప్రజల ఆరోగ్యానికి కూడా హాని పొంచి ఉందని తెలిపారు. పారాక్వాట్ కు ప్రత్యామ్నాయ మందును అందుబాటులోకి తెచ్చి , క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాను కోరారు. గడ్డి మందు నిషేధంపై కేంద్రం తీసుకునే నిర్ణయాత్మక చర్య మన వ్యవసాయాన్ని, సమాజ గౌరవాన్ని నిలబెడతాయని ఎంపీ రఘురాం రెడ్డి సూచించారు.

# పేద ప్రజల సంక్షేమమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

రాష్ట్ర మంత్రి కొండ సురేఖ

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం జిడబ్ల్యుఎంసి పరిధిలోని 12వ డివిజన్ దేశాయిపేట ఎస్సీ కాలనీ ప్రాంతంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి స్థానిక కార్పొరేటర్ కావేటి కవితలతో కలిసి ఇళ్ల నిర్మాణ పనులను మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ ప్రతులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ అధికారులతో కలిసి దేశాయిపేట ఎస్సీ కాలనీలో కలియ తిరుగుతూ అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకోవాలని, నియోజకవర్గానికి 3500 ఇల్లు మొదటి విడతలో మంజూరయ్యాయని, రెండో విడతలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులను ఏమాత్రం ఆలస్యం చేయడం లేదని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన



అర్హులకు అందేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. మధ్య దళారుల ప్రమేయం ఉంటే చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని సమాంతరంగా కొనసాగిస్తున్నదని, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్యశ్రీ పరిస్థితిని 10 లక్షల రూపాయలకు పెంపు,కొత్త రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పేదవాడి కల ఇందిరమ్మ ఇల్లు సొంతమయ్యేలా నిర్మిస్తున్నామన్నారు. మొదటి విడుదల రాష్ట్రవ్యాప్తంగా 22 వేల 500 కోట్ల రూపాయలతో నాలుగు లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, అర్హులు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వల్ల దేవదాయ శాఖకు 176 కోట్ల రూపాయలు ఆదాయం లభించిందని మంత్రి తెలిపారు. కొండ దంపతులు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనుల వల్లే ప్రజలు ఆశీర్వదించడం వల్ల ఎమ్మెల్యే, మంత్రి అయ్యానని, తూర్పు నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తూ అన్ని డివిజన్లను పూర్తిస్థాయిలో పూర్తి చేస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న షాదిఖానను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. మహిళలు తలచితే ఏదైనా సాధిస్తారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో 6 గ్యారంటీలు మహిళల పేరు మీదే నామకరణం చేయడం జరిగిందన్నారు. వసతి గృహాల్లో విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచడంతోపాటు 200% కాస్మెటిక్ చార్జీలను పెంచడం, పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు మెప్మా ద్వారా కుట్టించిన యూనిఫామ్ లు పాఠ్యపుస్తకాలు అందించి ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలలను బలోపేతం చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. కోటి మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో మహిళలకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ ప్లాంట్లు, తూర్పు లోని 5 మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ ద్వారా ఐదు బస్సులను అద్దెపై నిర్వహించుకొనుటకు మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెనుకబడిన తరగతుల వారికి కమ్యూనిటీ హాల్ లకు బదులు మ్యారేజ్ హాల్ లను నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలని, పురోగతిని బట్టి లబ్ధిదారులకు ప్రతి సోమవారం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు చెల్లింపులు జరుపుతున్నామన్నారు. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడతల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత లక్ష రూపాయలు గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత 1.25 లక్షలు, స్లాబ్ పూర్తయిన తర్వాత 1.75 లక్షలు, మిగిలిన పనులు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు విడుదల చేస్తున్నామన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇసుక ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే మేస్త్రీలకు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉంటే మహిళ సంఘాల ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రుణం ఇప్పించడం జరుగుతుందన్నారు. 500 ఎస్ ఎఫ్ టి వరకే నిర్మించుకునేలా సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు పర్యవేక్షిస్తూ లబ్ధిదారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు. మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరిలో మధ్య దళారుల సమయం లేకుండా చూడాలని, అలాంటి దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శుభం, కార్పొరేటర్ బసవరాజు కుమార్ బల్దియా ఉప కమిషనర్ ప్రసన్న రాణి, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, తాసిల్దార్ ఇక్బాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



**చిట్యాల జూలై 23(సాక్ష్యం)** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన మేడి మల్లమ్మవ్వంతాప సభలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అంతటి పారిజాత నరసింహ గౌడ్. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశానుసారం ఆ కుటుంబానికి ఐదువేల రూపాయలు హార్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దే శగోని మల్లమ్మ,పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీ ఉపసర్పంచి ఏనుగు సుధాకర్ రెడ్డి,కాటం సత్తయ్య, కాజా పాషా,మల్లేశా,గోలి శంకరయ్య,ఉ ంగరాల పటేల్, చింతకింది వెంకటేష్,విరమల మల్లేష్,మేడి కృష్ణ,మేడి రాజు,గోలి నరేష్,గోలి అరవింద్,అరూరి శివ మేడి సాయి,ఐతపాక రమేష్ బై కాని స్వామి యాదవ్,తదితరులు పాల్గొనడం జరిగింది

## ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి

యుఎస్‌పిసి కమిటీ



**కోదాడ జులై 23 (సాక్ష్యం)** ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యూఎస్ పి సి కమిటీ ఆధ్వర్యంలో కోదాడ తహసీల్దార్ వాజిద్ అలీకి బుధవారం వినతి పత్రం అందజేశారు. కమిటీ కన్వీనర్ బడుగుల సైదులు ,కో కన్వీనర్ పాండురంగ చారి మాట్లాడుతూ ఆగస్టు 1న జిల్లా కేంద్రాల వద్ద నిరసన, ఆగస్టు 23న రాష్ట్రస్థాయిలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. యూఎస్ పి సీ సంఘం నాయకులు రాపర్తి రామ నరసయ్య, మార్కండేయ ,మైసయ్య, శ్రీనివాసరావు, ఎస్ కే కాజామీయా జానకిరామ్, వేణుకుమార్, పాల్గొన్నారు.

### మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో

## ఘనంగా బోనాల మహెూత్సవ సంబరాలు



**చౌటుప్పల్ జూలై 23 (సాక్ష్యం)** చౌటుప్పల్ మండలం,తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల, కళాశాలలో బుధవారం బోనాల పండుగను ప్రిన్సిపల్ సుధాకర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బోనాలను అలంకరించారు. డప్పుల చప్పుళ్ళతో , విద్యార్థుల పోతరాజుల విన్యాసాలతో మహిళా ఉపాధ్యాయులు గ్రామదేవతకు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ షబానా, ఉపాధ్యాయిని ఉ పాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న షాగ చంద్రశేఖర్ రెడ్డి



**చౌటుప్పల్ జూలై 23 (సాక్ష్యం)** చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన ఆనగంటి ముత్యాలు గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి మృతి చెందడంతో, ఆ గ్రామ స్థానిక బిజెపి నాయకులు భాజపా జిల్లా అధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డికి తెలియజేయడంతో వెంటనే స్పందించిన చంద్రశేఖర్ రెడ్డి మృతుడి కుటుంబానికి 10000/- రూపాయలు అందజేసి తన దాతృత్వం చాటుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పాలకూర్ల జంగయ్య గౌడ్, మాజి బిజెపి మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం, వార్డు సభ్యులు అంతటి వేణు, మిర్యాల రవి, ఆనగంటి ఐలయ్య, బాత రాజు వెంకటేశం, కడగంచి తిరుమలేష్ బండ శేఖర్ ఆనగంటి రవి, అంతటి రాజేష్, పల్లె వెంకటేష్, గుండె పురం నరేష్, గరిషే నవీన్, రాజేష్, మణి తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**మెట్‌పల్లి (సాక్ష్యం న్యూస్):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. బుధవారం మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని 9,20వ వార్డులో పారిశుద్ధ్య పనులను కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 9,20వ వార్డులలో మురికి కాలువల వెంబడి పిచ్చి గడ్డి పెరిగిపోయినందున ఆ గడ్డిని తొలగిస్తున్నామని,మురికి కాలువలు ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలం దృశ్య సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని వర్షపు నీరు ఆగకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్ స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

### దక్షిణ మధ్య రైల్వే అధికారులను

## కలిసి వినతిపత్రం అందజేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే



**సికింద్రాబాద్ జులై 23 (సాక్ష్యం న్యూస్)** సికింద్రాబాద్ రైల్ నిలయం లో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్ ఆంజనేయ రెడ్డి, చీఫ్ ఇంజినీర్ ఏ.హెచ్ . మల్లికార్జున్ లను మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్గిరి నియోజకవర్గం లోని ఆర్.యు.బి, ఆర్.ఓ.బి. పనులను త్వరగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలని వినతి పత్రం అందజేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సానుకూలంగా స్పందించిన రైల్వే జనరల్ మేనేజర్ రైల్వే అధికారులు. అధికారులకు వినతి పత్రం అందజేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మురుగేష్, మేకల రాము యాదవ్, డోలి రమేష్, సురేందర్ రెడ్డి, శోభన్ బాబు, ప్రభాకర్, ఉస్మాన్, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్, నయీం, శ్రీకాంత్, సాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### ట్రాఫిక్ డిసిపి రామదాసును

### మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కృష్ణారావు



**కోదాడ జులై 23 (సాక్ష్యం)** కోదాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు బుధవారం హైదరాబాదులో రాష్ట్ర ట్రాఫిక్ డిసిపి తేజావత్ రామదాసును మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. రాష్ట్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు మెరుగైన చర్యలు తీసుకోవాలని రావెళ్ల కృష్ణారావు డిసిపి ని కోరారు. డీసీపీని కలవడం ఎంతో ఆనందంగా ఉందని కృష్ణారావు పేర్కొన్నారు.

## రోడ్డు మరమ్మత్తులకు ఎమ్మెల్యే హామీ

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్



**కోదాడ జులై 23 (సాక్ష్యం)** లక్ష్మీపురం రోడ్డు అస్తవ్యస్తంగా ఉన్న విషయాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ బుధవారం ఫోన్ ద్వారా ఎమ్మెల్యే పద్మావతికి వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే పద్మావతి ఖమ్మం రోడ్డు నుంచి లక్ష్మీపురం వరకు అస్తవ్యస్తంగా ఉ న్న రోడ్డుకు నిధులు మంజూరు చేయించి మరమ్మత్తులు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు బషీర్ తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కోదాడ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సైదిబాబు యాదవ్ కాంగ్రెస్ నాయకులు అలవాల కోటయ్య, జంగా కృష్ణయ్య యాదవ్ లిక్కి మోహన్ రావు యాదవ్ భూమా సైదులు సుదర్శనం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాపాని శ్రీను పాల్గొన్నారు

## దేశ రక్షణే కాదు ఆపదలో కూడా..



**కోదాడ అర్జునుల 23 (సాక్ష్యం)** దేశ రక్షణే కాదు ఆపదలో ఉ న్నవారికి బ్లడ్ డొనేట్ చేసి రిటైర్డ్ సోల్జర్ రామకృష్ణ మానవత్వం చాటారు. బుధవారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఓరోగి కి రక్తం అవసరం ఉండడంతో తిరుమల బ్లడ్ బ్యాంక్ సహాయంతో రక్తాన్ని అందించారు. తాను దేశ రక్షణ కోసం ఉ ద్యోగం చేశానని రిటైర్డ్ అయిన తరువాత ఆపదలో ఉన్న వారనీ ఆదుకుంటూ అనేకమందికి రక్తం దానం చేశానని తెలిపారు. తనను చూసి అనేకమంది ఈ విధంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకావాలని ఆయన కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



**మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్)** టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు డబ్బా గ్రామానికి చెందిన నేమురి ప్రమీల కి సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌సీఏ ఆధ్వర్యంలో అమ్మవార్లకు మొక్కులు

**మెట్‌పల్లి (సాక్ష్యం న్యూస్)** ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆషాడ మాసం చివరి రోజున పట్టణంలోని మహాలక్ష్మి అమ్మ, ఐదు చేతుల పోచమ్మ ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మేరకు యూత్ సభ్యులు అమ్మవార్లకు ఈ యాట లు కోసి నైవేద్యం సమర్పించారు. సంవత్సరమంతా సమృద్ధిగా వర్షాలుహా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలను ఏ వ్యాధి బాధలు లేకుండా కాపాడాలని అమ్మవార్లకు మొక్కులు చెల్లించినట్లు యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు బిట్లుగు కార్తీక్, గౌరవ అధ్యక్షుడు ఆగ సురేష్, ప్రధాన కార్యదర్శి సోగాల అంజి, ఉపాధ్యక్షులు వాల్గోట్ నరేష్, చిట్యాల అరుణ్, కోశాధికారి కమటం భరత్, గౌరవ సలహాదారు సిర గంగాధర్, సహాయ కార్యదర్శి అల్లకట్టు సత్యనారాయణ,హా బిజెపి కిషన్ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం మల్లేష్, ఆర్ఎన్ ఇన్స్టిట్యూట్ అధినేత రాంపల్లి నాగేశ్వర్, ముద్దుల చంద్రశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

– జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ జులై 23(సాక్ష్యం న్యూస్ ) :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని ఉన్నతశ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి విభాగాన్ని పరిశీలించి అక్కడ ఉన్న పేషెంట్స్ తో కలెక్టర్ మాట్లాడి ఆరోగ్య కేంద్రం ద్వారా అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని ఫార్మసీని సందర్శించి మందుల నిల్వలను అడిగి తెలుసుకున్నారు. ఈ-ఔషధి పోర్టల్ లో ఫార్మసికి కావాల్సిన మందులను ఎలా ఇండెంట్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉప కేంద్రాలకు మందులను ఏ విధంగా అందిస్తున్నారనే వివరాలను వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్సిడి కార్యక్రమంలో బీపీ,షుగర్ లాంటివి ఏ విధంగా స్క్రీనింగ్ చేస్తున్నారని, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు మందులను ఏ విధంగా అందుతున్నాయి అనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తొలగింపు ప్రతిపాదనలో ఉన్న ఆరోగ్య కేంద్రంలోని పేషంట్ వార్డ్, థియేటర్లను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలోని ల్యాబ్ ను పరిశీలించి నమూనాలను ఏ విధంగా సేకరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రమైన వాతావరణము ఉండాలని, నిరంతరం పరిశుభ్రతను పాటించాలన్నారు. అవసరమైన మందులు అన్ని ఫార్మసీలో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, యుపిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ భార్గవ్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**హనుమకొండ జులై23 (సాక్ష్యం న్యూస్ ) :** హసన్ పర్తి మండలం చింతగట్టు క్యాంపు సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ) పాఠశాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీకి సంబంధించిన పళ్ళు రికార్డులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యాలయానికి నిత్యావసర సరకుల సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు, ఇతర నిత్యావసర సరకులను తాజాగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. విద్యార్థినులకు తయారు చేసిన భోజన పదార్థాలను కలెక్టర్ పరిశీలించారు. డైనింగ్ హాలులో పాఠశాల విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. విద్యార్థినుల కోసం వండిన భోజనం బాగుందని మెచ్చుకున్నారు. అనంతరం విద్యాలయంలో ఆటలు ఆడుకోవడానికి స్పోర్ట్స్ మెటీరియల్ ఉందా అని, ఆటలు ఆడుతున్నారా అని కలెక్టర్ విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆరోగ్యానికి సంబంధించిన హెల్త్ రికార్డ్స్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి, పాఠశాల ప్రత్యేక అధికారి, ఉ పాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

– ఏబీవీపీ తెలంగాణ ప్రాంత హాస్టల్ కన్వీనర్ వేల్పుల రాజకుమార్



**నర్సంపేట జులై23 (సాక్ష్యం న్యూస్ ) :** నర్సంపేట పట్టణంలోని ఎస్ సి గురుకులం పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ తెలంగాణ ప్రాంత హాస్టల్ కన్వీనర్ వేల్పుల రాజకుమార్ డిమాండ్ చేశారు. ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ బానోత్ శ్రవణ్ అధ్యక్షతన నర్సంపేటలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని ఎస్ సి గురుకులంలో అసలు ఏం జరుగుతుంది అనేది ప్రశ్నార్థకంగా మారిందన్నారు. విద్యార్థుల హక్కులను ప్రిన్సిపాల్ చలపతి కాలరస్తున్నాడన్నారు. విద్యార్థులను తమ బందిఖానాలో బంధించినట్టుగా తమ సమస్యలను ఎవరికి చెప్పకూడదని విద్యార్థులను బెదిరిస్తున్నాడన్నారు. గురుకులంలోని విద్యార్థుల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చెయ్యగా మా ఇష్టం మేం విద్యార్థులతో మాట్లాడనివ్వం ,సమస్యలు ఏం లేవు,అంత నా ఇష్టం అన్నట్టుగా ప్రిన్సిపాల్ వైఖరి ఉందని విమర్శించారు. గురుకులంలో కేవలం తమకు అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే అనుమతులు ఇస్తూ విద్యార్థులను నిర్బంధిస్తున్నాడు అన్నారు. అదే విధంగా గురుకులంలో తన ఇష్టారాజ్యం అని అధికారులు నన్నేం ఏం చేయలేరని అనడం ఎంతవరకు సబబు అన్నారు. గురుకులంలోని సమస్యలు తమ దృష్టి కి వచ్చాయి అని ఈ సందర్భంగా విద్యార్థులతో సమస్యలు తెలుసుకుందామని వెళ్తే సమస్యలు చెప్పే విద్యార్థులను టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేయడం ప్రిన్సిపాల్ కు సరి కాదు అన్నారు. ఇష్టారాజ్యంగా గురుకులంలో విద్యార్థులపై పెత్తనం చేస్తున్న అధికారులు చోద్యం చూస్తున్నారని కనీసం గురుకులన్నీ పట్టించుకోవడమే మానేశారన్నారు. ఇకనైన అధికారులు వెంటనే స్పందించి ప్రిన్సిపాల్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వీనర్ బానోతు శ్రవణ్,సిద్దు, చరణ్ ,గణేష్ ,గౌతం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన అంటే ప్రజల వద్ద కే పాలన

– కాప్రా సర్కిల్ అధికారులతో అధికార పార్టీ అధ్యక్షులు కప్పర సాయి గౌడ్
– గ్రీన్ హిల్స్ కాలనీ పేస్ 2కి శాశ్వత పరిష్కారం చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్



**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 23** వరుసగా కురుస్తున్న లోతట్టు ప్రాంతాల ఇళ్ళలోకి నీరు వస్తున్న సమస్యలను కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పరా సాయి కిరణ్ గౌడ్ అధికారుల దృష్టకి తీసుకెళ్లారు. మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ అధికారులతో కలిసి కాలనీ లాల్లో సందర్శించారు. మంజూరైన పనులను తొందరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్లుకు కాప్రా కమిషనర్ జగన్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమం లో కాప్రా ఏసిపి కృష్ణ మోహన్, డి ఈ రూప, ఏఈ. స్రవంతి, జలమండలి మేనేజర్ సిరాజ్, కాలనీ అధ్యక్షులు విజయ్, అల్తాఫ్, మురళి కాలనీ వాసులు పాల్గొన్నారు.

## విశాఖతో నాకు మంచి అనుబంధం ఉంది

**నా వ్యాఖ్యలను కొందరు విమర్శిస్తున్నారు**
**వారంతా కూపస్థ మండూకాలు మాత్రమే**
**విశాఖలో హరిహరవీరమల్లు ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పవన్**

విశాఖపట్నం,జూలై23(సాక్ష్యం): తనకు విశాఖతో మంచి అనుబంధం ఉందని అగ్ర కథానాయకుడు, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. ఇదే విషయాన్ని చెబితే.. 'పవన్‌కల్యాణ్ ఎక్కడికి వెళ్తే అక్కడే పుట్టాను.. అక్కడే పెరిగాను అంటాడు' అంటూ కొందరు విమర్శిస్తుంటారని, అయితే వాళ్లంతా కూపస్థమండూకాలని, అంతకు మించి ఆలోచించలేరని చురకలంటించారు. తన పేరే పవన్ అన్న ఆయన.. అంతా ఉంటానని అన్నారు. పవన్‌కల్యాణ్ కీలక పాత్రలో నటించిన పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్ 'హరి హర వీరమల్లు' విశాఖలో ప్రీ-రిలీజ్ వేడుక జరిగింది. ఈ మూవీ జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. ఈ సందర్భంగా విశాఖతో నాకు మంచి అనుబంధం ఉంది. నటనలో ఓనమాలు ఇక్కడే దిద్దుకున్నా. నా గురువు సత్యానంద్ ఉత్తరాంధ్ర ఆటాపాట నా గుండెల్లో అణువణువునా నింపేశారు. ఆయన వద్ద నటన కాదు.. ధైర్యంగా ఎలా ఉండాలో నేర్చుకున్నా. ఆయన నాకు జీవిత పాఠాలు నేర్పారు. చిన్నప్పటి నుంచి నాకు కోరికలు ఉండేవి కావు. అన్యాయం జరిగితే ఎదురుదాడి చేయాలని అనిపించేది. సినిమాలు చేయాలని, డబ్బులు సంపాదించాలని ఎప్పుడూ అనుకోలేదు. ఒక అభిప్రాయాన్ని చెప్పాలనుకున్నప్పుడు ధైర్యంగా చెప్పాలని సత్యానంద్ నేర్పించారు. అన్నయ్య, వదినలు నన్ను నమ్మారు. వాళ్లే నాకు కనిపించే దైవాలు. నటన కన్నా కూడా నాకు సినిమా మేకింగ్‌పై ఆసక్తి ఏర్పడింది. నేను ఏ సినిమా చేసినా ఒక టెక్నీషియన్‌గా ఆలోచిస్తా. అందుకే నిజ జీవితంలో ఏం చేయగలనో అదే నా సినిమాల్లో చేస్తానని అన్నారు. మనం ఈ సినిమా గురించి మాట్లాడుకుంటున్నామంటే దర్శకుడు క్రిష్ కారణం. ఆయనే ఈ కథను తీర్చిదిద్దారు. అంతేకాదు, 20-30శాతం షూటింగ్ కూడా ఆయనే పూర్తి చేశారు. వ్యక్తిగత కారణాలతో ప్రాజెక్ట్ నుంచి తప్పుకొన్నా, జ్యోతికృష్ణ ఈ మూవీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. నేను చేయాల్సిన పని మాత్రమే చేస్తా. ఫలితం దేవుడికి వదిలేస్తా. గతంలో నియంతృత్వ పోకడలు కలిగిన వ్యక్తుల్ని ఎదుర్కొన్నామంటే అది మీరిచ్చిన ప్రోత్సహమే కారణం. ఫిల్మ్ మేకింగ్‌కు కుల, మతాలు లేవు. మేమంతా మీకు ఆనందం కలిగించడానికి ప్రయత్నం చేస్తాం. అలాంటి నేను ఈ సినిమా మేకింగ్ విషయంలో భయపడుతూ ఉండేవాడిని. ప్రేక్షకులను అలరిస్తుందా? అని అనుకునేవాడిని. కానీ, క్రిష్ టీజర్ విడుదల చేసి వాటిని పటాపంచలు చేశారని అన్నారు. ఆస్కార్ విన్నర్ ఎం.ఎం.కీరవాణి లేకపోతే, 'హరి హర వీరమల్లు' మూవీ లేదు. మేమెంత బాగా చేసినా, దానిని ముందుకు తీసుకెళ్లే నేపథ్య సంగీతం, పాటలు బాగోలేకపోతే మూవీ ఆకట్టు-కోదు. అకాడమీ అవార్డు విన్నర్ మనతో కలిసి ప్రచారం చేస్తున్నారంటే అది మన అదృష్టం. 'నాటు- నాటు-' యావత్ ప్రపంచాన్ని ఆకర్షించిందంటే, అందుకు చంద్రబోస్ సాహిత్యం, కీరవాణి సంగీతం కారణం. 'ఖుషి' తర్వాత ఈ సినిమా పూర్తిగా చూశా. సినిమా ఎంటర్-టైన్ చేస్తే చాలని చాలా మంది అనుకుంటారు. కానీ, నా సినిమాలు ఎంటర్-టైన్‌తో పాటు- ఎడ్యుకేట్ చేయాలి. ప్రజా కంటకుడైన ఔరంగజేబు తీసుకెళ్లిపోయిన కోహినూర్ వజ్రాన్ని తీసుకురావడమే ఈ కథ. సనాతన ధర్మం అంటే, ఏ మతానికీ వ్యతిరేకం కాదు. అందరినీ కలిపేదని అన్నారు. మన చరిత్రలో ఎంతో మంది గొప్పరాజులు ఉన్నా, మొఘలుల గురించి ఎక్కువగా చెప్పారు. బలమైన శరీరంతో పాటు-, మనసు కూడా ఉండాలి. అందుకే మార్షల్ ఆర్ట్స్‌ను నమ్ముతాను. ఈ సినిమా ఘన విజయం సాధించాలని దేవుడిని ప్రార్థిస్తున్నా. పబ్లిసిటీ- లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్లడం అలవా-టైపోయింది. నా మొదటి సినిమా నుంచి ఏదో ఆడియో విడుదల వేడుక తప్పితే, 'రండి నా సినిమా చూడండి' అని ఎప్పుడూ అడగలేదు. నాకు ఇవ్వటమే తెలుసు కానీ, నేను అడగక్కర్లేదు. మీరు అన్నీ ఇస్తారని నాకు తెలుసు' అని పవన్‌కల్యాణ్ అన్నారు. అందరి హీరోల్లాగే తన మూవీకి టికెట్ రేట్లు- పెంచుకునేందుకు అవకాశం ఇచ్చిన ఏపీ సీఎం చంద్రబాబు, ఈ మూవీ విజయం సాధించాలని పోస్ట్ చేసిన మంత్రి నారా లోకేశ్‌కు పవన్‌కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

## వైద్యారోగ్య శాఖ పరిధిలో సాధారణ బదిలీలు

అమరావతి,జూలై23(సాక్ష్యం): వైద్యారోగ్య శాఖ పరిధిలో జరిగే సాధారణ బదిలీల్లో వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు మినహాయింపులిచ్చే విషయంపై స్పష్టత ఇవ్వాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల సాధారణ బదిలీల ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో ఈ అంశంపై లెక్కలు తేల్చాలని ఆయన కోరారు. మంత్రిత్వ శాఖ పరిధిలో ఇటీవల చేపట్టిన సాధారణ బదిలీల్లో నియమాల మేరకు 7,100కి పైగా వివిధ స్థాయిల్లో వైద్యులు, అధికారులు, ఇతర సిబ్బంది బదిలీ అయ్యారు. బదిలీల ప్రక్రియలో భాగంగా 800కి పైగా సిబ్బంది వారివారి స్థానాల్లో కొనసాగారు. ఇందులో సింహ భాగంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు తమతమ స్థానాల్లో కొనసాగుతున్నారు. జిఎడి మార్గదర్శాల ప్రకారం గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఒకే చోట 9 సంవత్సరాలు కొనసాగవచ్చు. ఈ సాకుతో వారు ఒకే చోట సుదీర్ఘకాలంపాటు- కొనసాగడంపై పలు అభ్యంతరాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఈ విషయంపై అమలులో ఉన్న నియమాలు, మార్గదర్శకాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఇవి దుర్వినియోగం కాకుండా చూసేందుకు తగు ప్రతిపాదనలను రూపొందించాలని మంత్రి సత్యకుమార్ ఉన్నతాధికారుల్ని ఆదేశించారు. సాధారణ పాలనా శా(జిఎడి) గుర్తింపు పొందిన 6 ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సాధారణ బదిలీలనుంచి వివిధ స్థాయిల్లో మినహాయింపు పొందారు. కార్మిక చట్టాల పరిధిలో పనిచేసే కొన్ని ట్రేడ్ యూనియన్లు కోర్టు ద్వారా తమ ప్రతినిధులకు మినహాయింపు పొందాయి. వీరికి మినహాయింపు అర్హత లేదని ఒక వాదన ఉంది. వైద్యారోగ్య శాఖ పరిధిలో జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి కార్యాలయాల్లో వేలాది మంది రెగ్యులర్ సిబ్బంది పనిచేస్తారు. ఈ మూడు స్థాయిల్లో పలు సంఘాల ప్రతినిధులకు మినహాయింపు ఇవ్వాల్సిన పరిస్థితి ఎదురవడంతో ఇతర సిబ్బంది నుండి తీవ్ర అభ్యంతరాలు వెల్లడైయ్యాయి. గుర్తింపు పొందిన సంఘాల ప్రతినిధులకు 9 సంవత్సరాల మినహాయింపును ఇచ్చే విషయంలో వివిధ రకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఈ మినహాయింపును ఒకే విడతలో ఇవ్వాలా, వేరువేరు కాలాల్లో అన్వయించాలా అన్న అంశంపై స్పష్టత కొరవడడంతో...దీన్ని ఆసరాగా తీసుకొని కొందరు ప్రతినిధులు 15-20 సంవత్సరాల పాటు- ఒకే చోట విధులు నిర్వహిస్తున్నారు. తదుపరి సాధారణ బదిలీల్లో ఈ విషయంపై స్పష్టమైన విధానాన్ని అవలంబించడానికి తగు ప్రతిపాదనల్ని రూపొందించాలని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సూచించారు.

# ఎడారిలో ఒయాసిస్సు..దుబాయ్ అభివృద్ధి

- అక్కడి అభివృద్ధిలో భారతీయు పాత్ర
- 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు
- పెట్టుబడులకు అనుకూలంగా ఆంధ్రప్రదేశ్
- ఆన్‌లైన్‌లోనే ఏకకాలంలో అనుమతుల ప్రక్రియ
- ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సులో సీఎం చంద్రబాబు

విజయవాడ,జూలై23(సాక్ష్యం): సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారిందని తెలిపారు. ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని కొనియాడారు. సరికొత్త ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని నొక్కిచెప్పారు. వికసిత్ భారత్‌తో 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని వ్యాఖ్యానించారు. ఏపీలో 2026 జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు- చేస్తామని ప్రకటించారు. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం హర్షణీయమని అన్నారు. ఇదే సందర్భంలో దుబాయ్‌ను చూస్తుంటే తనకు అసూయ వేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని, పట్టుదలకు అది నిదర్శనంగా నిలిచిందని అన్నారు. విజయవాడలో నిర్వహించిన ఇన్వెస్టోపియా గ్లోబల్ ఏపీ సదస్సుకు సీఎం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయి. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం ఉండటం సంతోషకరం




అన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యం. నూతనంగా ఆలోచించడం వల్లే కొత్త ఆవిష్కరణలు పుట్టు-కొస్తున్నాయి. యూఏఈతో భారత్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి.ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో భారత్‌కు అపార అవకాశాలు వచ్చాయి. ఉమ్మడి ఏపీలో విజన్ 2020 రూపొందించి రాష్ట్రాభివృద్ధి మెరుగుపరిచాం. రాష్ట్రంలో 2026 జనవరి నాటికి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు- చేస్తాం. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 575 సేవలు అందిస్తున్నాం. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉండదన్నారు. ఆగస్టు 15 నాటికి అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి తీసుకొస్తున్నాం. మెరుగైన సాంకేతికతతో అద్భుతాలు సృష్టించే కాలమిది. ఆరోగ్యం, సంపద, సంతోషకర సమాజ స్థాపనే మా లక్ష్యం. ప్రభుత్వం, ప్రైవేటు-భాగస్వామ్యంతో రహదారుల వంటి అన్ని పనులు చేస్తున్నాం అని తెలిపారు. కొత్తగా పీ4 విధానం తీసుకొస్తున్నాం.. పబ్లిక్, ప్రైవేటు-, పీపుల్ పార్టనర్‌షిప్. లులు మాల్ అంతర్జాతీయంగా రిటైల్ కేంద్రాలు నిర్వహిస్తోంది. దావోస్‌లో నాలుగైదు సార్లు లులు మాల్ ప్రతినిధులను కలిసి ఏపీలో పెట్ట-బడులు పెట్టాలని కోరాం. విజయవాడ, విశాఖలో లులు మాల్స్ ఏర్పాటుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. భవిష్యత్ అంతా గ్రీన్ ఎనర్జీదే. గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా ఎగుమతులకు విశాఖ, కాకినాడకు విస్తృత అవకాశాలు ఉన్నాయి. మొట్ట మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీనే. గ్రీన్ ఎనర్జీలో ఆకాశమే హద్దుగా అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే గూగుల్ విశాఖలో అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయనుందని వివరించారు. ఆరోగ్య రంగంలోనూ బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో పనిచేస్తున్నాం. సుందరమైన హరిత నగరంగా అమరావతిని నిర్మిస్తాం. ఈ ఏడాది 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షిస్తాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం మార్చుకున్నాం. రాష్ట్రంలో మౌలిక వసతులకు ఎలాంటి కొరత లేదు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, మౌలిక సదుపాయాలు ఉన్నాయి. నీటి వనరుల పరంగా, వ్యవసాయ రంగంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని సీఎం వివరించారు. నేను జనవరిలో అబ్దులా బిన్‌ను కలిశాను.. అప్పుడు ముందు ఏపీకి రావాలని కోరాను. ఏపీ గురించి మీకు అప్పుడే అర్థం అవుతుందని చెప్పాను. ఇచ్చిన మాట ప్రకారం ఆయన ముందు ఆంధ్రప్రదేశ్‌కే వచ్చారు. యూఏఈని ఓ దేశంగా చూస్తే ప్రతి దేశానికి కొంత అడ్వంటేజ్ ఉంటుంది. దుబాయ్ ప్రాంతంలో 50 డిగ్రీల టెంపరేచర్, ఎడారి ఉన్నా ఆ ప్రాంతాన్ని వారు స్వర్గంలా మార్చారు. అక్కడి అభివృద్ధిని చూశానని.. వారు ఇంటర్నెట్ సిటీకి రూపకల్పన చేస్తే.. నేను హైటెక్ సిటీ ఏర్పాటు- చేశా. 2021లో మనం కరోనా వల్ల భయపడ్డాం.. ఆ సమయంలో యూఏఈ ఇస్టోపియాను తీసుకువచ్చారు. డిఫరెంట్‌గా ఆలోచిస్తే మనం ఉన్నత శిఖరాలకు చేరుకుంటాం. ఇండియాను ఎవ్వరూ వ్యాపార పరంగా విస్మరించలేరు. డెమోగ్రఫిక్, డివిడెంట్ కేవలం ఇండియాకు మాత్రమే ఉంది. చాలా దేశాలు వయస్సు సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయి. ఇండియాలో సరైన సమయంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉన్నారు' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. '2024 నుంచి 2025లో వంద బిలియన్ యూఎస్ డాలర్ల వ్యాపారం యూఏఈకి ఇండియాకు మధ్య జరిగింది. గత పదేళ్లగా 11వ స్థానం నుంచి నాల్గో స్థానానికి ఇండియా చేరుకుంది. 2047కి ఇండియా ప్రపంచంలోనే నెంబర్ వన్ అవుతుంది. ఆదిశగా మేము ప్రయత్నం చేస్తున్నాం. జనవరి 1వ తేదీ నాటికి మొదటి క్వాంటం కంప్యూటింగ్ ఏపీ నుంచి పనిచేస్తుంది. మీరు ఇండియాలో పెట్టు-బడులు పెడితే అన్ని అనుమతులు ఆన్‌లైన్ ద్వారా ఇస్తాం. మీరు ఏ ప్రభుత్వ ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం లేదు. మా హ్యాండ్ హోల్డింగ్ ఉంటుంది. దుబాయ్, యూఏఈ ప్రభుత్వాలు ఈ విషయంలో చాలా బాగా పనిచేశాయి. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మా నినాదం.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ నినాదం. ఏపీకి యూనిక్ అడ్వాంటేజ్‌లు ఉన్నాయి. 1000 కిలోమీటర్లు తీరప్రాంతం ఉంది. ఉత్తర, దక్షిణ భారత దేశాలను రైల్వే ద్వారా కలిపేది విజయవాడ మాత్రమే. ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు మన పోర్టుల ద్వారా కనెక్ట్ కావాలని అనుకుంటు-న్నాయి. ఏ ఇతర రాష్ట్రాలు పెట్టు-బడిదారులకు ఇంత బలాన్ని ఇవ్వలేదు. సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ, పోర్టులు ఉండటం అమ్మోనియా, గ్రీన్ ఎనర్జీలకు ఎంతో కీలకం అవుతాయి. మొదటి హైడ్రోజన్ వ్యాలీ ఏపీ నుంచి వస్తుంది. పాపికొండలు, అరకు వ్యాలీ, లంబసింగి లాంటి ప్రాంతాలు మదనపల్లి, అనేక దేవాలయాలు రాష్ట్రంలో ఉన్నాయి. త్వరలోనే విజయవాడ నుంచి మక్కా వరకూ నేరుగా విమానం పంపుతాం. కమర్షియల్, హాస్పిటాలిటీ-, టూరిజంలలో అనేక ఉపయోగాలు ఉన్నాయి. త్వరలోనే విశాఖకు గూగుల్ వస్తుందని.. ప్రపంచంలోనే అతిపెద్ద డేటాసెంటర్ పెడుతోంది' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సదస్సుకు పలు దేశాల ప్రతినిధులు హాజరై పెట్టుబడి అవకాశాలు, ఆర్థికాభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు విజయవాడలో సమ్మిట్ నిర్వహించారు. యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. భారత్ - యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై చర్చించారు. పెట్టుబడులకు ముఖద్వారం ఏపీ అనే అంశంపై సీఎం మాట్లాడారు. సమావేశంలో ఇన్వెస్టోపియా సీఈఓ డాక్టర్ జీన్ ఫేర్స్, సీఐఐ వైస్ ప్రెసిడెంట్, భారత్ బయోటెక్ ఎండీ డాక్టర్ సుచిత్ర కె.ఎల్ల, పాల్గొన్నారు.

# ప్రతిష్ఠాత్మక సంస్థల పెట్టుబడులు

- పెట్టుబడులపై మరో ముందుడు
- విశాఖలో నాలుగు సంస్థల ఏర్పాటుకు అంగీకారం
- సిఎం చంద్రబాబు సమక్షంలో 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం
- భవిష్యత్ పెట్టుబడులకు అనుగుణంగా విశాఖ మాస్టర్ ప్లాన్

అమరావతి,జూలై23(సాక్ష్యం): ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. 20 లక్షల ఉద్యోగాల కల్పనపై మంత్రివర్గ ఉప సంఘం చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్... మంత్రివర్గ సహచరులతో కలిసి పెట్టుబడుల కోసం చేస్తున్న ప్రయత్నాలు కార్యరూపం దాల్చుతున్నాయి. ఈ క్రమంలో ప్రతిష్ఠాత్మత సంస్థలను రాష్ట్రానికి రప్పించడంలో మరో అడుగు ముందుకు పడింది. కొత్తగా మరో 4 కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ప్రతిష్ఠాత్మక సంస్థలైన సిఫీ, సత్వా, బివిఎం, ఎఎన్ఎస్ఆర్ సంస్థలు రూ.20,216 కోట్ల పెట్టుబడులకు ముందుకు రాగా... ముఖ్యమంత్రి అధ్యక్షతన సచివాలయంలో బుధవారం జరిగిన 9వ ఎస్ఐపిబి సమావేశం ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సందర్భంగా 20 లక్షల ఉద్యోగాల కల్పన సబ్ కమిటీకి చైర్మన్‌గా ఉన్న నారా లోకేష్ ... సమావేశంలో ఆయా పెట్టుబడులు గురించి వివరించారు. ప్రతిష్ఠాత్మక సంస్థల రాకతో విశాఖ ఖ్యాతి మరింతగా పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ పెట్టుబడులపై ఆయా సంస్థలతో జరిపిన చర్చలు, వాటి స్థితిగతులు, బలాబలాలు వెల్లడించారు.





అనంతరం సిఎం మాట్లాడుతూ... భవిష్యత్ పెట్టుబడులకు, అవసరాలకు తగ్గట్లుగా విశాఖ మాస్టర్ ప్లాన్ ఉండాలని అన్నారు. విశాఖలో భూమి లభ్యత తక్కువగా ఉందని... ఇప్పటికే ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ సహా అనేక సంస్థలకు భూములు ఇస్తున్నామని చెప్పారు. ఈక్రమంలో విశాఖకు వచ్చే సంస్థలకు అనువైన భూమిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. మౌలిక వసతుల సమస్యలు రాకుండా ప్రణాళికలు అమలు చేయాలని సిఎం ఆదేశించారు. పూణె, బెంగుళూరు వంటి పట్టణాల్లో ట్రాఫిక్, మౌలిక సదుపాయాల సమస్యలను ఈ సందర్భంగా అధికారులు ప్రస్తావించగా... అటు-వంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. విమానాశ్రయం-రైలు కనెక్టవిటీ-, హైవే రోడ్లు, మెట్రో వంటి వాటిపై ముందస్తు ప్రణాళికలతో అధికారులు పనిచేయాలన్నారు. పూణె, బెంగుళూరు వంటి చోట్ల నేడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మన దగ్గర తలెత్తకుండా చూడాలన్నారు. కంపెనీలను ఏర్పాటు- చేయడంతో పాటు- సామాన్య ప్రజలు ఆయా ప్రాంతాల్లో నివసించడానికి అవసరమైన ఎకో సిస్టం కూడా ఉండాలనే విషయాన్ని గుర్తుపెట్టుకుని ప్రణాళికలు అమలు చేయాలని సిఎం అన్నారు. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 200 మందికి ఉపాధి లభించనుంది. రెండవదశలో రూ.15,000 కోట్ల పెట్టు-బడులు... 400 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,500 కోట్ల పెట్టుబడులు పెడుతుండగా, 25,000 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ విశాఖపట్నం-ఎండాడలో రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 15,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమి-టె-డ్ విశాఖపట్నం-మధురవాడలో రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చింది. తద్వారా 10,000 ఉద్యోగావకాశాలు వస్తాయి. సిఫీ -టెక్నాలజీస్ ప్రముఖ ఐటీ- కంపెనీలలో ఒకటి. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ -టెక్నాలజీకి సంబంధించి సొల్యూషన్స్, సర్వీసెస్ ప్రొవైడర్‌గా పనిచేస్తుంది. సిఫీ -టె-క్నాలజీస్ లిమి-టె-డ్ రూ.3,621 కోట్ల టర్నోవర్, సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమి-టె-డ్ రూ.1,114 కోట్ల టర్నోవర్ కలిగివుంది. రెండు ప్రాజెక్టులుగా వివిధ దశల్లో ఏపీలో తమ సంస్థను ఏర్పాటు- చేయనుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది. సత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ రెసిడెన్షియల్, కమర్షియల్ ఐటీ-, ఐటీ-ఈఎస్ పార్కులకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడంలో అనుభవం ఉంది. ప్రస్తుతం 8 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న సత్వా... 80 మిలియన్ చదరపు అడుగుల మేర కార్యాలయ సముదాయాలను నిర్మిస్తోంది. కపిల్ గ్రూపునకు చెందిన బీవీఎం ఎనర్జీ, రెసిడెన్సీ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ విశాఖలో మినీ స్మార్ట్ టెక్ సిటీ ఏర్పాటు- చేయనుంది. గ్రేడ్ ఏ ప్లస్ ఆఫీస్ స్పేస్, కోవర్కింగ్ స్పేస్, ఎంప్లాయీ రెసిడెన్సెస్ వంటివి ఏర్పాటు- చేయనుంది. కపిల్ గ్రూపు సంస్థకు గతంలో ఫైనాన్సియల్ సర్వీసెస్, స్టార్ హోటల్స్, ఐటీ- పార్క్ నిర్మాణంలో అనుభవం ఉంది. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమి-టె-డ్ సంస్థ డిజైనింగ్, ఎస్టాబ్లిషింగ్, జీసీసీ ఆపరేటింగ్‌లో మార్కెట్ లీడర్‌గా ఉంది. ఇండియాతో సహా పోలాండ్, యూఏఈలో కూడా కార్యకలాపాలు సాగిస్తోంది. లక్షా 50 వేల మంది ఉద్యోగులతో ఉన్న 12 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ సముదాయం కలిగిఉంది. కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 113 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఇందులో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగంలో 11, ఐటీ-లో 11, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు చెందిన పెట్టు-బడులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,94,454 కోట్ల విలువైన పెట్టు-బడులు వస్తున్నాయి. అలాగే 5,56,568 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయి.

# ఏఐ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ

- దీంతో బీసీ హాస్టళ్లలో జవాబుదారీతనం
- త్వరలోనే యాప్ రూపొందిస్తాం
- అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలి
- ఫేస్ రికగ్నేషన్ ద్వారా విద్యార్థుల హాజరు
- సంక్షేమశాఖ అధికారులతో మంత్రి సవిత సమీక్ష

విజయవాడ,జూలై23(సాక్ష్యం): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బీసీ హాస్టళ్ల పర్యవేక్షణ చేపట్టనున్నామని, త్వరలోనే దీనికి సంబంధించిన యాప్ రూపొందించనున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏఐతో బీసీ హాస్టళ్ల జవాబుదారీతనం మరింత పెరగనున్నట్లు- వెల్లడించారు. వచ్చే నెల 30లోగా హాస్టళ్లకు మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఆదరణ 3.0 ద్వారా కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు- హోటల్ లో బుధవారం ఆయా జిల్లాల బీసీ సంక్షేమ శాఖాధికారులు, డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ముందుగా బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్ల నిర్వహణ తీరుతెన్నులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ వివరించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, బీసీ హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు పూర్తి చేయాలని స్పష్టంచేశారు. ముఖ ఆధారిత గుర్తింపు ద్వారా విద్యార్థుల హాజరులో ఆటంకాలు ఏర్పడితే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి సమస్య పరిష్కారించు కోవాలన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా నిర్దేశిరచిన లక్ష్యం మేర అడ్మిషన్లు పూర్తి చేయాలని మంత్రి సవిత స్పష్టంచేశారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగానే గతం ప్రభుత్వం పెట్టిన డైట్ బిల్లుల బకాయిలు చెల్లించడమే కాకుండా, ఎప్పటికప్పుడు డైట్ బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. హాస్టళ్లలో రాత్రి సమయాల్లో హెచ్ డబ్ల్యూవోలు ఉండాలని స్పష్టంచేశారు. హాస్టళ్ల పనితీరు మరింత మెరుగుపడాలంటే నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు. మంత్రిగా తాను అన్ని జిల్లాల్లో ఉన్న బీసీ హాస్టళ్లను, ఎంజేపీ




స్కూళ్లను ఎప్పకటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నట్లు- వివరించారు. డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు తరుచూ హాస్టళ్లను సందర్శించాలని, వీలైతే రాత్రి బస కూడా చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి టూర్ డైరీ రూపొందించాలని, ఆ డైరీని ప్రతి నెలా అయిదో తేదీలోగా రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని తెలిపారు. హెచ్ డబ్ల్యూఎస్ లు రాత్రి సమయాల్లో హాస్టళ్లలో తప్పనిసరిగా బస చేయాల్సిందేనని మంత్రి సవిత స్పష్టంచేశారు. విద్యార్థులను బాధ్యతతో సొంత బిడ్డల మాదిరిగా చూసుకోవాలన్నారు. సన్న బియ్యం భోజనంతో విద్యార్థుల ఆనందంగా కడుపు నింపుకుంటు-న్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ హాస్టళ్లలో మరమ్మతులు చేపట్టామని మంత్రి సవిత వెల్లడించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.13 కోట్లు వెచ్చించిందని అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నిధులతో పలు హాస్టళ్లలో మరుగుదొడ్లు నిర్మిస్తున్నా మన్నారు. ఈ పనులు ఆగస్టు 30వ తేదీ నాటికి పూర్తి చేయాలన్ని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు బిల్లులు అందజేయాలని, దీనివల్ల నిధులు త్వరితగతిన మంజూరు చేయడానికి అవకాశం కలుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలో ఆర్వో ఎ÷-లాంట్లు-, సీసీ కెమెరాలు ఏర్పాటు- చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని, హాస్టళ్ల జవాబుదారీ తనం మరింత పెంచేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)ను వినియోగించనున్నట్లు- మంత్రి సవిత తెలిపారు. ఏఐ ద్వారా మెనూ అమలు, పరిశుభ్రత పర్యవేక్షణ, విద్యార్థులు, సిబ్బంది హాజరు వంటి అంశాలను పర్యవేక్షించనున్నట్లు- తెలిపారు. ఏఐతో హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు- భద్రతతో కూడిన విద్య అందించనున్నట్లు- మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు స్ఫూర్తితో బీసీ హాస్టళ్ల అభివృద్ధికి పీ4 మోడల్ అమలు చేయనున్నట్లు- మంత్రి సవిత తెలిపారు. మార్గదర్శకులను గుర్తించి, బీసీ హాస్టళ్లను దత్తత ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. హాస్టళ్లలో అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించడంతో పాటు- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి తమవంతు సాయంగా ముందుకొచ్చే దాతలను గుర్తించాలని మంత్రి సవిత సూచించారు. దాతల ద్వారా సీఎస్ఆర్ నిధులు సేకరించాలన్నారు. బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవాలని డీబీసీడబ్ల్యూఈవోలను, ఏబీసీడబ్ల్యూఈవోలను మంత్రి సవిత ఆదేశించారు. కుల వృత్తుదారులకు ఆధునిక పరికరాల అందజేసి, వారి పెంచడానికి సీఎం చంద్రబాబు నాయుడు ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టారని మంత్రి సవిత తెలిపారు. లబ్ధిదారుల అవసరాలకు అనుగుణంగా ఆధునిక పరికరాలను ఇవ్వడానికి కూటమి ప్రభుత్వం రూ.1000 కోట్లు మంజూరు చేసిందన్నారు. మహిళలకు అందజేస్తున్న ఉచిత కుట్టు- శిక్షణ విజయవంతం కావడంపై మంత్రి సవిత సంతృప్తి వ్యక్తంచేశారు. త్వరలోనే మహిళలకు కుట్టు- మిషన్లు అందజేయబోతున్నామన్నారు. కేవలం కుట్టు-మిషన్లు ఇవ్వడంతోనే సరిపెట్టకుండా, వారు తయారు చేసే దుస్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని బీసీ కార్పొరేషన్ అధికారులను మంత్రి సవిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, ఎంజేపీ స్కూళ్ల కార్యదర్శి మాధవీలత, 26 జిల్లాలకు చెందిన డీబీసీడబ్ల్యూఈవోలు, ఏబీసీడబ్ల్యూఈవోలు, ఎంజేపీ స్కూళ్ల కన్వీనర్లు, బీసీ కార్పొరేషన్ ఈడీలు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తులపై స్పష్టత కోరిన ఎంపీ డాక్టర్ కావ్య



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల్లో బొగ్గు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై స్పష్టత కోరుతూ లోక్‌సభలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ప్రశ్నించారు. లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా, సింగరేణి బొగ్గు గనుల కంపెనీ లిమిటెడ్ బొగ్గు విక్రయ విధానాలను వివరించిన కేంద్ర మంత్రి, సంస్థ అనుసరిస్తున్న విధానాలు పారదర్శకతను పెంపొందించడమే కాకుండా, తెలంగాణ పరిశ్రమల అభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. శక్తి విధానం (2017, 2025లో నవీకరణ), నాన్-రెగ్యులేటెడ్ సెక్టార్ లింకేజ్ వేలం విధానం (2016, 2020లో మార్పు), న్యూ కోల్ డిస్ట్రిబ్యూషన్ పాలసీ (2007, 2022 వరకు సవరింపు), బ్రిడ్జ్ లింకేజ్ పాలసీ (2016) వంటి కేంద్ర బొగ్గు శాఖ విధానాల ప్రకారం సింగరేణి బొగ్గు గనుల కంపెనీ లిమిటెడ్ తన బొగ్గు సరఫరాను నిర్వర్తిస్తోందని మంత్రి వివరించారు. ఈ విధానాల అమలుతో పారదర్శకత, సమాన అవకాశాలు, పరిశ్రమలకు మద్దతు, ఉపాధి అవకాశాల పెరుగుదల, అలాగే రాయల్టీ మరియు పన్నుల రూపంలో రాష్ట్రానికి భారీ ఆదాయం లభిస్తోందన్నారు. ఇది తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. 2025లో సవరించిన శక్తి విధానం ఆధారంగా పవర్ రంగానికి కొత్త బొగ్గు లింకేజీలు మంజూరు చేయడమవుతోందని ఆయన తెలిపారు. ఈ విధానాల వల్ల తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలకు స్థిరమైన బొగ్గు సరఫరా లభించడంతో పాటు పోటీతత్వ ధరల ద్వారా వ్యాపార వ్యయాలు తగ్గుతుండటంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెరుగుతున్నాయని తెలిపారు.

## దాతల సహకారంతో విద్యార్థులకు భోజనం ప్లేట్స్ అందుచేత

– సదాశివపేట మండలం ఎన్ శంకర్ మండల విద్యాధికారి







**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని బుధవారం రోజునప్రాథమిక పాఠశాలలు నాగ్సాన్ పల్లి, పెద్దాపూర్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలో గల విద్యార్థులందరికీ భోజనం చేయుట గురించి సి.కుమార్ గౌడ్(భవానీ నర్సరీ),బి.శ్రీనివాస్ మరియు ఇ.నరేష్ లు ప్లేట్స్ ను అందించడం జరిగిందని, ఈ సహకారం అందించిన దాతలకు పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. నాగ్సాన్ పల్లి మరియు పెద్దాపూర్ పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా కొన్ని మొక్కలను నాటడం జరిగిందని, వీటిని సంరక్షించే బాధ్యత ప్రతి విద్యార్థికి చూసుకోవాలని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్.ఎం వినయకుమార్, పాఠశాలల హెచ్.ఎంలు క్రిష్ణయ్య,గోపినాయక్, రాంరెడ్డి,సిఆర్పి రాజేశ్వర్ మరియు టీచర్స్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ సికింద్రాబాద్ బెంచ్
### గౌరవ మెంబర్ (టెక్నికల్)గా బాధ్యతలు స్వీకరించిన జి జాన్ ప్రసాద్



**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 23** జి. జాన్ ప్రసాద్ సికింద్రాబాద్ బెంచ్ రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ మెంబర్ గా (టెక్నికల్) బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన 1986 బ్యాచ్ ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐ.ఆర్.టి.ఎస్) కు చెందినవారు. ఈ నియామకానికి ముందు,జి. జాన్ ప్రసాద్ 2023 ఏప్రిల్ 06 నుండి అమరావతి బెంచ్‌లోని రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్‌లో గౌరవ మెంబర్ గా (టెక్నికల్) భాధ్యతలను నిర్వహించారు. గతంలో జి. జాన్ ప్రసాద్ భారతీయ రైల్వేలలోని వివిధ జోన్‌ల ఆపరేషన్స్, వాణిజ్య విభాగాలలో అనేక ముఖ్యమైన ఎగ్జిక్యూటివ్ మరియు మేనేజిరియల్ పదవులను నిర్వహించారు. ఆయన నిర్వహించిన పదవులలో దక్షిణ మధ్య రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ (పి. సి. సి. ఎం) , నైరుతి రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ ఆపరేషన్స్ మేనేజర్ (పి.సి.ఓ.ఎం ) మరియు దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ డివిజన్లలో అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్‌గా భాధ్యతలను నిర్వహించారు. ఆయన చెన్నైలోని సదరన్ రీజియన్ కి సి.ఓ.ఎన్.సి.ఓ. ఆర్. (కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) చీఫ్ జనరల్ మేనేజర్‌గా కూడా పనిచేశారు. జి. జాన్ ప్రసాద్ రైల్వేలలో వాణిజ్య, ఆపరేషన్ మరియు క్లెయిమ్‌ల పరిష్కారాలలో అనుభవాన్ని కలిగి ఉన్నారు. దక్షిణ మధ్య రైల్వేలో పి.సి.సి ఎం గా వారు పనిచేసిన కాలంలో దక్షిణ మధ్య రైల్వేలో మొబైల్ యాప్ ద్వారా అన్‌రిజర్వ్డ్ టికెటింగ్ వ్యవస్థ యొక్క డిజిటలైజేషన్ ప్రవేశపెట్టడానికి ఆయన అపారమైన కృషి చేశారు. జి. జాన్ ప్రసాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ నుండి పొలిటికల్ సైన్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. ఇంకా, ఆయన జర్మనీలో ఒక సంవత్సరం ఆపరేషనల్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ మరియు బెల్జియంలోని ఆంట్వెర్ప్‌లో స్వల్పకాలిక మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ మాడ్యూల్‌ను పూర్తి చేశారు.

## ఓయూ ఇంటెలిజెన్స్ ఇన్స్పెక్టర్
## రంగినేని రాజేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో మృతి

**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 23...** ఉస్మానియా యూనివర్సిటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్(ఇంటెలిజెన్స్ )గా పనిచేస్తున్న రంగినేని రాజేశ్వర్ రావు రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆదివారం ఆయన తార్నాక లో తన బైక్ పై వెళుతుండగా అకస్మాత్తుగా బైక్ స్కిడ్ అయ్యి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయనకు గాయాలయ్యాయి. దీంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. ఎప్పుడూ నవ్వుతో, అందరితో స్నేహపూర్వకంగా మెలిగే వారి స్వభావం అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వారు అందించిన సేవలు అపూర్వమైనవి.



## మహాలక్ష్మి పథకంతో మహిళల్లో సాధికారత

– రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ – వరంగల్ ఆర్టీసీ బస్ స్టేషన్‌లో ఘనంగా జరిగిన మహాలక్ష్మి సంబరాలు







**వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** మహాలక్ష్మి పథకంతో మహిళలకు సాధికారతచేకూరుతున్నదని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణం చేసి 6680 కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా వరంగల్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో నిర్వహించిన సంబరాల్లో మంత్రి కొండ సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై, నగరమేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సిడబ్ల్యుఎంసీ కమిషనర్ చాహత్ భాజ్పాయిలతో కలిసి కేక్ కట్ చేశారు. మహాలక్ష్మి తో మహిళా సాధికారతపై విద్యార్థులకు, మహిళలకు నిర్వహించిన వ్యాసరచన, రంగోలి పోటీలలోగెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బస్ స్టేషన్ లో మహిళా స్వయం సహాయక సంఘాలచే ఏర్పాటుచేసిన వివిధ రకాల ఉత్పత్తుల స్టాల్స్ ను మంత్రి, మేయర్, కలెక్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి కొండ సురేఖ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకంతో ప్రతి మహిళ ముఖంలో చిరునవ్వు కనబడుతోందని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల మహిళలకు అసలైన గౌరవం దక్కుతున్నదన్నారు. మహాలక్ష్మి పథకాన్ని ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇప్పటివరకు 15.43 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించడం ద్వారా 690 కోట్ల రూపాయలు ఆదా చేసుకోగా, వరంగల్ జిల్లాలో 4.54 కోట్ల మహిళలు ఉచితంగా ప్రయాణం చేసి సుమారు190 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని మంత్రి తెలిపారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఈ సందర్భంగా సెర్ప్ ఆధ్వర్యంలో ఆర్టీసీ లో అద్దెపై నిర్వహించుటకు మహిళా సంఘాలకు బస్సు తాళాలు మంత్రి అందజేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఐదు మహిళా సంఘాలకు ఐదు ఆర్టీసీ బస్సులను అద్దెపై నిర్వహించుటకు త్వరలో అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్లలో మహిళా సంఘాల ద్వారా తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుటకు స్టాల్స్ కేటాయించాలని అధికారులను సూచించారు.ఉచిత బస్సు ప్రయాణం వల్ల దేవదాయ శాఖకు అదనంగా 176 కోట్ల రూపాయల ఆదాయం సమకూరిందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళల స్వాలంబనే ధ్యేయంగా ముందుకెళ్తున్నట్లు తెలిపారు. జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో నైపుణ్య కేంద్రాలను ఏర్పాటుచేసి మహిళలకు శిక్షణ ఇప్పించి కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్లో ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక పురోభివృద్ధి సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, స్థానిక కార్పొరేటర్ అనిల్, డి ఆర్ డి ఓ కౌసల్యా దేవి, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ ఎం భాను కిరణ్, డిపో మేనేజర్, ధరమ్ సింగ్, తహసిల్దార్ ఇక్బాల్ మెప్మా డి ఎం సి రేణుక, టీఎంసీ రమేష్, సంబంధిత శాఖల అధికారులు, మహిళలు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా లేదని భయాందోళనకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు
### శివ్వంపేట పీఏసీఎస్‌లో యూరియా నిల్వల తనిఖీ – నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** ఇతర జిల్లాలతో పోల్చితే మన జిల్లాలో యూరియా కొరత లేదని రైతుల పంటలకు సరిపడే యూరియా ఉందని, ఎవరైనా కావాలని యూరియా లేదని రైతులను భయం చేస్తే కఠిన చర్యలుతప్పవని నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి , శివంపేట ఎమ్మార్వో కమలాద్రి చారిఅన్నారు. బుధవారం రోజు శివ్వంపేట పీఏసీఎస్ బ్యాంకు గోదాములో ఉన్న యూరియా నిల్వలను నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, పలు సూచనలు చేశారు . అన్ని ఫర్టిలైజర్ దుకాణాలలో ఎరువులకు సంబందించిన స్టాక్ వివరాలు తప్పకుండ ఉండాలని, ఎన్ని బ్యాగులు యూరియా ప్రస్తుతం దుకాణంలో ఉన్నాయో వివరాలు తెల్పేలా బోర్డులు ఏర్పాటు చేయించాలని ఆయన ఆదేశించారు.ఫర్టిలైజర్ దుకాణాలను ప్రతి రోజు తనిఖీ చేయాలని మండల వ్యవసాయశాఖ అధికారులను నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ రెడ్డి ఆదేశించారు. యూరియా వివరాలను రెవిన్యూ అధికారులు తప్పకుండ తనిఖీ చేస్తారని, పోలీస్ అధికారులు కూడ విస్తృతంగా యూరియా తనిఖీలు చేపడతారని ఆయన వివరించారు.రైతులకు యూరియాను విక్రయించకుండా కంపెనీలకు, డీజిల్ తయారీదారులకు అమ్మితే డీలర్లపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.ఫర్టిలైజర్ దుకాణాల ద్వారా ఇదివరకు రైతులకు అమ్మిన యూరియా వివరాలను వ్యవసాయ అధికారులు సేకరించి, గ్రామాలకు వెళ్లి రైతులు వేసిన పంట వివరాలు, యూరియా తీసుకున్నది.. వాడుకున్నది నిజమేనానని దర్యాప్తు చేయాలని ఆయన ఆదేశించారు.రైతుల పేర్లు చెప్పి ఇతరులకు యూరియాను అమ్మితే డీలర్ షిప్ లు రద్దు చేస్తామని, అన్ని షాపులలో యూరియా కొరత లేకుండా చూడాలని ఆయన ఆదేశించారు.యూరియా కోసం జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని, బస్సులు, బహిరంగ ప్రదేశాలలో టోల్ ఫ్రీ నెంబర్ వివరాలు అందుబాటులో ఉంచుతామని ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో శివంపేట ఎమ్మార్వో కమలాద్రి చారి, పీఏసీఎస్ సీఈఓ మధు , ఏఓ లావణ్య, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## " సత్రాల వలె " ఎర్రగొండపాలెం బీసీ బాలురు వసతి గృహం..?

- హాస్టల్లో అన్నం కలెక్టర్‌ను చేయమంటున్న " హాస్టల్ సిబ్బంది "
- హాస్టల్ విద్యార్థుల పై వాచ్మెన్ వాతలు పడేలా దాడులు..?
- హాస్టల్‌లో " సంగాటి అన్నం " మాకొద్దు బాబు.. అంటున్న విద్యార్థులు..?
- ఎర్రగొండపాలెం బీసీ బాలుర వసతి గృహంలో అవినీతి లొల్లి..?
- రాజకీయ అండదండలతో దశాబ్దాలుగా లేని స్థాన చలనం..?
- విద్యార్థుల పట్టిక సంఖ్య 110..హాజరయ్యేది మాత్రం 78..?
- నిత్యం విద్యార్థులు కాల కృత్యాలకు స్మశాన వాటికలే దిక్కు..?
- క్షేత్రస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం.. స్పష్టంగా అమలు..?





**బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం** ప్రకాశంజిల్లాలోని బీసీ వెల్ఫేర్ హాస్టళ్లు అవినీతికి కేరాఫ్‌గా మారుతుండగా,చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నారు.తప్పులు చేసిన వారిని కాపాడుతూ, మీరు చేసే అవినీతికి..ప్రతినెల..క్రమం తప్పకుండా.. మాకు చేర్చండి..మీకు మేమున్నాం అంటూ కొందరు క్షేత్రస్థాయి అధికారులు..రాజకీయ నేతల అండదండలతో..ప్రతినెల ఎటువంటి తనిఖీలు నిర్వహించకుండానే..వారి వారి కార్యాలయాలకే పరిమితమై..ఉద్యోగ పరిపాలన విభాగాన్ని కేవలం చరవాణిలో పరుగులు పెట్టిస్తున్న అవినీతి అధికారుల తీరువలె సంక్షోభంలో " బిసి వసతి గృహాలు " సత్రాల వలె మారుతున్నాయి.ఈ నేపథ్యంలో భాగంగానే ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం మండల కేంద్రంలో గల వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ " బీసీ వసతి గృహం " సిబ్బందికి ప్రతి నెల ఆదాయ హుండీగా మారింది.ఈ బిసి వసతి గృహంలో విద్యార్థులకు దినదిన గండంగా మారుతుంది.ఈ వసతి గృహం పరిసరలంతా అపరిశుభ్రంగా,పనిచేయని మరుగుదొడ్లతో, పాటించని ప్రభుత్వ మెనూతో,నిత్యం దశాబ్దాల కాలంగా స్థాన చలనం లేకుండా నేను లోకల్ అంటూ నేను ఎలా వంట చేసిన సరే .. నోరు మెదపకుండా తినలంటూ విద్యార్థులకు హుకుం జారీ చేస్తూన్న వంట సిబ్బంది,అటెండర్,వాచ్మెన్ లకు భజన చేస్తున్న వసతి గృహం వార్డెన్ అందరూ కలిసి వసతి గృహం విద్యార్థులకు నిత్యం నరకం చూపిస్తుడంతో ఇప్పటికే కొందరు విద్యార్థులు ఇంటి నుండే పాఠశాలకు రావడం,తిరిగి వెళ్లడం జరుగుతుంది. కాకపోతే వీళ్లకు కూడా హాస్టల్ సిబ్బంది ఒకరు ప్రత్యేకంగా నిత్యం బయోమెట్రిక్ కోసం ఏర్పాటు చేయడం గమనార్హం.అప్పుడప్పుడు విద్యార్థులు హాస్టల్ సిబ్బంది గోడు భరించలేక సంబంధిత అధికారులకు తెలిపినప్పటికీ మార్పు లేకపోవడంతో.. సదరు పాత్రికేయులకు సమాచారం తెలపడంతో.. పాత్రికేయులు స్వయంగా వెళ్లి పరిశీలిస్తే .. క్షణాల్లో యూనియన్ నాయకులతో, ఖద్దరు నేతలతో రికమండేషన్లు చేయిస్తూ.. వసతి గృహం సిబ్బంది పబ్బం గడుపుకోవడం అలవాటుగా మర్చుకోవడం సిగ్గుచేటుగా భావించాల్సి ఉంది.. ఇప్పటికైనా సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు స్వయంగా ఎర్రగొండపాలెం బీసీ బాలురు వసతి గృహాన్ని పర్యవేక్షించి,మెనూ ప్రకారం భద్రతతో కూడిన పరిసర ప్రాంతాలను గుర్తించి తక్షణమే వసతి గృహాన్ని మార్పునకు సహకరించాలని విద్యార్థులు కోరుతూ,అలాగే దశాబ్దాల కాలంగా స్థాన చలనం లేకుండా ఉన్నటువంటి సిబ్బందిని కూడా మార్చాలంటూ సామాజిక కార్యకర్త " మందా. మరియబాబు ద్వారా వసతి గృహ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వానికి సాక్ష్యం దినపత్రిక ప్రతినిథికీ వెల్లడించారు.

## బీసీ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఓయూలో సంతకాల సేకరణ




**సికింద్రాబాద్, సాక్ష్యం, జూలై 23...** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలలో 42 శాతం బీసీ బిల్లు ను ఆమోధించి 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మన బోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు డా.జంపాల రాజేష్ హాజరై మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ను ఆమోధించి 9 షెడ్యూల్ లో పెట్టాలని వారు కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు వాక్యాలు ను ఖండిస్తూ, బీసీ ప్రజల కు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. డిమాండ్స్.. బీసీ బిల్లు ను పార్లమెంట్ లో ప్రవేశ పెట్టాలి. మహిళా రిజర్వేషన్ లలో బీసీ కోటను అమలు చేయాలి.మండల్ సిపార్సు లను వెంటనే అమలు చేయాలి. చట్ట సభల్లో, విద్య, ఉద్యోగం లలో బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి. 50 శాతం నిధులతో బీసీ సబ్ ప్లాన్ ను దేశ వ్యాప్తంగా అమలు చేయాలి. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీజేపీ ఎంపి లు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి బిల్లు ను అమోదించే విధంగా బాధ్యత తీసుకోవాలి అని, లేకపోతె తెలంగాణ బీసీ ల దోషి గా మిగిలిపోతారు అని వారు తెలిపారు. ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ అమలు చేసేటప్పుడు లేని న్యాయం నిపుణుల సలహాలు, ఇప్పుడు ఎందుకు అవసరం తెలంగాణ బీసీ ప్రజలకి తెలియజేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూషణ్, శేఖర్, విక్రమ్,లింగయ్య, అభి, శంకర్, మధు, గణేష్ సంతోష్, ప్రవీణ్, సురేష్, శ్రీధర్, నవీన్, కార్తీక్, చందు, సంతోష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు..



# రోహిత్, కోహ్లి 2027 వరల్డ్ కప్ వరకు ఆడటం కష్టమే..

**ఇండియన్ క్రికెట్ లెజెండ్స్ రోహిత్ శర్మ , విరాట్ కోహ్లి ఇద్దరూ టెస్టులు, టి20లకు రిటైర్మెంట్ ప్రకటించారు. ఇప్పుడు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. 2027 వన్డే వరల్డ్ కప్ ( వరకు వీరిద్దరూ వన్డేలు ఆడే అవకాశం ఉంది. అయితే భారత్ మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ మాత్రం అది కష్టమని చెబుతున్నాడు. 2023లో రోహిత్ కెప్టెన్సీలో ఇండియా వరల్డ్ కప్ ఫైనల్ చేరింది. కానీ మరో కప్పు గెలిచే అవకాశాన్ని చేజార్చుకుంది. ఆ తర్వాత భారత్ 2024 %%20 వరల్డ్ కప్ గెలిచింది. వెంటనే రోహిత్, కోహ్లి షార్ట్ ఫార్మాట్‌కి రిటైర్మెంట్ ఇచ్చేశారు. ఇటీవలే టెస్టుల నుంచి కూడా తప్పుకొన్నారు.**

ఇద్దరూ వన్డే వరల్డ్ కప్‌పై ఫోకస్ పెట్టారు. అయితే ఇతర ఫార్మాట్లలో ఆడకుండానే అత్యుత్తమ ఫామ్‌లో ఉ ఒడటం కష్టమని హర్భజన్ అంటున్నాడు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఇద్దరూ దక్షిణాఫ్రికాలో జరగబోయే 2027 వన్డే ప్రపంచ కప్ వరకు క్రికెట్ ఆడాలనుకుంటున్నారు. వాస్తవానికి ఇద్దరికీ 2023 వన్డే ప్రపంచ కప్ చాలా మెమరబుల్. బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించారు. లీగ్ స్టేజ్‌లో, సెమీ ఫైనల్స్‌లో ఓటమి అనేదే లేకుండా అన్‌బీటెన్‌గా ఇండియా ఫైనల్ చేరింది. కానీ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో అనూహ్యంగా ఓడిపోయింది. ఈ ఓటమి భారత్ ప్లేయర్స్‌ని, ఫ్యాన్స్‌ని తీవ్రంగా కలచివేసింది. దీంతో కోహ్లి, రోహిత్ ఇండియాకు మరో వరల్డ్ కప్ అందించాలని బలంగా నిర్ణయించుకున్నారు. 2027లో ట్రోఫీ గెలవాలని పట్టుదలతో ఉన్నారు. భారత మాజీ స్పిన్నర్, ప్రపంచ కప్ విజేత హర్భజన్ సింగ్ తన యూట్యూబ్ ఛానల్‌లో కోహ్లి, రోహిత్ రిటైర్మెంట్ ప్లాన్స్ గురించి తన ఆలోచనలు షేర్ చేసుకున్నాడు. వీరిద్దరూ టి20లు, లేదా టెస్టులలో యాక్టివ్‌గా లేరు కాబట్టి, 2027 ప్రపంచ కప్‌లో ఆడటానికి ఇబ్బంది పడవచ్చని అభిప్రాయపడ్డాడు. రెండు ఫార్మాట్‌ల నుంచి వైదొలగడం వల్ల మ్యాచ్ ప్రాక్టీస్ తగ్గవచ్చని, షార్ప్‌గా ఉ ఒడటం, అత్యున్నత స్థాయిలో పోటీ పడటం కష్టమవుతుందని చెప్పాడు. 'వారు ఇతర ఫార్మాట్లు ఆడటం లేదు. మీకు ఎంత కమిట్‌మెంట్ ఉన్నా లేదా మీరు ఎంత గొప్పవారైనా, ఎవరికైనా చాలా కష్టం అవుతుంది. కంటిన్యూగా గేమ్ ఆడకపోతే వెనుకబడిపోతారు' అని హర్భజన్ వివరించాడు. ఈ విషయాన్ని వివరించడానికి, హర్భజన్ కోహ్లి, రోహిత్ శర్మ పరిస్థితిని మరొక భారత క్రికెట్ లెజెండ్ ఎంఎస్ ధోనితో పోల్చాడు. 2019 ప్రపంచ కప్ తర్వాత ధోని అంతర్జాతీయ క్రికెట్ నుంచి డి రిటైర్ అయ్యాడు. కానీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (లో ఆడటం కొనసాగించాడు. అయితే ధోని ఇటీవల %ఖూూ% సీజన్లలో బ్యాటింగ్‌లో పెద్దగా సక్సెస్ కాకపోవడాన్ని గుర్తు చేశాడు. ధోని ఫామ్ తగ్గుతూ వస్తోందని తెలిపాడు. 'ధోని ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఆడటం మనం చూశాం. గత మూడు సీజన్లలో అతని పర్ఫార్మెన్స్ చూడండి. ఆరు సంవత్సరాల క్రితం ఇండియాకి రెగ్యులర్‌గా ఆడుతున్నప్పుడు ధోనికి, ఇప్పటి ధోనికి మీకు స్పష్టంగా తేడా తెలుస్తుంది.' అని వివరించాడు. 2025 అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో జరిగే మూడు మ్యాచ్‌ల సిరీస్ కోసం కోహ్లి, రోహిత్ వన్డే జట్టులోకి తిరిగి రానున్నారు. ఇండియా టాప్ ఆర్డర్‌కు స్థిరత్వం, బలాన్ని తెస్తారు. వరల్డ్ కప్ వరకు ఫ్యాన్స్‌కి వన్డేల్లో మాత్రమే కనిపిస్తారు.



# మూడో మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌పై విజయం

## వన్డే సిరీస్ భారత మహిళల జట్టు సొంతం

ఇంగ్లాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత మహిళల జట్టు అదరగొట్టింది. సిరీస్‌ను 2–1 తేడాతో కైవసం చేసుకుంది. అయితే ఇంగ్లాండ్‌లో తొలిసారిగా టీ20 సిరీస్‌ను సొంతం చేసుకున్న టీమ్‌ఇండియా అమ్మాయిలు ఇప్పుడు వన్డే ఫార్మాట్‌లో కూడా అదరగొట్టారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, క్రాంతి గౌడ్ జట్టును విజయతీరాలకు చేర్చారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (102బీ 84 బంతుల్లో 14ఐ4) మెరుపు శతకానికి క్రాంతి గౌడ్ (6/52) సూపర్ బౌలింగ్ తోడవడంతో మంగళవారం చివరిదైన మూడో మ్యాచ్‌లో భారత్ 13 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌పై విజయం సాధించింది. తొలుత భారత్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా.. ఓపెనర్లు స్మృతి మంధాన (45), ప్రతీక రావల్ (26) తొలి వికెట్‌కు 64 పరుగులు జోడించారు. ఇద్దరూ కొద్ది తేడాలో ఔటయ్యారు. అయితే హర్మన్‌ప్రీత్ కీలక ఇన్నింగ్స్ ఆడింది. హర్లీన్ డియోల్ (45)తో మూడో వికెట్‌కు 81 పరుగులు జోడించిన ఆమె, జెమీమాతో నాలుగో వికెట్‌కు 77 బంతుల్లోనే 110 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. అర్ధశతకం కోసం 54 బంతులు ఆడిన హర్మన్‌ప్రీత్ కౌర్, మరో 28 బంతుల్లోనే శతకాన్నందుకోవడం విశేషం. ఆమె 49వ ఓవర్లో వెనుదిరిగింది. ఆఖర్లో రిచా ఘోష్ (38 నాటౌట్‌బీ 18 బంతుల్లో 3ఐ4, 2ఐ6) చెలరేగింది. హర్మన్‌ప్రీత్‌తో పాటు జెమీమా రోడ్రిగ్స్ (50బీ 45 బంతుల్లో 7ఐ4) మెరవడంతో మొదట భారత్ 5 వికెట్ల నష్టానికి 318 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేదనలో ఇంగ్లాండ్ 49.5 ఓవర్లలో 305 పరుగులకు ఆలౌటైంది. క్రాంతి గౌడ్ అద్భుత బౌలింగ్‌తో ఆ జట్టుకు చుక్కలు చూపించింది. శ్రీ చరణి రెండు వికెట్లు పడగొట్టి రాణించింది. నాట్ సీవర్ (98బీ 105 బంతుల్లో 11ఐ4) గొప్పగా ఆడినా కానీ లాభం లేకుండా పోయింది. ఎమ్మా లాంబ్ (68), అలిస్ (44) రాణించినా ఇంగ్లాండ్ గెలవలేకపోయింది. అలా మూడు వన్డేల సిరీస్‌ను 2–1 తేడాతో ఓడిపోయింది.



## కళ్లు చెదిరే షాట్‌తో ఆకట్టుకున్న జైస్వాల్

టీమిండియా స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్.. కళ్లు చెదిరే షాట్‌తో ఆకట్టుకున్నాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో భాగంగా బుధవారం మాంచెస్టర్ వేదికగా ప్రారంభమైన నాలుగో టెస్ట్‌లో అప్పర్ కట్‌తో ఔరా అనిపించాడు. తొలి సెషన్ ఆటలో ఇంగ్లండ్ స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ వేసిన బౌన్సర్‌ను తనదైన అప్పర్ కట్‌తో బౌండరీ తరలించాడు. ఈ షాట్‌కు జోఫ్రా ఆర్చర్‌తో పాటు ఇంగ్లండ్ ఆటగాళ్లు వావ్.. అంటూ నోరెళ్లబెట్టారు. మూడో టెస్ట్‌లో ఆర్చర్ బౌలింగ్‌లోనే (13, 0) ఔటైన జైస్వాల్.. ఈ మ్యాచ్‌లో మాత్రం ఆ తప్పిదాలను రిపీట్ చేయలేదు.భారత తొలి ఇన్నింగ్స్ 24వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ ఐదో బంతిని ఆర్చర్ బౌన్సర్‌గా సంధించగా.. జైస్వాల్ ఆఖరి వరకు వెయిట్ చేసి అప్పర్ కట్ షాట్ ఆడాడు. ఫస్ట్ స్లిప్ ఫీల్డర్‌పై నుంచి బంతి బౌండరీకి దూసుకెళ్లింది. మరోవైపు నియంత్రణ కోల్పోయి జైస్వాల్ కిందపడిపోయాడు. ప్రస్తుతం ఈ షాట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. ఈ షాట్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. 'జైస్వాల్..ఏం గుండెరా నీది'అని ఈ షాట్‌ను మెచ్చుకుంటున్నారు. కొంచెం అటు ఇటైనా.. జైస్వాల్ ఔటయ్యేవాడు. రిస్క్ చేసి బంతిని అద్భుతంగా బౌండరీ తరలించాడు. వరుసగా నాలుగో టెస్ట్‌లోనూ టాస్ ఓడిన భారత్.. బ్యాటింగ్‌కు దిగింది. పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు ఆచితూచి ఆడిన ఓపెనర్లు కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ వికెట్ నష్టపోకుండా 26 ఓవర్లలో 78/0 స్కోర్‌తో తొలి సెషన్‌ను ముగించారు. ఇద్దరూ హాఫ్ సెంచరీకి చేరువయ్యారు.

# ఇండియన్ గ్రేటెస్ట్ ప్లేయర్స్ లిస్ట్ ప్రకటించిన శాస్త్రి



భారత మాజీ కోచ్, ప్రఖ్యాత కామెంటేటర్ రవి శాస్త్రి తాజాగా ఒక షోలో అడిగిన ప్రశ్నకు జవాబుగా ఒక జాబితాను ప్రకటించాడు. ఇండియా తరపున ఆడిన ఐదుగురు గ్రేటెస్ట్ ప్లేయర్ల జాబితాలో కొందరు దిగ్గజాలకు చోటు దక్కలేదు. ఈ జాబితాలో సునీల్ గావస్కర్, కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లి, ఎంఎస్ ధోనీకి చోటు కల్పించాడు. దీనిపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. దిగ్గజ క్రికెటర్లు అయిన సౌరవ్ గంగూలీ, రోహిత్ శర్మ, రాహుల్ ద్రవిడ్, అనిల్ కుంబ్లేలను ఎలా శాస్త్రి విస్మరించాడంటూ ఆయా ఆటగాళ్ల అభిమానులు కాస్త ఫైర్ అయ్యారు. వారి ఘనతలను ఏకరువు పెడుతూ, సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నారు. నిజానికి శాస్త్రి ప్రకటించిన జాబితాలో ఐదుగురు ఉద్ధండులే అయినా, తమ అభిమాన ప్లేయర్ కు చోటిస్తే బాగుండేనని పేర్కొంటున్నారు. ఇక ఈ ఐదుగురుని సెలెక్ట్ చేయడం వెనకాల శాస్త్రి తన ఐడియాలజీని ప్రకటించాడు. అంతర్జాతీయంగా ఎన్నో ఘనతలను సాధించిన సచిన్ కు తాను నెంబర్ వన్ పొజిషన్ ఇస్తానని శాస్త్రి పేర్కొన్నాడు. అంతర్జాతీయ క్రికెట్లో 24 ఏళ్ల సుదీర్ఘ కెరీర్ తోపాటు వంద సెంచరీలను సాధించడం తిరుగులేని రికార్డనిపేర్కొన్నాడు. అలాగే టెస్టులు వన్డేల్లో అత్యధిక పరుగులు, అత్యధిక అర్ధ సెంచరీలు, అత్యధిక మ్యాచ్ లు ఆడిన ఘనత ఇలా చాలా రికార్డులు సచిన్ పేరిట ఉన్నాయి. అలాగే తను ఆడిన కాలంలో ఎందరో మేటి బౌలర్లను తను ఎదుర్కొన్నాడని గుర్తు చేశాడు. ఆ తర్వాత స్థానంలో వివిధ ఆటగాళ్లను పేర్కొన్నాడు. అందులో సునీల్ గావస్కర్.. ఇండియా తరపున లెజెండరీ పొజిషన్ ను అందుకున్న తొలి ప్లేయరని గుర్తు చేశాడు. టెస్టుల్లో పదివేల పరుగుల రన్స్ క్లబ్ ని స్థాపించింది గావస్కర్ అని తెలిపాడు. అలాగే 1983 వన్డే ప్రపంచకప్ సాధించిన భారత జట్టులో తను సభ్యుడని గుర్తు చేశాడు. ఇక మిగతా ముగ్గురిలో ఎవరి ప్రత్యేకత వారికే నిలుస్తుంది. ముఖ్యంగా కపిల్ దేవ్ సారథ్యంలో వన్డే ప్రపంచకప్ ను భారత్ తొలిసారిగా సాధించింది. మేటి ఆల్ రౌండర్ గా తనను ఇప్పటివరకు పరగణిస్తారు. ఇక కోహ్లీ విషయానికొస్తే సచిన్ తర్వాత ఆ స్థాయిలో పేరు తెచ్చుకున్న ఆటగాడు కోహ్లీనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఛేజ్ మాస్టర్ గా తను గుర్తింపు పొందాడు. అలాగే సచిన్ 49 వన్డే సెంచరీల రికార్డును కోహ్లీ బద్దలు కొట్టాడు. అంతర్జాతీయంగా ఎన్నో ఘనతలను తన పేరిట లిఖించుకున్నాడు. మరోవైపు ఎంఎస్ ధోనీ కెప్టెన్ గా ఉన్న కాలంలో భారత్ కు స్వర్ణయుగం అనడంలో ఎలాంటి సందేహం లేదు. మూడు ఐసీసీ టైటిల్స్ ని సాధించిన ఏకైక భారత కెప్టెన్ గా తను రికార్డులకెక్కాడు. హెలికాప్టర్ లాంటి షాట్లతో క్రికెట్ ను మరింత ఉ త్తేజితం చేశాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# జాతీయ క్రీడా పాలన బిల్లు పరిధిలోకి బీసీసీఐ!

ఇంతకాలం స్వతంత్రంగా వ్యవహరిస్తూ వస్తున్న భారత క్రికెట్ నియంత్రణ మండలిఇకపై జాతీయ క్రీడా పాలన బిల్లు, 2025 పరిధిలోకి రానుంది. బుధవారం పార్లమెంటులో కేంద్ర సర్కారు జాతీయ క్రీడా పాలన బిల్లును ప్రవేశపెట్టనుంది. బీసీసీఐ ప్రభుత్వ నిధులపై ఆధారపడనప్పటికీ జాతీయ క్రీడా బోర్డు నుంచి గుర్తింపు పొందాల్సి ఉంటుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ చేరనున్న నేపథ్యంలో, ప్రపంచంలోనే అత్యంత సంపన్న క్రికెట్ బోర్డులో పారదర్శకత, అథ్లెట్–కేంద్రీకృత సంస్కరణలు, జవాబుదారీతనాన్ని తీసుకురావడానికి ఈ బిల్లు మార్గం సుగమం చేస్తుంది. ఆర్థికంగా స్వతంత్రంగా ఉన్నప్పటికీ బీసీసీఐ “జాతీయ క్రీడా సమాఖ్య( %చీూఖీ%)”గా గుర్తింపు పొందుతుంది. దీనితో ఇది ఇతర గుర్తింపు పొందిన సమాఖ్యల వలె అదే నియమాలు, పాలనా ప్రమాణాలు, వివాద పరిష్కార యంత్రాంగాలకు లోబడి ఉ




ంటుంది. ఈ బిల్లు చట్టంగా మారిన తర్వాత బీసీసీఐతో సహా అన్ని %చీూఖీ%లు దేశ చట్టానికి కట్టుబడి ఉండాలి. వివాదాలు తలెత్తిన సమయంలో బీసీసీఐ జాతీయ క్రీడా ట్రైబ్యునల్ పరిధిలోకి వస్తుంది. బీసీసీఐతో సహా అన్ని జాతీయ క్రీడా సమాఖ్యల ఎన్నికల నుంచి ఎంపికల వరకు వివాద పరిష్కార సంస్థగా ట్రైబ్యునల్ పని చేస్తుంది. జాతీయ క్రీడా పాలన బిల్లు ద్వారా ఎన్ఎస్ఎఫ్‌లపై ప్రభుత్వం నియంత్రణ ఉండదు.. క్రీడా సమాఖ్యల పాలనకు సహాయకారిగా మాత్రమే ప్రభుత్వం వ్యవహరిస్తుంది. జాతీయ క్రీడా ట్రిబ్యునల్: ఎంపికలు లేదా అంతర్గత ఎన్నికలకు సంబంధించినవి సహా బీసీసీఐతో కూడిన ఏవైనా వివాదాలు ఇప్పుడు త్వరలో ఏర్పడే జాతీయ క్రీడా ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించబడతాయి. కార్యనిర్వాహక సభ్యుల గరిష్ఠ వయోపరిమితి 70 నుండి 75 సంవత్సరాలకు పెరుగుతుంది. ఇది ప్రస్తుత బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ (70) వంటి వారికి కొనసాగడానికి అవకాశం కల్పిస్తుంది. 2020లో సమాచార హక్కు చట్టం పరిధిలోకి వచ్చిన బీసీసీఐ, ఈ కొత్త చట్టంతో జాతీయ క్రీడా మండలి పర్యవేక్షణకు మరింతగా లోబడి ఉంటుంది. ఈ కొత్తగా ప్రతిపాదించిన సంస్థ పాలన, సమ్మతి, ఆర్థిక జవాబుదారీతనాన్ని పర్యవేక్షిస్తుంది. 2028 ఒలింపిక్స్‌లో పురుషులు, మహిళల క్రికెట్ శతాబ్దానికి పైగా మొదటిసారిగా ప్రదర్శించబడుతున్నందున ఈ చర్య అనివార్యంగా కనిపిస్తుంది.

# పలు మార్పులతో బరిలోకి దిగనున్న ఇరుజట్లు

ఇంగ్లాండ్ తో మాంచెస్టర్ లోని ఓల్డ్ ట్రాఫోర్డు వేదికగా జరుగుతున్న నాలుగో టెస్టులో భారత్ తొలుత బ్యాటింగ్ చేయనుంది. బుధవారం ప్రారంభమైన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ బౌలింగ్ ఎంచుకున్నాడు. కీలకమైన ఈ మ్యాచ్ కోసం ఇరుజట్లు మార్పులు చేశాయి. ముఖ్యంగా ఇండియా గాయపడిన తెలుగు కుర్రాడు, పేస్ ఆల్ రౌండర్ నితీశ్ రెడ్డి స్థానంలో మరో ప్లేయర్ శార్దూల్ ఠాకూర్ ను జట్టులోకి తీసుకుంది. ఇక స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఈ మ్యాచ్ లో ఆడనున్నాడు. 24 ఏళ్ల కుర్ర పేసర్ అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం చేయనున్నాడు. అలాగే వెటరన్ ప్లేయర్ కరుణ్ నాయర్ స్థానంలో లెఫ్టాండర్ సాయి సుదర్శన్ ను జట్టులోకి తీసుకున్నాడు. ఇంగ్లాండ్ బౌలింగ్ లో ఒక మార్పు చేసింది. గాయపడిన షోయబ్ బషీర్ స్థానంలో లియామ్ డాసన్ ను జట్టులోకి తీసుకుంది. ఇక ఈ వేదిక స్వింగ్ బౌలింగ్ కు అనుకూలంగా ఉ ఒడటంతో అటు బ్యాట్ కు ఇటు బంతికి సమతూకం ఉండనుందని తెలుస్తోంది. ఈ వేదికపై ఇండియా ఎప్పుడూ గెలవకపోవడంతో.. ఈసారి లెక్క సరి చేయాలని భావిస్తోంది. ఇక గెలుపే టార్గెట్ గా బరిలోకి దిగిన ఈ మ్యాచ్ లో కొన్ని మార్పులతో భారత్ ఆశ్చర్యపర్చింది. ముఖ్యంగా వెటరన్ కరుణ్ స్థానంలో సాయి సుదర్శన్ ను జట్టులోకి తీసుకుంది. అనుభవం కంటే కూడా ఫామ్ నే దృష్టిలో పెట్టుకుని టీమ్ మేనేజ్మెంట్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఉంది. ఇప్పటికే మూడు టెస్టులు ఆడిన కరుణ్.. కంబ్యాక్ లో అంతగా ఆకట్టుకోలేదు. ఆరు ఇన్నింగ్స్ లలో కలిపి 131 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో సుదర్శన్ ను జట్టులోకి తీసుకుంది. మరోవైపు శార్దూల్ ను తీసుకుని ఆశ్చర్యానికి గురి చేసింది. నితీశ్ బ్యాటింగ్ ఆల్ రౌండర్ కాగా, శార్దూల్ బౌలింగ్ ఆల్ రౌండర్. తొలి టెస్టులో తను విఫలం కాగా, ఈ మ్యాచ్ లో ఆకట్టుకోవాలని టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది. ఇక కెప్టెన్ గా ఈ సిరీస్ లోనే బాధ్యతలు తీసుకున్న శుభమాన్ గిల్.. ఈ మ్యాచ్ లోనూ టాస్ గెలవలేదు. వరుసగా నాలుగోసారి కూడా టాస్ ఓడిపోయాడు. మరోవైపు టాస్ గెలిచిన స్టోక్స్ .. మరింత ఆత్మవిశ్వాసంతో బౌలింగ్ తీసుకున్నాడు. ఈ వేదికపై ఫస్ట్ బౌలింగ్ చేసిన రికార్డు లేకపోయినప్పటికీ, తమ జట్టుపై ఉన్న విశ్వాసంతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నాడు. తొలి రోజు క్లౌడ్ కవర్ ఉండటంతోపాటు పిచ్ కాస్త బౌలర్లకు సహకరిస్తుండటంతో స్టోక్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మ్యాచ్ ద్వారా అనుల్ కాంబోజ్ అరంగేట్రం చేశాడు. చివరిసారి ఈ వేదికలో దిగ్గజం అనిల్ కుంబ్లే అరంగేట్రం చేయగా.. ఇప్పుడే అదే ఇన్షియల్ (ఏకే) గల కాంబోజ్ కూడా డెబ్యూ చేయడం విశేషం. మరో వైపు అంతర్జాతీయ క్రికెట్లో ఒక ఇన్నింగ్స్ లో పదికి పది వికెట్లను కుంబ్లే తీయగా, డొమెస్టిక్ లో కాంబోజ్ ఒక ఇన్నింగ్స్ లో పదికి పది వికెట్లు తీయడం విశేషం. తను కూడా కుంబ్లేలాగా రాణించాలని టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది.



# ధర్మం కోసం నిలబడే విల్లు... హరిహర వీరమల్లు



* హిందువుగా బతకాలంటే పన్ను కట్టాలనే వారిపై యుద్ధమే హరిహర వీరమల్లు కథ
* కోహినూర్ వజ్రం మొగల్స్ వద్దకు ఎలా చేరిందో చెప్పే సున్నితాంశం
* మేకప్ అసిస్టెంట్ గా ప్రయాణం మొదలుపెట్టిన శ్రీ ఎ.ఎం. రత్నం లాంటి వారికి అండగా నిలిచేందుకే చిత్ర ప్రమోషన్లు
* ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని బయటకు వస్తున్న గొప్ప చిత్రంగా మిలుగులుంది
* హరిహర వీరమల్లు పార్ట్ – 2 భాగం 20 శాతం చిత్రీకరణ పూర్తయింది
* జానీ చిత్రం ఫెయిల్యూర్ నిజ జీవితంలో స్ఫూర్తి పాఠం అయింది
* హరిహర వీరమల్లు చిత్ర రిలీజ్ సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిలో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు

హరిహర వీరమల్లు క్యారెక్టర్ అనేది పూర్తిగా కల్పితం. దీన్ని రకరకాలుగా, రకరకాల కాలాలతో పోలుస్తూ ప్రచారం చేస్తున్నారు. సర్వాయి పాపన్న కథ అని, మరో వీరుడి కథగా సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. హరిహర వీరమల్లు చిత్ర కథ కృష్ణా నదీ తీరంలో దొరికిన విలువైన కోహినూర్ వజ్రం కులీకుతుబ్ షాల దగ్గర నుంచి మొగలుల వద్దకు ఎలా చేరిందనే విషయాన్ని అంతర్లీనంగా చెబుతుందని ఉప ముఖ్యమంత్రివర్యులు, హరిహర వీరమల్లు చిత్ర కథానాయకులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. హిందువులుగా బతకాలంటే రకరకాల పన్నులు కట్టాలనే అలనాటి అమానుష ఘటనలను స్పృశిస్తూ, తనకు అడ్డువచ్చిన రక్త సంబంధీకులనే చంపిన మొగల్ పాలకుడు ఔరంగజేబు స్వరూపాన్ని తెలిపే గొప్ప కథగా చిత్రం మిగిలిపోతుందన్నారు. ప్రజల కోసం, ధర్మం కోసం పోరాడిన ఓ యోధుడి కథ ప్రేక్షకులను అలరిస్తుందన్నారు. హరిహర వీరమల్లు చిత్ర విడుదల సందర్భంగా మంగళవారం జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. మీడియా ప్రతినిధులు చిత్ర నిర్మాణంపై అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానాలు ఇచ్చారు. మాటామంతీలో కీలకమైన ప్రశ్నలు... వాటికి శ్రీ పవన్ కళ్యాణ్ గారి సమాధానాలు ఇవీ....

* ప్రశ్న – హరిహర వీరమల్లు చిత్రం సనాతన ధర్మం అనే కాన్సెప్టును దృష్టిలో పెట్టుకొని చిత్రీకరించిన చిత్రం అనుకోవచ్చా..?

– సొంత తమ్ముణ్ణి సైతం అత్యంత క్రూరంగా చంపిన ఔరంగజేబు వంటి క్రూరమైన మొగల్ చక్రవర్తి దాష్టీకాలను చూపించిన సినిమా. ధర్మం కోసం పోరాడిన యోధుడి సినిమా. హిందువుగా బతకాలంటే పన్ను కట్టాల్సిన పరిస్థితిలో ధర్మాన్ని కాపాడేందుకు చేసే పోరాటం ఈ సినిమాలో చూపించాం.

* ప్రశ్న
ఉప ముఖ్యమంత్రిగా ఇటు సినిమాలు, అటు పాలన, మరోపక్క రాజకీయాలు చేయడం ఇబ్బందిగా అనిపించడం లేదా..?

– రాజకీయాలకే నా జీవితంలో మొదటి ప్రాధాన్యం ఇస్తాను. దాని తర్వాత సినిమాలు. నాకు వచ్చింది సినిమాల్లో నటించడమే. నాకు అన్నం పెట్టింది, బతుకుదెరువు ఇచ్చింది సినిమాలే.

* ప్రశ్న
గతంలో ఎన్నడూ లేనట్లుగా ఈ సారి హరిహర వీరమల్లు కోసం ప్రత్యేకంగా ప్రమోషన్లకు దిగారు. ఈ మార్పుకు గల కారణం..?

– ఈ సినిమా చాలా ప్రత్యేకమైంది. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని చిత్ర నిర్మాణం సాగింది. ప్రకృతి విపత్తులు, మానవ విపత్తులు, రాజకీయ విపత్తులను తట్టుకొని నిలబడింది. నిర్మాతలు చాలా విషయాల్లో గుండె ధైర్యంతో నిలబడ్డారు. ఇంత ధైర్యంగా నిలబడిన నిర్మాతకు అండగా నిలబడటం నా కర్తవ్యంగా భావించాను. ప్రమోషన్లు చేయడం నా బాధ్యతగా భావించాను.

* ప్రశ్న
ఈ సినిమా చేస్తున్నపుడు అనేక ఇబ్బందులు పడినట్లున్నారు..?

– సినిమా నిర్మాణ సమయంలో రాజకీయంగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నాను. విశాఖలో నన్ను హోటల్ లో నిర్బంధించడం వంటి కీలకమైన పరిణామాలు జరిగాయి. అలాగే నా సినిమా టిక్కెట్లను రూ.10, రూ.15లకు తగ్గించి గత పాలకులు ఇబ్బందులు పెట్టారు. సీమలో ఎవరికైనా పగలు ఉంటే చీని చెట్లను నరికి వారి ఆర్థిక మూలాలపై దెబ్బతీసే అలవాటు ఉన్న గత పాలకుల ఆలోచన విధానాలతో నాతో సినిమాలు చేసిన నిర్మాతలు చాలా నష్టపోయారు. నన్ను పూర్తిగా దెబ్బతీయడానికి నానా రకాల ప్రయత్నాలు జరిగాయి. ఇలా అన్ని విషయాలను అధిగమించి ఇప్పుడు ఈ చిత్రం బయటకు రావడం ఆనందంగా ఉంది.

* ప్రశ్న
ఈ సినిమా మొదలు పెట్టినప్పుడున్న పరిస్థితులు, ఇప్పుడున్న పరిస్థితులు భిన్నంగా అనిపించాయా..?

– సినిమా చేయడమే పెద్ద సంఘర్షణ. దీన్ని నిత్యం అనుభవిస్తూనే ముందుకు వెళతాం. ఈ చిత్ర నిర్మాణంలోనే ఎన్నో సంఘర్షణలు ఎదుర్కొన్నాం.

ప్రశ్న
* మీ సినిమాలకు గత ప్రభుత్వంలో తక్కువ ధరకు టిక్కెట్లు అమ్మితే, ఇప్పుడు టిక్కెట్ రేట్లు పెరిగిన విషయాన్ని ఎలా చూస్తారు..?

– అన్ని సినిమాలకు పెరిగినట్లుగానే నా సినిమాకు పెరిగాయి. కేవలం నా సినిమాకు ప్రత్యేకంగా టిక్కెట్ రేట్ల పెంపు ఇవ్వలేదు. నిర్మాతల కష్టం, వారి శ్రమ అన్ని పరిగణనలోకి తీసుకొని సినిమాలకు టిక్కెట్ రేట్ల పెంపునకు ప్రభుత్వం అనుమతి ఇస్తోంది.

* ప్రశ్న
ప్రస్తుతం డిప్యూటీ సీఎం అయిన తర్వాత వస్తున్న మొదటి చిత్రం ఇది. దీన్ని మీ తోటి సహచరులైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులకు చూపిస్తారా..?

– నాకు ఇప్పటి వరకు ఈ ఆలోచన రాలేదు. మంచి సూచన చేశారు. కచ్చితంగా నా సహచరులైన ప్రజాప్రతినిధుల కోసం ప్రత్యేకంగా షో వేసే ఏర్పాటు చేస్తాను.

* ప్రశ్న
జానీ సినిమా నిరాశ మిగిల్చింది. మళ్లీ ఇప్పుడు హరిహర వీరమల్లు చిత్రంలో చివరి సీన్లు మీరే తీసినట్లు చెబుతున్నారు..? అప్పటికీ ఇప్పటికీ మీ అనుభవం ఏంటీ..?

– జానీ సినిమా ఫలితం నా రాజకీయ జీవితంలో మరింత రాటుదేలేలా నన్ను మార్చిందని చెప్పొచ్చు. సినిమా ఫ్లాప్ టాక్ వచ్చిన వెంటనే నేను బయ్యర్లు, ఫైనాన్సియర్స్ అందరినీ ఇంటికి పిలిచి సెటిల్ చేశాను. చాలా రోజులపాటు నిశ్శబ్దంగా ఉండిపోయాను. ఆ రోజు జానీ చిత్ర ఫలితం నాకు రాజకీయాల్లో అపజయం వచ్చినపుడు దాన్ని తట్టుకొని ఎలా ముందుకు సాగాలో నేర్పించింది. జీవితంలో వచ్చే అపజయాలను దాటితేనే.. నువ్వు లక్ష్యాన్ని చేరుకోగలవు అనేది జానీ చిత్రంతో నాకు అవగతమైంది. తర్వాత రాజకీయ జీవితాల్లో స్ఫూర్తి పాఠం అయింది.

* ప్రశ్న
మీ సినిమాకు ఇతర సినిమాల మాదిరిగా థియేటర్ల కొరత సమస్య ఉంటుందా..? హరిహర వీరమల్లు చిత్రం పార్ట్ 2 అవకాశం ఉందా..?

– థియేటర్ల కొరత ఏమీ ఉండబోదు. సినిమాలకు థియేటర్లు ఇవ్వరనేది నాకు ఎప్పుడు ఎదురుకాలేదు. హరిహర వీరమల్లు పార్ట్ – 2 కూడా 20 శాతం చిత్రీకరణ పూర్తయింది.

* ప్రశ్న
రాజకీయాల్లో ఉంటూనే ఇకపై చిత్రాలను చేస్తారా..?

– అది భగవదేచ్ఛ. ఆయన ఆశీస్సులు ఉంటే ఏదైనా సాధ్యమవుతుంది. భవిష్యత్తు గురించి ఇప్పుడే మనం అంచనా వేయలేం కదా..?

* ప్రశ్న
హైదరాబాద్ మాదిరిగా ఆంధ్రప్రదేశ్ లో సినిమా పరిశ్రమ పెరగాలంటే ఏం చేయాలి..?

– హైదరాబాద్ మాదిరిగా ఆంధ్రప్రదేశ్ లో తెలుగు చిత్ర పరిశ్రమ పెరగాల్సిన అవసరం ఉంది. దీనికి తగిన వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తాం. ముఖ్యంగా ఇక్కడ ఫిల్మ్ స్కూల్స్ పెరిగితే బాగుంటుంది. దీనివల్ల చిత్ర నిర్మాణాలు పెరుగుతాయి. అవకాశాలు విస్తృతం అవుతాయి.

## మెగాస్టార్ చిరంజీవి, నయనతార, బ్లాక్ బస్టర్ హిట్ మెషీన్ అనిల్ రావిపూడి, సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ #Mega157 మూడవ షెడ్యూల్ కేరళలో పూర్తి

మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషీన్ అనిల్ రావిపూడి మోస్ట్ అవైటెడ్ హోల్సమ్ ఎంటర్‌టైనర్ #Mega157 షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు.



తాజాగా యూనిట్ కేరళలో మూడవ షెడ్యూల్ పూర్తి చేసింది. ఈ షెడ్యూల్ లో బ్యూటీఫుల్ సాంగ్ తో పాటు కీలకమైన టాకీ పోర్షన్స్ ని షూట్ చేశారు. సాంగ్, సీన్స్ చాలా అద్భుతంగా వచ్చాయి.

మూడవ షెడ్యూల్ పూర్తి చేసుకున్న సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి ప్రైవేట్ జెట్ ముందు నిలబడి చిరునవ్వుతో కనిపించిన ఫోటోని మేకర్స్ షేర్ చేశారు.

ఇటీవల రిలీజ్ చేసిన ప్రోమోలో చిరంజీవి వింటేజ్, స్టైలిష్ లుక్‌లో అలరించారు. దర్శకుడు అనిల్ రావిపూడి స్టైల్‌కి తగ్గట్టుగా షూటింగ్ జెట్ స్పీడుగా, ప్లాన్డ్‌గా జరుగుతోంది. సినిమా మంచి నస్టాల్జిక్ ఫీల్‌తో ఉండబోతోంది.

ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ కో రైటర్స్. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.

## ఛత్రపతి ప్రాజెక్టును రద్దు చేసుకున్నాం: అమిత్ రాయ్


మరాఠా చక్రవర్తి ఛత్రపతి శివాజీ మహారాజ్ బయోపిక్‌లో బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ నటించబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌కు అమిత్ రాయ్ దర్శకత్వం వహించబోతున్నట్లు–బాలీవుడ్ మీడియాలో పలు కథనాలు వెల్లడయ్యాయి. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ రద్దయినట్లు దర్శకుడు అమిత్ రాయ్ ప్రకటించాడు. ఈ ప్రాజెక్ట్ నిలిచిపోవడానికి గల ఖచ్చితమైన కారణాలను ఆయన వెల్లడించనప్పటికీ, బాలీవుడ్ పరిశ్రమపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ క్రూరమైందని విమర్శించారు. పరిశ్రమలో జరిగిన అనుభవం తనకు ఒక పాఠం నేర్పించిందని, అందుకే తన తదుపరి చిత్రాన్ని తానే నిర్మించుకోవాలని నిర్ణయించుకున్నానని అమిత్ రాయ్ తెలిపారు.



## సూపర్ హీరో తేజ సజ్జా, కార్తీక్ ఘట్టమనేని, టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పాన్ ఇండియా ఫిల్మ్ 'మిరాయ్' ఫస్ట్ సింగిల్ వైబ్ ఉంది జూలై 26న రిలీజ్

హనుమాన్ సినిమాతో దేశవ్యాప్తంగా అలరించిన సూపర్ హీరో తేజ సజ్జా, ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మాణంలో, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ 'మిరాయ్' తో వస్తున్నారు. ఈ సినిమా టీజర్ దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. గ్రాండ్ విజువల్స్, అద్భుతమైన కథ, ఫాంటసీ యూనివర్స్ తో మిరాయ్ సూపర్ హీరో జానర్ ని రీడిఫైన్ చేయబోతుందని ప్రామిస్ చేస్తోంది.

జూలై 26న విడుదలయ్యే ఫస్ట్ సింగిల్ వైబ్ ఉందితో ఈ మూవీ మ్యూజిక్ ప్రమోషన్‌లు ప్రారంభం కానున్నాయి. టైటిల్, పోస్టర్ చూస్తుంటే కచ్చితంగా ఓ హై ఎనర్జీ టెక్నో బీట్ సాంగ్ ని అర్థమౌతోంది. లీడ్ పెయిర్ తేజ సజ్జా – రితికా నాయక్ మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంది. తేజ సజ్జా స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో, రఫ్ అండ్ టఫ్ గా, హీరోయిక్ ఆరాతో అదిరిపోయే లుక్‌లో కనిపించారు. రితికా అయితే గ్లామరస్ గా, తేజను ఇంటెన్స్‌గా చూస్తూ ఓ బ్యూటీఫుల్ మూడ్ క్రియేట్ చేస్తుంది. బ్యాక్ డ్రాప్లో మెరిసే గోల్డెన్ ఎనర్జీ స్పార్క్స్ మ్యాజికల్ ఫీల్ ఇస్తూ, మిరాయ్ మైథో–ఫాంటసీ టచ్‌ను హైలైట్ చేస్తుంది. మనోజ్ మంచు ఈ సినిమాలో పవర్ ఫుల్ విలన్‌గా కనిపించబోతున్నారు. శ్రీయ శరణ్, జయరామ్, జగపతిబాబు కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు.దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని మిరాయ్ దర్శకత్వం వహించడమే కాకుండా, సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే స్క్రీన్‌ప్లేను కార్తీక్ స్వయంగా రూపొందించారు. మణిబాబు కరణం రచన, సంభాషణలకు కీలకంగా పని చేశారు. శ్రీ నాగేంద్ర తంగాల ఆర్ట్ డైరెక్టర్, సుజిత్ కుమార్ కొల్లి నిర్మాణాన్ని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. కార్తికేయ 2, జాట్ లాంటి హిట్స్ ఇచ్చిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాను భారీగా నిర్మిస్తోంది. మిరాయ్ తో పాన్–ఇండియా స్థాయిలో మరింత ముందడుగు వేస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్ లో గ్రాండ్ విజువల్స్, హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో గ్లోబల్ లెవెల్‌కి చేరింది. ఈ చిత్రంలో రికార్డు స్థాయిలో VFX షాట్స్ ఉండబోతున్నాయి.



## యథార్థ ఘటనలతో రూపొందిన లవ్‌స్టోరీ 'ఉసురే' అందరి హృదయాలను హత్తుకుంటుంది: సీనియర్ హీరోయిన్ రాశి

యదార్థ సంఘటనలతో, సమాజంలో జరిగిన వాస్తవ కథను తెరపై ఆసక్తికరంగా చూపిస్తే ఆ చిత్రాలు తప్పకుండా ప్రేక్షకాదరణ పొందుతాయి. ఇప్పుడు ఈ కోవలోనే యదార్థ సంఘటనలతో రూపొందిన ఓ వైవిధ్యమైన గ్రామీణ ప్రేమకథగా 'ఉసురే' ఆగస్టు 1న థియేటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. టీజయ్ అరుణాసలం, జననీ కునశీలన్ హీరో, హీరోయిన్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రానికి నవీన్ డి.గోపాల్ దర్శకుడు. శ్రీకృష్ణ ప్రొడక్షన్స్ సమర్పణలో బకియా లక్ష్మి టాకీస్ పతాకంపై మౌళి ఎం రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 1న విడుదల చేస్తున్నారు మేకర్స్. సీనియర్ హీరోయిన్ రాశి ఈ చిత్రంలో ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. కాగా ఇటీవల విడుదలైన ఈ చిత్రం ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. కాగా మంగళవారం ఈ చిత్రం పాటల విడుదల కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది.

ఈ సందర్భంగా దర్శకుడు నవీన్ డి.గోపాల్ మాట్లాడుతూ " నిర్మాత ఎక్కడా కాంప్రమైజ్‌కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఆయనపై నాకు ఎంతో నమ్మకం ఉంది.ఇటీవల చెన్నయ్‌లో ఈ సినిమా ట్రైలర్‌ను లెజెండరీ నటుడు కమల్‌హాసన్ గారికి చూపించాను. ఆయనకు ట్రైలర్ ఎంతో బాగా నచ్చింది. ఈ సినిమా మంచి విజయం సాధిస్తుందని అభినందించారు. ఇది మా అదృష్టంగా భావిస్తున్నాను. మా సినిమాకు తగిన నటీనటులు కుదిరారు. ఈ సినిమాను చిత్తూరులోని ఓ గ్రామంలో చిత్రీకరించాం. ఓ అచ్చ తెలుగు సినిమా చూసిన ఫీలింగ్ ఉంటుంది. ఎంతో సహజంగా చిత్రీకరణ చేశాం' అన్నారు.

నిర్మాత మౌళి ఎం. రాధాకృష్ణ మాట్లాడుతూ " ఉసిరే దర్శకుడు నాకు కజిన్. పన్నెండేళ్ల క్రితం ఓ షార్ట్ ఫిలిం చేస్తానని నాతో చెప్పాడు. ఆ తరువాత ఈ సినిమా చేశాం. ఇదొక రియల్ ఇన్‌సిడెంట్.. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న ఓ బర్నింగ్ ఇష్యూని ఈ చిత్రంలో చర్చించాం. ప్రతి ఒక్కరి హృదయానికి హత్తుకునే లవ్‌స్టోరీ ఇది. ఈ చిత్రంలో హీరోయిన్ మదర్ పాత్రను రాశి గారు చేశారు. ఈ పాత్రకు ఆమెకు బాగా కుదిరారు. అనసూయ పాత్రలో ఆమె నటన అందర్ని అలరిస్తుంది. పవర్‌ఫుల్ పాత్ర ఆమెది. ఈ సినిమా కోసం లోకేష్ కనగరాజ్, విజయ్‌సేత ుపతి శృతిహాసన్ అందరూ సపోర్ట్ చేశారు. కొత్త టీమ్‌తో రూపొందిన ఈ సినిమా అందరికి నచ్చుతుంది. ఈ సినిమా ఖర్చు విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు' అన్నారు.

సీనియర్ హీరోయిన్ రాశి మాట్లాడుతూ " ఈ చిత్రంలో నా పాత్ర ఎలా ఉంటుందో ట్రైలర్ చూశారు. ఈ చిత్రంలో నేను హీరోని కొట్టాను.. హీరోయిన్‌ని కొట్టాను.. ప్రేయసిరావే చిత్రంలో హీరో శ్రీకాంత్‌ని కొట్టాను.. ఈ సినిమా హిట్ అయ్యింది. నాకున్న సెంటిమెంట్ ప్రకారం ఉసిరే కూడా హిట్.. ఎందుకంటే నేను ఎవరిని కొడితే వాళ్ల సినిమా హిట్.. యదార్థ సంఘటనలతో ఈ సినిమా రూపొందింది. దర్శకుడు మంచి విజన్‌తో ఈ సినిమా తెరకెక్కించాడు. ఈ సినిమా కంటెంట్ బాగుంటుంది. నిర్మాత సినిమాను చాలా రిచ్‌గా నిర్మించాడు. నా కూతురుగా నటించిన జననికి హీరోయిన్‌గా మంచి భవిష్యత్ ఉంది. హీరో కూడా ఎంతో నేచురల్‌గా కనిపిస్తాడు. సినిమాలో మంచి ట్విస్ట్ ఉంది. నా పాత్ర చూసి అందరూ ఆశ్చర్యపోతారు. అందరూ ప్రాణం పెట్టి కష్టపడి చేశారు. నాకు కూడా ఈ సినిమా మంచి విజయాన్ని ఇస్తుందని ఆశిస్తున్నాను' అన్నారు. ఈ సమావేశంలో హీరోయిన్ జనని, హీరో టిజయ్ అరుణసలం, సంగీత దర్శకుడు కిరణ్ జోజ్ పాల్గొన్నారు.



## భద్రకాళి' చాలా కొత్త పొలిటికల్ జానర్ మూవీ

### ఇలాంటి సినిమా ఇప్పటివరకూ రాలేదు. ఆడియన్స్ కి ఖచ్చితంగా డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది: ప్రెస్ మీట్ లో హీరో విజయ్ ఆంటోనీ

తెలుగు ప్రేక్షకులను అలరించిన 'మార్గన్' విజయం తర్వాత విజయ్ ఆంటోనీ మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్‌తో 'భద్రకాళి' వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు.

రగ్గడ్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా వస్తున్న భద్రకాళి కోపం, తిరుగుబాటు, కరప్ట్ వ్యవస్థను తుడిచిపెట్టేయాలనే ఫైర్‌తో నిండిన కథతో రూపొందుతుంది. ఇంటెన్స్ కథనం, హై–ఆక్టేన్ యాక్షన్‌తో ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తెలుగులో మార్గన్ సినిమాను విజయం దిశగా నడిపించిన ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను కూడా తెలుగులో రిలీజ్ చేస్తుంది. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సపోర్ట్ కూడా ఉండడంతో ప్రాజెక్ట్‌పై మంచి బజ్ ఉంది.

రిలీజ్ డేట్ పోస్టర్‌లో విజయ్ ఆంటోనీ నేలపై కూర్చుని, రెండు చేతులతో పిస్టల్ పట్టుకుని ఫెరోషియస్ లుక్ లో కనిపించారు. తని ముఖంలో కనిపించే ఆ కోపం ఎవరినైనా ఢీకొట్టేలా ఉంది. బ్యాక్ డ్రాప్ లో ఎర్రచంద్రుడు, పురాతన గోపురాలు, చారిత్రక నిర్మాణాల సిల్హౌట్‌లతో +పోస్టర్ ఆసక్తిని పెంచింది.

ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణపాని, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బాట్, రియా జితు, మాస్టర్ కేశవ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. షెల్లీ కాలిస్ట్ డీవోపీ, విజయ్ ఆంటోనీ స్వయంగా మ్యూజిక్ అందిస్తున్నారు. రేమండ్ డెరిక్ ఎడిటర్. రాజశేఖర్ ఫైట్ మాస్టర్. శ్రీరమన్ ఆర్ట్ డైరెక్టర్. తెలుగులో డైలాగ్స్‌ని రాజశేఖర్ రెడ్డి రాశారు. ఇప్పుడు రిలీజ్ డేట్ ఫిక్స్ కావడంతో మేకర్స్ హై ఓల్టేజ్ ప్రమోషన్స్ ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు.



ప్రెస్ మీట్ లో హీరో విజయ్ ఆంటోని మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. నా గత చిత్రం మార్గన్ కి అద్భుతమైన విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు. సురేష్ బాబు గారికి ధన్యవాదాలు. భద్రకాళి సినిమాలో నటించడం అదృష్టంగా భావిస్తున్నాను. అరుణ్ ప్రభు నాకు చాలా ఇష్టమైన దర్శకుడు. వెరీ టాలెంటెడ్. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత చాలామంది ఆయన్ని గొప్పగా అభిమానిస్తారు. ఆయన ప్రొడక్షన్ మీద కూడా చాలా కంట్రోల్ ఉన్న డైరెక్టర్. ఏదైతే మేము ముందు బడ్జెట్ అనుకున్నాము ఆ బడ్జెట్ ప్రకారమే ఈ సినిమాని కంప్లీట్ చేశారు. ఆయనకి అన్ని విషయాల మీద సంపూర్ణమైన అవగాహన ఉంది. రామ్ గారు ఈ సినిమాతో కొలాబరేట్ అవ్వడం చాలా ఆనందంగా ఉంది. ఆయన నా తొలి సినిమా రిలీజ్ చేశారు. చాలా సపోర్టివ్ పర్సన్. మా కొలాబరేషన్ కంటిన్యూ అవుతుందని కోరుకుంటున్నాను. ధనుంజయ గారు అద్భుతమైన ప్రొడ్యూసర్. ఏ సమస్య ఉన్న నేను ఆయనకే చెప్తుంటాను. అన్ని విషయాల్లో చాలా సపోర్ట్ గా ఉంటారు. హీరోయిన్ తృప్తి చాలా మంచి నటి. ఈ సినిమాల్లో చాలా సెటిల్ గా పెర్ఫార్మ్ చేసింది. తప్పకుండా తనకి చాలా మంచి ఫ్యూచర్ ఉంటుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756